8-3Pg1exHMNWJQE.qxdo/p:28-3Pg1exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
28-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 57 పేజీలు: 16 వెల: 6.50

థాకరే శివసేన 16 నియోజక వర్గాలకు అభ్యర్థుల వెల్లడి
కేరళ సిఎం కుమార్తెపై ఇడి కేసు నమోదు
5లో

# హామీలన్నీ నెరవేర్చా

## హంతకులకు బాబు మద్దతు

### ప్రొద్దుటూరు మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్


బుధవారం ప్రొద్దుటూరులో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**కడప ప్రభాతవార్త బ్యూరో,మార్చి27:** అన్ని తప్పులు ప్రతిపక్షాలు చేసి నెపం మాపై వేస్తున్నారని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డిని చంపిన హంతకుడికి చంద్రబాబు మద్దతు ఇస్తున్నాడని అంతేగాక తనపై బురద చల్లేందుకు తమ ఇద్దరు చెల్లెమ్మలను పంపారని విమర్శించారు. బుధవారం రాత్రి ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం సభ నిర్వహించారు. ఇక్కడి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సిఎం జగన్ ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వివేకానంద రెడ్డిని ఎవరు చంపారు అన్నది ఆ దేవుడికి జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకాను ఓడించిన వారి చుట్టూ నా చెల్లెమ్మలిద్దరూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంధంగా భావించి హామీలన్నింటినీ నిరవేర్చానని సిఎం స్పష్టం చేశారు. చంద్రబాబు శవరాజకీయాలు, కుట్రలు చేయడంలో 40 ఏళ్ల అనుభవం ఉందని నేను మాత్రం ప్రజల పక్షాన నిలబడి న్యాయం, ధర్మాన్ని నమ్ముకున్నానని పేర్కొన్నారు. బ్రెజిల్ నుంచి విశాఖపట్నంకు దిగుమతి అయిన డ్రగ్స్ చంద్రబాబుకు బంధువైన బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరీ బంధువులకు సంబంధించినవేనని ఆరోపించారు. నన్ను ఒంటరిగా ఎవర్కొనే ధర్యం లేక చంద్రబాబు దత్తపుత్రుడు పవన్, కేంద్ర పార్టీలతో జత కట్టాడని విమర్శలు గుప్పించారు. ఈ పార్టీలలో ఎన్నికల్లో తిట్టిన చంద్రబాబు సిగ్గులేకుండా మళ్లీ జత కట్టారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎన్నికలవగానే మేనిఫెస్టోను బుట్టదాఖలు చేస్తారని 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి పెద్ద పీట వేశామని ఇప్పటి వరకు బటన్ నొక్కి 2, లక్షలా 71వేలు కోట్ల రూపాయలు ప్రజల అకౌంట్లలో నేరుగా జమ చేశామని అన్నారు.

ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామం వెళ్లినా సచివాలయాలు, రైతు బరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు కన్పిస్తాయని ప్రతి నెలా ఇంటి వద్దకు వెళ్లి పింఛన్‌లు 3వేలు ఇచ్చే రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. 2లక్షలా 31వేలు ఉద్యోగాలు కల్పించామని అలాగే 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామని వీటిలో 21 లక్షల ఇళ్లు నిర్మాణం లో ఉన్నాయని 17 మెడికల్ కళాశాలలు, 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, నిర్మాణంలో ఉన్నాయని విమానాశ్రయాలు విస్తరించడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాల ఆదాయం లేకున్నా
>>2


బుధవారం సచివాలయంనుంచి అన్ని జిల్లాలతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహిస్తున్న సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

# ఇంటింటి ప్రచారానికీ ముందస్తు అనుమతి

### ప్రతి ఫిర్యాదుపైనా స్పందిస్తాం: సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనావళి అతిక్రమణపై వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించి నిర్ణయం తీసుకుంటామని ఎపి ఎన్నికల ముఖ్య అధికారి(సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. రాష్ట్ర జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్దానిక సంస్దల చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లను తొలిగించనవసరంలేదన్నారు. ఇప్పుడున్న వాటిని కొనసాగించాలన్నారు. ఈ దశలో అన్ని స్థాయిల ఎన్నికల అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం సచివాలయంలోని ఎన్నికల కార్యాలయం నుంచి వర్చువల్‌గా అన్ని జిల్లాల అధికారులతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎప్పటి నుంచో స్థానిక సంస్థల అనుమతులతో పార్టీల శాశ్వత కార్యాలయాల్లో ఉన్న హోర్డింగులను తొలగించడంతో పాటు, పలు అంశాలను, సమస్యలను వివిధ రాజకీయ పార్టీల నేతలు తమ దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. వీటిని కొనసాగించాలని కోరారన్నారు. వారి విజ్ఞప్తి పరిగణనలోకి తీసుకున్నామన్నారు. వాటిని కొనసాగించవచ్చునన్నారు. బలహీనంగా ఉన్నవాటినిమాత్రం భద్రతా కారాణాల దృష్ట్యా తగు చర్యలు తీసు
>>2

# 'సీమ' ప్రజలు జగన్‌ను నిలదీయండి

- అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుస్తాం • విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం!
- మా కలయిక రాష్ట్రాభివృద్ధికే • ప్రతిపక్ష నేత చంద్రబాబు


బుధవారం పలమనేరు ప్రజాగళం బహిరంగసభలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**పలమనేరు/గంగవరం, మార్చి 27 ప్రభాతవార్త :** రాయలసీమలో సాగునీటి రంగాన్ని నాశనం చేసిన ద్రోహి సిఎం జగన్‌రెడ్డి అని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పలమనేరులో జరిగిన ప్రజాగళం బహిరంగసభలో చంద్రబాబు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సంపద సృష్టించి ప్రజల ఆదాయం పెంచడం తన విజన్ అయితే ప్రజలు నాశనమైనా తన జేబులు నింపుకోవాలని చూడడం జగన్ విజన్ అని విమర్శించారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని కాపాడేందుకే టిడిపి, జనసేన, భాజపాలు జత కలిశాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో రాగానే మరలా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు తెరుస్తామని, విద్యుత్ చార్జీలు నియ oత్రిస్తామని ప్రకటించారు. సిఎం జగన్ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 మినీ ప్రాజెక్టులు రద్దు చేశాడని ఆగ్రహించారు. రాయలసీమలో కేవలం ప్రాజెక్టులకు రూ 2125 కోట్లు మాత్రమే సిఎం జగన్ ఖర్చు చేశాడన్నారు. సీమ ప్రజలు జగన్‌ను నిలదీయాలని పిలుపునిచ్చారు. సిఎం జగన్‌ను ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

**రాయలసీమను రతనాల సీమగా మార్చుతా :** టిడిపి అధికారంలో వచ్చాక ప్రతి ఎకరాకు సాగు నీరు అందించి రాయలసీమను రతనాల సీమగా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు ప్రకటించారు. సాగునీటి రంగానికి దివంగత ఎన్టీఆర్ ఊతమిచ్చారన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా చేస్తామన్నారు. తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. తాము ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విభజన వల్ల నష్టం ఉన్నా ఐదేళ్లలో 68వేల కోట్లు ప్రాజెక్టులపై ఖర్చు చేసామన్నారు. ఐదేళ్ల పాలనలో 62 ప్రాజెక్టులు చేపట్టి 24 ప్రాజెక్టులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. 32లక్షల ఎకరాల ఆకట్టు స్థిరీకరించి 7 లక్షల ఎకరాలకు అదనంగా నీరు అందించామని చంద్రబాబు పేర్కొన్నారు. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు 12వేల కోటుల ఖర్చు చేశామన్నారు. హంద్రీ-నీవాకే 4200కోట్లు కేటాయించామన్నారు. తొంభైశాతం పూర్తయిన హంద్రీ-నీవా పనులను ఈ దుర్మార్గులు పదిశాతం కూడా పూర్తి చేయలేదన్నారు. హంద్రీ-నీవా జలాలు వి.కోటవరకు అందించానన్నారు. గాలేరు -నగరి ప్రాజెక్టు పూర్తికి ప్రయత్నించానని, గండికోటను పూర్తి చేసి పులివెందులకు నీళ్లిచ్చామన్నారు. రాయలసీమలో సిరికల్చర్, పూల సాగు, కూరగాయలు లాభసాటిగా ఉంటాయని అయితే సీమను జగన్ పూర్తిగా నాశనం చేశాడని విమర్శించారు. రైతులకు
>>2

# అసెంబ్లీ అభ్యర్థుల బిజెపి జాబితా విడుదల

### విజయవాడ పశ్చిమ అభ్యర్థిగా సుజనా చౌదరి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను భారతీయ జనతాపార్టీ బుధవారం రాత్రి విడుదల చేసింది. తెలుగుదేశం జనసేన పొత్తులో భాగంగా ఆ బిజెపికి 6 లోక్‌సభ,10 అసెంబ్లీ స్దానాలను కేటాయించారు. ఇప్పటికే భారతీయ జనతాపార్టీ ఆరుగురు లోక్‌సభ అభ్యర్థుల జాబితాను విడుదల చేసారు. తాజాగా అనపర్తి అసెంబ్లీ సిగ్మెంట్‌కు శివకృష్ణంరాజు, ఎచ్చర్లలో ఎస్. ఈశ్వరరావు, విశాఖ నార్త్‌లో పి, విజయకుమార్‌రాజు, ధర్మవరంలో వై. సత్యకుమార్, విజయవాడ వెస్ట్ నియోజకవర్గం నుంచి యలమంచిలి సత్యనారాయణ (సుజనాచౌదరి), కైకలూరులో కామినేని శ్రీనివాసరావు, ఆదోనిలోపివి పార్థసారధి, అరకులో పొంగి రాజారావు, జమ్మలమడుగులో ఆదినారాయణరెడ్డి, బద్వేలులో బొజ్జా రోషన్నలు బిజెపి అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు. బిజెపి ఇప్పటికే లోక్‌సభ అభ్యర్థులుగా అరకు నుంచి కొత్తపల్లి గీత, అనకాపల్లినుంచి సిఎం రమేష్, రాజమహేంద్రవరంనుంచి పురందేశ్వరి, నరసాపురం నుంచి
>>2






# గ్రూప్-1 పరీక్ష రద్దుపై విచారణ ఏప్రిల్18కి వాయిదా

**విజయవాడ, మార్చి27,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్( ఎపిపిఎస్సీ) నిర్వహించిన 2018 గ్రూప్-1 మెయిన్ రద్దు విషయంలో ఎపి ప్రభుత్వం,ఎపిపిఎస్సీ అప్పీల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచి ఇచ్చిన ఆదేశాలను ఇటీవల డివిజన్ బెంచిలో ప్రభుత్వం, ఎపిపిఎస్సీ సవాల్ చేసాయి. దాంతో సింగిల్ బెంచి ఈ నెల 21న ఈ పరీక్షను రద్దు చేస్తూ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు ధర్మాసనం పాక్షికంగా స్టేఇచ్చింది. మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి, ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు తదుపరి ఉత్తర్వుల వచ్చేంత వరకు వాటిలో కొనసాగవచ్చని ఆదేశించింది. వారికి న్యాయస్దానపరంగా తగిన ఆదేశాలు ఇస్తామని ప్రకటించింది. నాటి విచారణను నేటికి వాయిదా వేసింది. నేడు ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్టు ధర్మాసనం మరో సారి కేసును వాయిదా వేసింది. ఏప్రిల్ 18వ తేదిన తదుపరి విచారణ జరుగు
>>2

# పార్టీ నిర్ణయాన్ని గౌరవించాల్సిందే: పవన్

### అవనిగడ్డ, పాలకొండ, విశాఖ సౌత్ స్థానాలపై కసరత్తు

### అధినేతను కలిసిన ఎంపి బాలశౌరి, పార్టీ ప్రతినిధి పోతిన మహేష్

### 30నుంచి జనసేన ఎన్నికల ప్రచారం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త:** పార్టీ నిర్ణయాన్ని ఎంతటి నేతైన గౌరవించాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతం కావాలంటే మనం కూటమిగా అడుగులు ముందుకు వేయాల్సి oదేనన్నారు. ఈ విషయంలో తాను నిర్ణయం తీసుకుంటే దాని వెనుక లోతైన ప్రయోజనం ఉంటుందన్నారు. మన లక్ష్యం కోసం ఎలాంటి త్యాగాలు చేసామో మీ అందరి ఎదుట స్పష్టంగా చెప్పాను. మధ్యవర్తిత్వం చేసినప్పుడు కొన్ని త్యాగాలు తప్పదు. ఈ విషయంలో నిజంగా నా మీద,పార్టీ మీద అభిమానం ఉంటే సున్నిత పరిస్థితులు సృష్టించకండి, రోడ్లు ఎక్కి ఆందోళన చేయకండని ఆయన స్పష్టమై ఆదేశాలను కార్యకర్తలు ఇచ్చారు. బుధవారం పెండింగ్‌లో పెట్టిన అవనిగడ్డ, పాలకొండ, విశాఖ దక్షిణ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే విషయంలో జనసేన అభ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆయా నియోజకవర్గాల



స్దానిక నేతలతో సంప్రదింపులు జరిపారు. అక్కడి సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్దుల ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు. ఈ మిగిలిన సీట్లుతో పాటు మచిలీపట్టణం పార్లమెంటు అభ్యర్థి విషయంలో క్షుణంగా చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుందామన్నారు. తాజా
>>2



బుధవారం చంద్రబాబు సభకు హాజరైన జనసందోహం

# జగన్‌ను నిలదీయండి

>> తొంభైశాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందించామన్నారు.

**పేదరిక నిర్మూలనకు నా శక్తి ఉపయోగిస్తా :**
రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తన శక్తినంతా ఉపయోగిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. 18-29 ఏళ్లలోపు మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందిస్తామన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి రూ 15వేలు, దీపం పథకంలో ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అన్నదాత పథకంలో రైతులకు ఏటా ఇరవై వేల సాయం అందిస్తామన్నారు. యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదేనన్నారు. నిరుద్యోగ భృతి కింద మూడు వేలు ఇస్తామన్నారు. యాభై ఏళ్లు నిండిన బిసిలకు 4వేల పింఛను అందిస్తామన్నారు. కలలకు రెక్కలు పథకంలో ఆడపిల్లలకు నైపుణ్యం పెంచి వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. కూటమి అధికారంలో రాగానే గంజాయి, డ్రగ్స్‌ను వంద రోజుల్లో లేకుండా చేస్తామన్నారు. చేనేతలకు ప్రత్యేక పాలసీ తెస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటామని ప్రతినెలా 1వతేది పెన్షనర్లకు పెన్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రం నిలబడాలంటే జగన్ దిగిపోవాలన్నారు. ఐదేళ్ల పాలనలో 12లక్షల కోట్ల అప్పులు చేశాడన్నారు.

**ముస్లింలకు హామీలు నెరవేర్చావా జగన్ :**
రాష్ట్రంలో ఉన్న ముస్లింలకు ఇచ్చిన హామీలు అమలు చేశావా జగన్ అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. గతంలో తాము ఎన్డీఎలో ఉన్నపుడు సైతం ఏ మైనార్టీ, ముస్లింలకు అన్యాయం చేయలేదన్నారు. ఉర్దూను ద్వితీయ భాషగా చేయడంతో పాటు ఉర్దూ యూనివర్సిటీ, దుకాన్ - మకాన్ పథకాలు, రమజాన్ తోఫాలు అందించామన్నారు. మైనార్టీలకు జగన్ ఏ పథకం కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము కలిస్తే తమని జగన్ ప్రశ్నిస్తున్నాడని ఐదేళ్ల కేంద్రంలో అన్ని బిల్లులకు మద్దతు పలికి తమపై విమర్శలు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఎస్సీలను చంపి డోర్‌డెలివరీ చేశారని, బిసిల భూములు కబ్జా చేసింది వైఎస్సార్సీ నేతలేనని పేర్కొన్నారు. వివేకానందరెడ్డిని ఎవరు చంపారో వైఎస్సార్సీ నేతలు సమాధానం చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీ అధికారంలో వస్తే ప్రజల ప్రాణాలకు, భూములకు రక్షణ ఉండదన్నారు. తాము దుర్మార్గులతో పోరాడుతున్నామన్నారు. మే 13వతేది వరకు అందరూ పోరాడాలని అందర్నీ ఎన్డీయే కూటమి కాపాడుకునే బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. అధికారంలో వచ్చాక మెగా డిఎస్సీ నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో 160కు పైగా ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తున్నామని పేర్కొన్నారు. పలమనేరులో పనికి మాలిన ఎమ్మెల్యే ఉన్నాడని ఏ పని చేయాలన్నా 15శాత ం కమీషన్ ఇవ్వాలన్నారు. ఆలయాలు, మసీదుల భూములు కొట్టేశాడని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేర్చా

>> సంక్షేమం విషయంలో కొత్త వరవడి సృష్టించామని చెప్పారు. పథకాలు కొనసాగా లంటే మళ్లీ తనను గెలిపించాలని కోరారు. మహిళలే స్టార్ క్యాంపెయనర్‌లుగా మారి ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్సీకి ఓటు వేయించాలని కోరారు. రాజకీయపరమైన పథవల్లో గానీ ఉద్యోగాల కల్పనలో గానీ సామాజిక సమతుల్యతను పాటించా మని సిఎం అభిప్రాయ పడ్డారు.
ఆచరణకు సాధ్యం కాని హామీలతో నైతిక విలువలు లేకుండా మళ్లీ ప్రజల్ని మోసం చేయడానికి ఏకమైన ప్రత్యర్థి పార్టీలను నమ్మొద్దని సూచించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్క అడుగు ముందుకు వేస్తే తాను నాలుగు అడుగులు ముందుకు వేస్తూ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కుట్రలు చేయడంతో పాటు కుటుంబాలు చీల్చడంలో చంద్రబాబు దిట్ట అని ఆయనకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.
ఈ సందర్భంగా కడప పార్ల మెంట్ పరిధిలో పోటీ చేయనున్న ఎమ్మెల్యే అభ్యర్థులను సభలో మరోసారి పరిచయం చేశారు.

# వైఎస్ సమాధివద్ద జగన్ నివాళులు

## ఇడుపులపాయ నుండి ప్రారంభమైన మేమంతా సిద్ధం బస్సుయాత్ర

## కుమారుడిని ఆశీర్వదించిన తల్లి వైఎస్ విజయమ్మ

## అడుగడుగునా సీఎం జగన్‌కు నీరాజనాలు



బుధవారం ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

**వేంపల్లె, మార్చి 27, ప్రభాతవార్త:** నాన్నా.. నన్ను ఆశీర్వదించండి.. ప్రజలకు మరో ఐదేళ్ల సేవలందించేలా దీవించండి.. అంటూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పించారు. ఎన్నికల ప్రచారం కోసం చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర బుధవారం ఇడుపులపాయ నుండి ప్రారంభమైంది. తాడేపల్లి నుండి ఇడుపులపాయ చేరుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి, దివంగత వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మతపెద్దల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ తన కుమారుడు సిఎం జగన్‌కు ముద్దుపెట్టి ఆశీర్వదించారు. అక్కడ నుండి బస్సుయాత్ర ప్రారంభమై ప్రొద్దుటూరుకు సాగింది. దారి పొడవునా ప్రజలు నిలుచుకుని సిఎం జగన్‌కు స్వాగతం పలికారు. వేంపల్లె ప్రధాన రహదారులన్నీ జనాలతో కిక్కిరిసిపోయాయి. ఇసుకేస్తే రాలనంతగా జనసంద్రంగా దారులు మారాయి. సీఎం జగన్ బస్సుపైకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వీరపునాయునిపల్లె క్రాస్ వరకు మండలంలో బస్సుయాత్ర సాగింది.



బుధవారం పవన్‌ను కలిసిన ఒంగోలు ఎంపి మాగుంట, తనయుడు రాఘవరెడ్డి

# గౌరవించాల్సిందే: పవన్

>> వ్యూహాల్లో భాగంగా అభ్యర్థులకు సంబంధించి కొన్ని మార్పులు చోటు చేసుకోవచ్చునన్నారు. ఈ క్రమంలో ఆయనను మచిలీపట్టణం ఎంపి వల్లభనేని బాలశౌరి పవన్ కల్యాణ్‌తో బేటీ అయ్యారు. పలు అంశాలపై మాట్లాడారు.ఇదే సమయంలో విజయవాడ టిక్కెట్టును ఆశిస్తున్న పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ పవన్ కళ్యాణ్‌ను కలుసుకున్నారు.తన మనస్సులో మాట ఆయనకు తెలిపారు.తనకు అభ్యర్థిత్వం ఇవ్వాలని కోరారు. అయితే ఈ బేటీ అంశాలు బయటకు రాలేదు. పోతిన మహేష్ పవన్‌ను కలిసిన తరువాత మౌనంగా వెళ్ళిపోయారు. ఇక జనసేన పార్టీ పోటీ చేసే 18 అభ్యర్థుల జాబితాను ఇటీవల అధికారికంగా పవన్ కళ్యాణ్ విడుదల చేసారు. వారంతా క్షేత్రస్థాయిలో తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించుకోవచ్చని ఆదేశించారు.ఈ నెల 30వ తేది లోపు అభ్యర్థుల పూర్తి స్థాయి జాబితాను విడుదల చేసి ఎన్నికల ప్రచారంలో బీజీ కావాలని పవన్ కళ్యాణ్ యోచిస్తున్నారు. టిడిపి, జనసేన, బీజెపి కూటమితో కలిసి పోటీ చేస్తున్న క్రమంలో జనసేనకు 21 సీట్లు కేటాయించారు.జనసేన అవనిగడ్డ, పాలకొండ, విశాఖ దక్షణ స్థానాలను పెండింగ్‌లో పెట్టి 18 మంది అభ్యర్థులు పేర్లు వెల్లడించారు. వారు యుద్ధప్రతిపాదికన ప్రచారానికి దిగాలని ఆదేశించారు.జనసేన ప్రకటించిన 18 అభ్యర్థుల జాబితాను అనుసరించి పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారు. నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, రాజానగరం నుంచి బత్తుల బలరామ కృష్ణ, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్, నిడదవోలు నుంచి కందుల దుర్గేష్, పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు, యలమంచిలి నుంచి సుందర విజయకుమార్, పి.గన్నవరం నుంచి గిడ్డి సత్యనారాయణ రాజోలు నుంచి దేవ ప్రసాద్, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం పులపర్తి ఆంజనేయులు,నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం చిర్రి బాలరాజు, తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులు,రైల్వే కొడూరు నుంచి డాక్టర్ యనమల భాస్కరరావును జనసేన అభ్యర్థులుగా ప్రకటించింది. జనసేనకు పొత్తులో బందరు.కాకినాడ పార్లమెంటు స్థానాలు దక్కాయి. కాకినాడ నుంచి ఉదయ్‌ను పోటీలో నిలిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పవన్ ఇప్పటికే ప్రకటించారు.మచిలీపట్టణం నుంచి సిట్టింగ్ ఏంపీ వైకాంగ్రెస్ నుంచి వచ్చిన వల్లభనేని బాలశౌరినే అభ్యర్థిగా ఉంచుతారా?,నాగబాబును అక్కడ అభ్యర్ధిని చేసారా అనే విషయం తెలియాల్సి ఉంది,అదే జరిగితే వల్లభనేని శౌరి అవనిగడ్డనుంచి అసెంబ్లీకి జెఎస్పీ అభ్యర్థిగా పోటీలో నిలిచే అవకాశం ఉంది.

**పవన్‌ను కలిసిన నేతలు మాగుంట, వరప్రసాద్**
జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో ఒంగోలు ఎంపి, టిడిపి నేత మాగుంట శ్రీనివాసులురెడ్డి భేటీ అయ్యారు. బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ భేటీలో మాగుంట రాఘవ్, ఒంగోలు నేతలు ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ తదితరులు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం.. అదేవిధంగా తిరుపతి లోక్ సభస్థానం బిజెపి అభ్యర్థి వరప్రసాద్ జనసేన అధ్యక్షుడు పవన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పోలీసుల అదుపులో మునావర్ ఫరూఖీ

**ముంబై, మార్చి 27:** స్టాండప్ కమెడియన్, బిగ్‌బాస్ విన్నర్ మునావర్ ఫరూఖీ మరోసారి వివాదాల్లో నిలిచాడు. ముంబైలోని హుక్కా బార్‌లో జరిగిన సోదాల అనంతరం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని ఫోర్ట్ ఏరియాలో చట్టవిరుద్ధంగా నడుపుతోన్న హుక్కా పార్లర్‌లో మంగళవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల వరకు సోదాలు జరిగాయి. కొంత మొత్తంలో నగదు, కొన్ని హుక్కా పాట్స్‌ను సీజ్ చేశారు. 'దాడుల్లో భాగంగా ఫరూఖీ, మరికొందరు హుక్కా పీలుస్తున్నట్లు మా సిబ్బంది గుర్తించారు.

# బిజెపి జాబితా విడుదల

>> భూపతిరాజు శ్రీనివాసవర్మ,తిరుపతి(ఎస్సీ) నియోజకవర్గం నుంచి వరప్రసాదరావు, రాజంపేట నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమారెడ్డిని ప్రకటించింది.బిజెపి కూటమిలో తమకు లభించిన 10 అసెంబ్లీ స్థానాలు కాక, 11వ స్థానం కోసం టిడిపితో గత నాలుగు రోజులుగా సంప్రదింపులు జరుపుతోంది.
అందుకు కూటమి పక్షాలు జనసేన, టిడిపి సముఖత వ్యక్తం చేయక పోవడంతో 10 అభ్యర్థులను ప్రకటించింది.అయితే 11వ స్థానం కోసం బిజెపి టిడిపిపై వత్తిడిని కొన సాగించాలని నిర్ణయించుకుంది. ముందే అనుకున్నట్లు రాజకీయ ఊహాగానాలను నిజం చేస్తూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుజనాచౌదరిని బిజెపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా నిలిపింది. పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని ఆశించిన సత్యకుమార్‌కు ధర్మవరం అసెంబ్లీ స్థానం కేటాయించింది.

# ముందస్తు అనుమతి

>> కునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో నాలుగు ఇంటు 8 అడుగుల బ్యానర్.ఒక ఫ్లాగ్‌ను అనుమతించాలన్నారు.అయితే వీటన్నింటికి 48గంటల ముందుగా సువిధా పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కొన్ని అత్యవసర రాజకీయ పార్టీలు 48 గంటల ముందు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్‌లైన్ ద్వారా కూడా అత్యావసర దరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటిని ఎన్కోర్ ఫోర్టల్లో నమోదు చేసి సకాలంలో తగిన అనుమతులను జారీ చేయాలని సూచించారు.
ఇంటింటికి ప్రచారం విషయంలో ముందుగా అనుమతి తీసుకోవాలనే నిబంధనపై రాజకీయ పార్టీలన్ని ముక్తకంఠంతో అభ్యంతరం పెట్టాయన్నారు. ఈ అంశంపై ఇతర రాష్ట్రాలు ఏ విధానాన్ని అనుసరిస్తున్నాయో గమనిస్తామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి తగిన రీతిలో చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జిహెచ్ఎంసీ చట్టాలను పరిగణనలోకి తీసుకుంటూ అనుమతులను మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ప్రస్తుతం అమలుల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వం రంగసంస్థలకు చెందిన వాణిజ్య స్థలాలతో పాటు కార్యాలయాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించవద్దన్నారు. ప్రస్తుతం జాతీయ, ప్రధాన రహదారుల పక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిపదికన కేటాయించాలన్నారు. నూతన హోర్డింగులకు అనుమతులను ఏ మాత్రం ఇవ్వద్దన్నారు. ప్రైవేటు భవనాలపై వాల్‌పెయింట్స్‌కు ఎటువంటి ఎటువంటి అనుమతి లేదన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపుసిఇఒలు పి.కోటేశ్వరరావు, ఎమ్ఎస్ హారేంధిర ప్రసాద్, జాయింట్ సిఇఒ ఎ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈవోలు కె.విశ్వేశ్వరరావు, ఎస్.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్18కి వాయిదా

>> తుందని స్పష్టం చేసింది.2018 గ్రూప్-1 కింద 167 పోస్టులకి నోటిఫికేషన్‌ను ఎపిపిఎస్సీ ఇచ్చింది. ఆ పరీక్ష మెయిన్స్ అవకతవకలు జరిగాయని, మూడు సార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి, ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేసామని ప్రభుత్వ, ఎపిపిఎస్సీ న్యాయవాదులు ధర్మాసనం ముందు తమ వాదనలను విన్పించారు.అయితే సింగిల్ జడ్జి బెంచీ మెయిన్స్ పరీక్షలు రద్దు చేసింది.ప్రభుత్వం, ఎపిపిఎస్సీ ఈ తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచిని ఆశ్రయించాయి. డివిజన్‌బెంచి సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై పాక్షికంగా స్టే జారీ చేసింది.,ఈ కేసు తదుపరి విచారణ వచ్చే నెల 18న మరో పర్యాయం జరుగనున్నది. హైకోర్టు తదుపరి నిర్ణయం తీసుకునే వరకు 2018 గ్రూప్-1 పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలో ఉద్యోగులుగా ఉన్న వారంతా తమ విధులు యధావిధిగా కొనసాగించవచ్చు. సింగిల్ బెంచి నిర్ణయంతో పలువురు ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు వారికి కొంత ఉపశమనం కలిగించాయి.

## వారం - వర్జ్యం

తేది: 28-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,
శిశిర ఋతువు, బహుళ పక్షం,
తదియ సా 6:58 , స్వాతి సా 6:37,
వ,రా 12:41 -2:25,
దు:ఉ 10:19 -11:08,2) మ 3:12-4:01,
శుభసమయం ఉ.7:45-8:20,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:సన్నిహితుల నుంచి ముఖ్య విషయాలను గ్రహిస్తారు. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**వృషభ**:పనులు సకాలంలో పూర్తిచేస్తారు.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మిథునం**: ఋణవత్తిడుల నుండి బయటపడటానికి తగిన ప్రయత్నాలు చేస్తారు.

**కర్కాటకం**: రాజకీయాల వైపు ఆలోచన మారుతాయి. కొత్త పరిచయాలు పెరుగుతాయి.

**సింహం**:కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.పోటీ పరీక్షలో విజయం సాధిస్తారు.

**కన్య**: చర్చాగోష్టిలో పాల్గొంటారు. ఆరోగ్యం మందగిస్తుంది. ధన లాభం

**తుల** : మీలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు .

**వృశ్చికం**:ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.వాహన కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు**: శ్రమ మీది ఫలితం వేరొకరిది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మకరం** :ఋణాలు కొంత వరకు తీరుస్తారు. కాలనీకి అనుగుణం పని చేస్తారు.

**కుంభం**:సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. వాళ్ళ అభివృద్ధి మీదిగా భావిస్తారు .

**మీనం**: అధిక ఆలోచనలు శ్రేయస్కరం కాదు. యోగ చేయండి. పోటీ పరీక్షల్లో విజయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 268834
2nd Prize Rs.7000/- 81171
3rd Prize Rs.3500/-
24241 43397 53636 53754 54678
58844 59107 64592 94005 99777
4th Prize Rs.200/-
1936 2791 3997 4063 4543 4657 5808
6660 7799 9971
5th Prize Rs.100/-
0883 0976 3184 5736 5797 5903 6360
7019 7525 8405
6th Prize Rs.50/-
0035 1457 3037 4559 6244 8039 9273
0348 1616 3175 4577 6488 8102 9274
0425 1687 3187 4584 6498 8154 9347
0667 1719 3217 4653 6537 8226 9413
0687 1780 3250 4699 6791 8279 9487
0737 1834 3261 4758 6878 8432 9555
0847 1861 3510 4773 6953 8499 9614
0889 1935 3563 4904 7283 8648 9708
0970 2093 3572 4931 7479 8861 9772
1074 2213 3829 5263 7696 8886 9894
1082 2513 4052 5340 7753 8889
1101 2528 4242 5378 7832 8934
1117 2552 4305 5398 7920 9056
1238 2610 4347 5491 7968 9144
1398 2940 4416 5943 7991 9214

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 168775
2nd Prize Rs.7000/- 00399
3rd Prize Rs.3500/-
08437 11213 17109 21765 22374
45926 67985 71223 89689 97792
4th Prize Rs.200/-
1465 1807 4573 4703 5258 5836 6937
6986 7464 7817
5th Prize Rs.100/-
1025 1266 4177 5221 5781 6332 7542
9273 9428 9750
6th Prize Rs.50/-
0045 1631 2889 4272 5532 7201 8786
0416 1683 2906 4308 6018 7288 8911
0421 1733 3135 4329 6131 7423 9183
0655 1993 3250 4353 6300 7597 9220
0834 2001 3404 4367 6361 8157 9355
0854 2126 3424 4478 6406 8230 9419
0888 2205 3522 4702 6636 8327 9490
0928 2296 3652 4764 6658 8383 9604
0962 2350 3663 4791 6850 8474 9620
0967 2373 3930 4927 6974 8565 9820
1217 2404 3997 5156 6987 8570
1249 2409 4140 5244 7031 8619
1287 2470 4141 5306 7104 8632
1531 2847 4165 5336 7151 8665
1621 2872 4199 5356 7169 8777

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 487685
2nd Prize Rs.7000/- 96481
3rd Prize Rs.3500/-
10543 17607 21389 39852 46969
64282 65901 82739 83101 85706
4th Prize Rs.200/-
1280 2073 2094 2501 8214 8223 8562
8771 9240 9754
5th Prize Rs.100/-
0217 0924 1304 2125 2340 2648 5305
6546 7249 9576
6th Prize Rs.50/-
0060 1521 3253 4979 6551 7680 9537
0113 1764 3266 5096 6735 7697 9593
0317 1849 3274 5125 6746 7716 9619
0336 1856 3307 5180 6762 7846 9656
0508 2138 3440 5422 6821 7911 9662
0646 2203 3496 5544 7138 8217 9672
0711 2312 3536 5574 7288 8321 9695
0767 2360 3997 5584 7289 8338 9722
0791 2367 4109 5878 7312 8424 9730
1041 2399 4293 6106 7332 8458 9985
1102 2513 4522 6113 7399 8528
1109 2549 4636 6239 7406 8715
1158 2813 4684 6265 7484 9145
1300 2866 4806 6320 7487 9187
1354 3234 4948 6479 7663 9432

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 631987
2nd Prize Rs.7000/- 00946
3rd Prize Rs.3500/-
11571 12947 19311 19382 22586
24848 34733 38277 78862 93393
4th Prize Rs.200/-
1765 3255 4795 5574 6163 6511 7441
8242 8886 9444
5th Prize Rs.100/-
1119 1352 1410 2720 4958 5071 6958
7284 7886 9072
6th Prize Rs.50/-
0000 1051 3286 5164 6228 7396 9127
0001 1163 3485 5249 6299 7469 9134
0082 1246 3608 5310 6302 7511 9404
0213 1477 3641 5341 6317 7542 9719
0287 1712 3760 5446 6424 8015 9743
0354 1780 3799 5562 6649 8159 9865
0436 2023 3847 5695 6749 8203 9893
0530 2039 4198 5745 6811 8217 9895
0617 2240 4336 5769 6830 8311 9947
0649 2246 4535 5779 6934 8508 9964
0737 2451 4578 5941 6970 8601
0775 2735 4973 6024 7041 8820
0836 2800 5077 6130 7171 8852
0895 2960 5104 6136 7342 9037
1009 3041 5131 6204 7392 9103

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 849593
2nd Prize Rs.7000/- 24869
3rd Prize Rs.3500/-
16361 34972 64961 65947 67457
73183 76464 89119 89819 92031
4th Prize Rs.200/-
1994 2946 3048 3787 5267 5704 7543
7740 8075 8492
5th Prize Rs.100/-
0399 1711 1989 2828 3019 4882 7774
8910 9780 9996
6th Prize Rs.50/-
0014 1410 2816 4924 6847 7770 8902
0039 1456 2882 4985 6857 7935 8949
0144 1470 2888 5058 6880 8027 8973
0167 1606 2986 5608 6935 8078 9088
0193 1800 3054 5708 6949 8081 9171
0258 1814 3179 5760 7034 8224 9549
0319 1964 3254 5828 7202 8246 9585
0341 2085 3685 5945 7217 8368 9590
0348 2242 3813 5987 7356 8378 9961
0812 2243 3816 6252 7388 8421 9993
0818 2268 3875 6370 7410 8439
1112 2433 4378 6444 7417 8481
1298 2496 4591 6463 7451 8697
1348 2521 4796 6528 7588 8706
1379 2746 4838 6605 7646 8880

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 965972
2nd Prize Rs.7000/- 45974
3rd Prize Rs.3500/-
32192 39305 40601 43892 59688
85056 85370 86224 90423 93294
4th Prize Rs.200/-
0057 0891 1316 1591 1756 3961 4619
4728 8766 8988
5th Prize Rs.100/-
0944 2306 2318 2768 2975 3292 5133
6333 6493 9093
6th Prize Rs.50/-
0019 1900 3438 5257 6451 7786 9020
0109 2065 3484 5285 6462 7854 9132
0126 2198 3528 5479 6467 7976 9354
0253 2274 3577 5486 6621 8129 9401
0497 2398 3823 5635 6719 8189 9413
0563 2409 4077 5659 6907 8231 9620
0612 2661 4279 5706 6918 8378 9696
0865 2692 4345 5707 7054 8590 9896
1376 2737 4439 5977 7131 8630 9918
1455 2826 4716 6107 7220 8674 9982
1484 2960 4810 6109 7442 8778
1500 3034 4868 6146 7567 8886
1551 3064 4882 6230 7640 8897
1581 3323 4978 6282 7651 8919
1601 3346 5089 6444 7699 8972

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 117116
2nd Prize Rs.7000/- 79884
3rd Prize Rs.3500/-
25486 28460 44660 45682 51577
68843 74348 84720 95327 97035
4th Prize Rs.200/-
0887 1580 2666 3741 5439 5462 7451
8070 8968 9080
5th Prize Rs.100/-
1712 1780 1993 2182 4206 4385 4952
5927 6093 8712
6th Prize Rs.50/-
0350 1719 3303 5113 6328 7814 9280
0389 1809 3305 5120 6582 7845 9309
0496 1837 3551 5151 6683 7864 9353
0595 2156 3662 5304 6688 7941 9376
0747 2304 3746 5318 6712 7996 9456
0891 2566 3783 5506 6875 8041 9532
0952 2586 3925 5513 6979 8271 9635
1141 2656 3996 5748 7011 8418 9694
1145 2721 4302 5864 7052 8538 9879
1299 2805 4421 5956 7259 9032 9948
1311 2810 4540 5974 7290 9070
1334 2819 4635 6010 7363 9166
1522 2832 4779 6053 7479 9213
1588 2980 4984 6059 7632 9238
1713 3179 5047 6225 7807 9277

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 735551
2nd Prize Rs.7000/- 75269
3rd Prize Rs.3500/-
15028 17045 17972 20474 23425
31152 35682 38217 70782 86864
4th Prize Rs.200/-
5286 5807 5819 5982 6732 7295 7863
8019 8392 8662
5th Prize Rs.100/-
0062 1286 1307 1672 1736 2867 6293
6639 8333 8757
6th Prize Rs.50/-
0196 2489 3635 4716 5526 7244 8983
0243 2552 3882 4728 5619 7482 9058
0439 2586 4043 4749 5640 7621 9109
0463 2799 4114 4806 5785 7787 9485
0614 2813 4123 4855 5834 7852 9492
0806 2862 4258 4905 5877 8064 9775
1065 2866 4340 4920 6086 8222 9862
1289 2964 4435 4969 6172 8351 9879
1297 3045 4457 5014 6230 8363 9958
1609 3286 4473 5096 6570 8372 9968
1632 3366 4538 5221 6608 8423
1671 3378 4542 5394 6793 8454
1706 3481 4573 5439 6820 8657
1921 3497 4629 5506 6878 8721
2126 3566 4687 5519 7190 8807

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 443360
2nd Prize Rs.7000/- 34411
3rd Prize Rs.3500/-
05560 07808 22731 22824 37822
70136 71117 75724 88920 97115
4th Prize Rs.200/-
0668 1632 1805 1929 2000 4598 6468
7887 8382 9391
5th Prize Rs.100/-
0492 1266 1480 2358 3686 4405 6441
7644 9251 9677
6th Prize Rs.50/-
0045 1458 2691 5120 6544 7443 8540
0138 1665 3266 5189 6661 7490 8679
0195 1686 3334 5301 6685 7541 8696
0242 1747 3401 5499 6689 7588 8705
0311 1778 3812 5634 6697 7695 8865
0414 2029 3887 5659 6748 7700 8917
0487 2058 3920 5706 6775 7707 9316
0569 2146 4143 5806 6854 7771 9580
0633 2221 4295 5950 7122 7868 9886
0780 2232 4479 5990 7231 8034 9946
0824 2327 4509 6291 7239 8047
0908 2448 4527 6378 7244 8213
0915 2597 4634 6394 7251 8238
1020 2615 4871 6407 7290 8311
1072 2678 4996 6513 7345 8345

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 384722
2nd Prize Rs.7000/- 56845
3rd Prize Rs.3500/-
02091 08845 23434 32389 54536
68963 75257 76280 77807 79720
4th Prize Rs.200/-
1062 1216 4819 5733 5901 6148 7565
7614 8513 8553
5th Prize Rs.100/-
0054 0518 1400 2676 3099 4543 4591
8117 8893 9649
6th Prize Rs.50/-
0000 0942 2661 3832 5739 7131 8784
0021 0983 2695 4159 5749 7151 9285
0145 1311 2717 4532 5798 7421 9329
0231 1402 2954 4712 5925 7439 9396
0316 1697 3006 4736 5964 7490 9489
0331 1743 3084 4794 6041 7599 9731
0404 1886 3146 4877 6089 7690 9745
0600 2132 3288 4974 6245 7824 9793
0715 2263 3404 5082 6415 7845 9832
0725 2368 3416 5170 6492 7846 9923
0758 2436 3491 5269 6679 7952
0787 2498 3554 5373 6806 8122
0814 2553 3628 5492 7090 8151
0846 2558 3699 5643 7115 8356
0885 2597 3809 5728 7118 8643

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 735782
2nd Prize Rs.7000/- 79607
3rd Prize Rs.3500/-
13643 24148 24625 35144 46455
57347 68348 79196 81474 92468
4th Prize Rs.200/-
0406 0408 0902 1430 4953 5062 5459
6231 6619 7240
5th Prize Rs.100/-
1512 1811 4199 5214 5703 6183 6920
7342 7809 8916
6th Prize Rs.50/-
0095 1442 2142 3176 4470 6975 8520
0165 1542 2191 3208 4571 6987 8749
0263 1554 2373 3502 4586 6996 8809
0341 1654 2406 3574 5008 7088 8980
0386 1720 2594 3577 5043 7228 9044
0387 1885 2598 3629 5109 7543 9317
0583 1920 2630 3705 5160 7806 9551
0666 1945 2680 3772 5338 7892 9615
0834 1946 2727 4100 5435 7945 9743
0927 2003 2737 4262 5467 7997 9848
0946 2019 2754 4265 5572 8042
0992 2048 2797 4267 5742 8104
1165 2081 2804 4372 6384 8205
1219 2084 2806 4387 6664 8272
1361 2106 2922 4467 6668 8300

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 967173
2nd Prize Rs.7000/- 56722
3rd Prize Rs.3500/-
12251 23295 34189 45154 56428
67403 78531 89635 89843 91110
4th Prize Rs.200/-
0459 1479 1834 5258 5828 5835 7671
7722 8609 9574
5th Prize Rs.100/-
0468 1032 3372 5541 5691 6267 7164
8532 9361 9975
6th Prize Rs.50/-
0010 1851 3294 5141 6717 7946 9323
0833 1938 3296 5172 6732 8104 9324
0907 2032 3305 5430 6764 8228 9374
0948 2235 3306 5460 6873 8258 9468
1029 2253 3401 5613 6904 8381 9511
1218 2280 3476 5654 6923 8408 9620
1276 2373 3818 6169 6928 8416 9796
1340 2405 3934 6170 7097 8618 9800
1524 2420 3936 6228 7107 8625 9901
1576 2889 4088 6256 7129 8759 9902
1593 2937 4659 6293 7184 8807
1636 3003 4738 6332 7651 8863
1639 3022 4909 6359 7779 8876
1788 3097 4968 6476 7786 8955
1792 3178 5011 6536 7876 9126

28-3Pg3exHMNWJQE.qxd:28-3Pg3exHMNWJQE.qxd 1/1/02 6:03 AM Page 1



# తాడేపల్లి ప్యాలెస్ పెద్దల డైరెక్షన్‌లోనే మద్యం, లిక్కర్ డంప్‌లు

## - సాక్ష్యాధారాలతో సహా బయటపడినా చర్యలు శూన్యం

## : టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రేణిగుంట ఎఫ్‌సిఐ గోదాము వద్ద వైసిపి నేతల ఆధ్వరనయంలో నగదు, మద్యం ప్రచార సామగ్రికి సంబంధించిన డంప్‌లు బట్టబయలు అయినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవటం వెనుక ఆంతర్యం ఏంటి? అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ డంప్‌లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించలేదని అన్నారు.. ఇలాంటివి 4 డంప్‌లు రేణిగుంటలో ఉన్న విషయం టిడిపి నేతలు సాక్ష్యాధారాలతో సహా నిరూపిస్తున్నా ఇప్పటి వరకు అధికారులు స్పందించకపోవటం వెనుక తాడేపల్లి పెద్దల ఒత్తిళ్లు ఉన్న విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు.. కుక్కర్లు, ఫ్యాన్లు, గొడుగులు వంటి 52 రకాల సామగ్రితోపాటు నగదు కూడా ఉన్నట్టు సమాచారం వస్తున్నా.. ఇంతవరకు కలెక్టర్ గానీ, ఆర్వోగానీ చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు ఇక్కడి నుంచే మద్యం, తాయిలాలను పంపిణీ చేసేందుకు వైసిపి నేతలు చేసిన కుట్రలను సాక్ష్యారాధాలతో సహా బట్టబయలు అయ్యాయన్నారు.. ఈ డంప్ వెనుక ఉనన ఒంగోలుఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డిని, చంద్రగిరి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హులుగా ప్రకటించాలని కోరారు. ఈ డంప్ వెనుక ఉన్న తాడేపల్లి పెద్దలపై కడ చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## 'పొత్తు' ధర్మానికి భిన్నంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు

### -పార్టీ శ్రేణులతో జనసేన అధినేత పవన్

**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన నాయకులు, శ్రేణులు 'పొత్తు' ధర్మాన్ని గౌరవిస్తున్నందుకు సంతోషంగా ఉందని పవన్ అన్నారు. ఎక్కడా పొరపాట్లకు, లోటుపాట్లకు తావివ్వకుండా మూడు పార్టీలూ క్షేత్రస్థాయి నుంచి ముందుకు వెళ్లాలని అన్నారు. ఈకూటమి ఏర్పాటు అనేదిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నిర్ణయించిందని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.. పొత్తులో భాగంగా మన పార్టీ చేసిన త్యాగాలు రాష్ట్ర సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజల సంరక్షణ, శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం అని తొలి నుంచీ బలంగా చెబుతూనే ఉన్నామన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిద్దాం.. మిత్ర పక్ష కూటమిని గెలిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎవరైనా పొత్తు ధర్మానికి భిన్నంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్థ బుద్ధితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాబోమని పవన్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఎప్పటికపుడు సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్ పరిశీలిస్తూనే ఉంటుందని పవన్ వెల్లడించారు.



# గిరిజన మహిళలను అవమానిస్తే 'కూటమి' ప్రభుత్వంలో కఠిన చర్యలు

### - మహిళలను అవమానించటం వైఎస్సార్సీ నేతలకు కొత్తకాదు

### - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** కొందరికి వయసు పెరిగినా బుద్ధిమాత్రం పెరగదని, అలాంటి వారు మహిళలను అవమానించి వేధిస్తుంటారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, సాలూరు అసెంబ్లీ 'ఉమ్మడి' కూటమి టిడిపి అభ్యర్థిని గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బొబ్బిలి మండలం, దొంగూరు వలసలో ఓ గిరిజన మహిళను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను సంధ్యారాణి తీవ్రంగా ఖండించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన గ్రామాల్లోఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కొండోళ్లం కొండోళ్లలాగే ఉన్నామని ప్రశ్నించిన ఓ గిరిజన మహిళపై చిన అప్పలనాయుడు కోపంతో ఊగిపోతూ, గతంలో మీకు కట్టుకోవటానికి చీరలు, రవికల ఉన్నాయా? జగన్ వచ్చిన తర్వాతే అవి మీకు వచ్చాయంటూ మాట్లాడం చినఅప్పలనాయుడు పురషహంకారానికి నిదర్శమని సంధ్యారాణి వ్యాఖ్యానించారు.. ఆయనకు 70 ఏళ్ల వయసు వచ్చినా బుద్ధి మాత్రం మారలేదన్నారు. గిరిజన మహిళ అభివృద్ధిపై ప్రశ్నించటం తప్పా? అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను అవమానించటం వైసిపి నాయకులకు కొత్తకాదని, పధ్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు సతీమణిని అసెంబ్లీ సాక్షిగా అవమానించారని గుర్తుచేశారు. గిరిజన మహిళలపై దాడులు, హత్యలు: రాష్ట్రంలో గిరిజన మహిళలపై దాడులు, హత్యలు, అవమానాలు పెరిగిపోయాయని అన్నారు. ఇటీవల పల్నాడు జిల్లాలో మంచినీరు అడిగిన గిరిజన మహిళ సామునిభాయిని వైసిపి వాళ్ల ట్రాక్టర్‌తో తొక్కించి చంపారన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్లు వైసిపి నాయకులకు తమ సత్తా చూపెడతారన్నారు. గిరిజన మహిళలను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. మహిళలకు అన్యాయం, అవమానం జరిగితే బుల్లెట్ కంటే ముందే జగన్‌రెడ్డి వస్తాడని చెప్పే వైసిసి మహిళా నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారు? అంటూ ప్రశ్నించారు. గిరిజన మహిళలను అవమానిస్తే ఊరుకునేది లేదని, గిరిజనులపై దాడులకు, అవమానాలకు పాల్పడిన వారిపై రాబోయే 'కూటమి' ప్రభుత్వంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ప్రపంచ రికార్డు సృష్టించిన నెల్లూరు జాతి ఆవు రూ.40 కోట్లకు విక్రయం

**న్యూఢిల్లీ, మార్చి 27:** మనదేశంలో ఆవులు చాలా రకాలు ఉంటాయి. వ్యవసాయ పనులకే కాకుండా పాలు ఇచ్చేందుకు కూడా మనం ఆవులను పెంచుకుంటాం. అయితే మేలు రకాల ఆవుల ధర చాలా ఖరీదుతో కూడుకున్నది. అంత ధర పెట్టి కొనుగోలు చేస్తే దానికి తగ్గట్టే పాల దిగుబడి కూడా ఉంటుంది. ఈ క్రమంలోనే మనదేశంలో ఎన్నో మేలు రకపు ఆవులు చాలా ప్రసిద్ధి చెందాయి. అందులో మన తెలుగు రాష్ట్రాల్లోని ఒంగోలు, నెల్లూరు ప్రాంతాలకు సంబంధించిన కొన్ని ఆవులకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఈ క్రమంలోనే మనదేశానికి చెందిన ఒక నెల్లూరు ఆవు ప్రపంచంలోనే అత్యంత ధరకు విక్రయించారు. భారత సంతతితో సంబంధం ఉన్న ఆ ఆవు ఏకంగా రూ.40 కోట్లకు అమ్ముడుపోవడంతో ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. బ్రెజిల్ దేశంలో నిర్వహించిన ఓ వేలంలో నెల్లూరు జాతికి చెందిన ఓ ఆవు అత్యధిక ధర పలికింది. వయాటినా 19 ఎఫ్ఐవి మారా ఇమోవిస్ జాతికి చెందిన నెల్లూరు ఆవు ఏకంగా 4.8 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీ లో ఏకంగా రూ.40 కోట్లకు విక్రయించారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆవుగా ఈ నెల్లూరు జాతి ఆవు రికార్డు సృష్టించింది. అయితే ఈ ఆవును మాత్రం ఇప్పుడు మనదేశం నుంచి బ్రెజిల్‌కు తీసుకెళ్లలేదు. ఈ నెల్లూరు రకానికి చెందిన ఆవును 1868లోనే బ్రెజిల్‌కు తరలించారు. అయితే ఆ తర్వాత బ్రెజిల్‌లో ఈ నెల్లూరు జాతి ఆవులు బాగా ఫేమస్ అయ్యాయి. ఈ జాతి ఆవు శాస్త్రీయ నామం బోస్ ఇండికస్. దీంతో బ్రెజిల్‌లో ఈ నెల్లూరు రకం ఆవులు భారీగా సంతానోత్పత్తి చేశాయి. ప్రస్తుతం బ్రెజిల్‌లో ఈ నెల్లూరు జాతికి చెందిన ఆవులే 1.6 కోట్లు ఉన్నాయంటే వీటికి అక్కడ ఎంతటి డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. చూడడానికి తెల్లగా కనిపించే ఈ నెల్లూరు జాతి ఆవులు వాటి భుజాలపై ఉబ్బెత్తుగా మూపు రాలను కలిగి ఉంటాయి. ఈ నెల్లూరు జాతి ఆవులు వేడి ప్రాంతాల్లో కూడా సులభంగా జీవించగలుగుతాయి. వీటికి వ్యాధి నిరోధక శక్తి కూడా ఎక్కువ ఉండటంతో రకరకాల వ్యాధుల నుంచి కూడా తప్పించు కోగలుగుతాయి.

# తిరుమల సమాచారం

## వేదమంత్రాలు వింటుంటే మనసు ప్రశాంతం

### - శ్రీవారి దర్శనంలో సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేదమంత్రాలు వింటుంటే మనసు చాలా ప్రశాంతంగా, ఆనందంగా ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు)ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. స్వామివారి ఆశీస్సులందుకోవడం ఒక అనుభూతిని ఇచ్చిందన్నారు. బుధవారం ఉదయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన జస్టీస్ చంద్రచూడ్ దంపతులు ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, 2024 సంవత్సరం డైరీ,క్యాలండర్లు, పంచగవ్య ఉత్పత్తులను అందజేశారు.

## పుట్టినరోజు వెంకన్న ఆశీస్సులందుకోవడం ఆనందం

### - తిరుమలలో సినీనటుడు రామ్‌చరణ్



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** పుట్టిన రోజును దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి చెంత జరుపుకోవడం ఆనందంగా ఉందని, ఈ ప్రత్యేకమైన రోజున స్వామివారిని దర్శించుకోవడం మనసు ఎంతో సంతోష పడిందని సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్ తెలిపారు. ఆయన పుట్టినరోజును బుధవారం ఉదయం రామ్‌చరణ్, సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకారతో కలసి సాంప్రదాయ దుస్తుల్లో తిరుమలలో జరుపుకున్నారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన రామ్‌చరణ్ దంపతులను చూడటానికి, వారిలో కరచాలనం చేయడానికి అభిమానులు, టిటిడి సిబ్బంది ఉత్సాహం చూపారు. వ్యక్తిగత భద్రత సిబ్బంది కొంతవరకు నిలువరించారు. అయినా అబిమానులు ఆలయం ముందు, పరిసరాల్లో పెద్దసంఖ్యలో గుమికూడారు.

**"క్లీంకార" క్యూట్ - తిరుమలలో అభిమానుల సందడి**

సినీనటుడు ,మెగాస్టార్ చిరంజీవి మనవరాలు(రామ్‌చరణ్,ఉపాసన కుమార్తె) చిన్నారి క్లీంకార తల్లిదండ్రులతో కలసి బుధవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోనికి చేరారు. తల్లి ఒడిలో ఉన్న క్లీంకార ఎంతో క్యూట్‌గా, తండ్రి పోలికలతో ఉండటాన్ని కెమెరాల్లో బంధించారు. దీంతో మెగా కుటుంబంలో క్లీంకార ఎంతో ముద్దుగా ఉందని అభిమానులు సందడి చేశారు. ఆలయంలోనికి ప్రవేశించే ముందు క్యూలైన్‌లో చిన్నారిని చూడటంతో ఆనందం వ్యక్తం చేశారు.

## వెంకన్న సేవలో హైకోర్టు సిజె జస్టిస్ ఠాకూర్



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్‌ఠాకూర్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి డైరీలను, పంచగవ్య ఉత్పత్తులను అందజేశారు.

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### - టిటిడి మాజీ ఇఒ డాక్టర్ దొండపాటి



**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు టిటిడి మాజీ ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు తెలిపారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి అయిన ఆయన బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో దేవదేవుడిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

## రైల్వేలో ఆత్మీయ పలకరింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజనల్ మేనేజర్ కార్యాలయం స్థానిక శాసనసభ సభ్యులు వై.వెంకటరామిరెడ్డి కుమార్తె గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ వై.నైరుతీ రెడ్డి, ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలోభాగంగా డిఆర్ఎం.కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ వారిని మమేకం చేసుకుంటూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గుంతకల్లు నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ తండ్రి వై.వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేగాను, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాలగుండ్ల శంకం నారాయణని ఎంపిగాను గెలిపించుకోవాలని తద్వారా మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మైమూన్, వైకాపా నాయకులు నూర్ నిజమీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపిలో అసంతృప్తులున్నా సర్దుకుంటాయి: పురందేశ్వరి



### అభిప్రాయభేదాలున్నా పార్టీ నిర్ణయమే శిరోధార్యం

### జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్

### ప్రధాని మోడీని తిరిగి గెలిపించడమే ధ్యేయం

### సోము వీర్రాజు, విష్ణువర్ధన్, జివిఎల్

### టిడిపిని ఇంకో అసెంబ్లీ సీటు అడుగుతున్న బిజెపి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపిలో ఎటువంటి అసంతృప్తులు లేవని ఆ పార్టీ స్టేట్ చీఫ్ పురందేశ్వరి దగ్గుబాటి స్పష్టం చేసారు. బుధవారం విజయవాడలో పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయంలో ఆమె మాట్లాడారు.ఎన్డీఏ పొత్తులో తమ పార్టీ 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారని,మరో స్థానం అంటే 11 కేటాయించాలని భాగస్వామ్య పార్టీలను కోరామన్నారు.తమ పార్టీలో నాయకులంతా ఒక్కటేనని తెలిపారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇప్పటికే 6 లోక్‌సభ అభ్యర్థుల జాబితాను విడుదల చేసారు.వీరిలో పార్టీలో సుదీర్ఘకాలం నుంచి ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శ తలెత్తింది.ఇది పార్టీలో అంతర్గతంగా తీవ్రగందరగోళానికి,అనుమానాలకు దారితీసింది.ఈ క్రమంలో మంగళవారం అంటే నిన్న జరిగిన సమావేశానికి సోము వీర్రాజు, సత్యకుమార్,విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీ జీవీఎల్ నరసింహం రాలేదు.వారంతా అసంతృప్తితోనే సమావేశానికి డుమ్మా కొట్టారనే ప్రచారనం విస్తృతంగా జరిగింది.ఒక్క రోజు వ్యవధిలో ఏం జరిగిందోగాని,బుధవారం పార్టీ కార్యక్రమాలకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ హాజరయ్యారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీలో కొన్ని అంశాలపై తమ మధ్య అభిప్రాయ బేదాలుంటాయి,తప్ప అసంతృప్తులు ఉండవని తెలిపారు.ఉన్నా సర్దుకుంటాయన్నారు.తాను నిన్న పార్టీ సమావేశానికి రాకపోవడానికి ప్రత్యేక కారణాలుండవన్నారు.ఇతర రాష్ట్రాలల్లో ఉన్నందున సమావేశానికి రాలేదన్నారు.దీనికి ప్రతికూల ప్రచారం సరికాదన్నారు.పార్టీ రాష్ట్రస్థాయిలో పోటీ చేయమన్న,వద్దన్న తాను అందుకు కట్టుబడి ఉంటానన్నారు.పార్టీ అధినాయకత్వం మాట తమకు శిరోధార్యం అన్నారు.తమ పార్టీ జాతీయనేతలు అరుణ్‌సింగ్, సిద్దార్ సింగ్‌లను కలవడానికి తాను వచ్చానన్నారు. మోడీని మూడో సారి గెలిపించుకుంటాయన్నారు. భారతీయ జనతాపార్టీ నేతలు విష్ణువర్దన్‌రెడ్డి,సోము వీర్రాజులు పార్టీ అంతర్గతంశాలపై మేము మీడియాతో ఎందుకు మాట్లాడాలని ప్రశ్నించారు.కొన్ని నిర్ణయాలపై తమకు భిన్న అభిప్రాయాలు ఉంటాయి.చివరికి అందరం ఒకే మాట మీద ఉంటామని వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఏ పార్టీలోకి బయటనుంచి నాయకులు,రావడం లేదు, ఎన్నికల్లో అభ్యర్దులు నిలబడటం లేదని వారు ప్రశ్నించారు.మాకు కేటాయించిన సీట్లు కొన్ని అదనంగా ఇవ్వాలని మా భాగస్వామ్యపక్షాలను అడుగుతున్నామన్నారు.

# రికార్డుస్థాయిలో మాటతప్పి మడమతిప్పిన జగన్

### - ఇచ్చిన హామీల్లో 85శాతం పూర్తి చేయలేదు - శాండ్, లాండ్, వైన్, మైన్‌లను దోపిడీ చేసి రూ,8,23,600 కోట్లు దోచుకున్నారు. - అయిదేళ్లలో రూ.11,52,000 వేల కోట్ల అప్పులు: 'మండలి' మాజీ సభ్యుడు జి.దీపక్‌రెడ్డి

**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నేనున్నాను. నేను విన్నాను. అంటూ గతంలోఎన్నికల ముందు ప్రచారం చేశారని,అయిదేళ్ల వరకు జగన్‌రెడ్డికి వినపడలేదు, కనపడలేదని మండలి మాజీ సభ్యుడు సీనియర్ నేత జి.దీపక్‌రెడ్డి ధ్వజమెత్తారు.. మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పిమాట తప్పి, మడమ తిప్పడంలో సరిలేరు జగన్‌కు సాటి అనే విధంగా 5 ఏళ్ల పాలన సాగిందన్నారు.. ఎన్నికల ముందు ముద్దులు పెట్టుకుంటూ, తిరిగి ఇపుడు గుద్దులు గుద్దుతున్నారని ధ్వజమెత్తారు. మేనిఫోస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పి ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.. వైసిపి అదికారంలోకి వచ్చిన వెంటనే నిబంధనలకు విరుద్ధంగా ఉందని కక్షపూరితంగా ప్రజావేదికను కూల్చివేసి ప్రజాధనాన్ని వృధా చేశారని అన్నారు. నాలుగు నెలలపాటు ఒక గ్రాము ఇసుకను బయటకు కూడా రానివ్వకుండా 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులనురోడ్డున పడేశారన్నారు.. 125 వృతిదారులను దెబ్బతీశారని అమరావతిని ఆపేసి కాంట్రాక్టర్‌ను తరిమేశారని అన్నారు. అంతేకాకుండా ఇసుక, గ్రావెల్‌ను దొంగతనంచేశారని దుయ్యబట్టారు.. పెండింగ్ భవనాలను నిర్మించలేదని,ప్రధాని మోడీ అమరావతికి నిధులు ఇస్తామని చెప్పినా.. ఎందుకు తెచ్చుకోలేదని ప్రశ్నించారు.. పోలవరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్‌ను మెడపట్టి బయటకు తరిమేశారని అన్నారు. కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తామనిచెప్పి మాట మార్చారన్నారు.. పోలవరం ను ఆపేసి రాష్ట్ర భవిష్యత్‌నుసర్వ నాశనం చేశారని దుయ్యబట్టారు. అది పూర్తికాకపోవటంతో రూ.50వేల కోట్లు రాష్ట్రానికి నష్టం వచ్చేలా చేశారని దుమ్మెత్తి పోశారు. గత ప్రభుత్వ హయాంలో రూ.లక్ష 80వేల కోట్లు ఎంఒయులుచేసుకున్న వారితో మీరు కమీషన్ల కక్కుర్తికి వారు పారిపోయేలా చేశారన్నారు. పవర్ పర్చేజన్‌లు రద్దుచేశారన్నారు.. రద్దుచేయవద్దని దేశానికి చెడ్డపేరు వస్తుందని కేంద్రం చెప్పినా పట్టించుకోలేదన్నారు. పాత ధరల ప్రకారం రూ.5 యూనిట్ ధరను రద్దుచేసి నేడు రూ.18కి కొనుగోలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎపిలో ఫైనాన్షియల్ టెర్రరిజం జరుగుతోందని పారిశ్రామికవేత్తలు చెప్పటం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ సానుభూతిపూరులను ఊళ్లు ఖాళీ చేయించేలా బెదిరింపులుచేశారని, ఫిర్యాదలు చేసిన పట్టించు కోలేదని టిడిపి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని చూశారని, ప్రతి శుక్రవారం ఏ నాయకుడిని ఏ జైలుకు తీసుకెళతారో తెలియన్నారు. బ్రిటీష్ పాలన తెచ్చిన జగన్‌కు ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. టిడిపి ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దుచేసిందని, నిరుద్యోగ భృగతి, అన్నక్యాంటీన్లను తీసేశారన్నారు. శాండ్, లాండ్, వైన్,, మైన్‌లను దోచేశారని, అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రూ.8లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. భూకేటా యింపులు, గనుల తవ్వకాలు, సోలార్‌కు అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో లక్షల కోట్లు సంపాదించారన్నారు.. లిక్కర్ కమీషన్‌లో 1,00,000 కట్లు, 22(ఎ)అసైన్డ్ భూముల కుంభకోణం రూ.1,00,000 కోట్లు, ఇండోసోల్ కుంభకోణంలో రూ.75,000 కోట్లు, జిఐఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణంలో రూ.50,000 కోట్లు, టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో రూ.50,000 కోట్లు, విశాఖ భూముల కుంభకోణంలో రూ.40,000 కోట్లు, ఇసుక దోపిడీలో రూ.60,000 కోట్లు అన్నింటిలోనూ దోపిడీ చేశారన్నారు.



## సామాజిక పెన్షన్లకు సంబంధించి వాలంటీర్లు అధీకృత పత్రాలు తీసుకోవాలి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఏప్రిల్,మే నెలల సామాజిక పెన్షన్లకు సంబంధించి వాలంటీర్లు అధీకృత పత్రాలు తప్పని సరిగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉత్తర్వులు జారీ చేసింది.ఎన్నికల కోడ్ దృష్ట్యా బ్యాంకుల నుంచి నగదు తీసుకెళ్ళే గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వద్ద అథరైజేషన్ సర్టిఫికెట్ తప్పని సరి తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టీకరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎంపీడీవోలు), మున్సిపల్, నగర పంచాయతీ కమీషనర్లు, పంచాయతీ కార్యదర్శి,సంక్షేమ కార్యదర్శులు ఈ అధికృత ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేసారు.ఫించను పంపిణీ సమయంలో వాలంటీర్లు ఎటువంటి ప్రచారం నిర్వహించ కూడదన్నారు. పంపిణీ చేసినట్లుగా ఫోటోలు, వీడియోలు తీయవద్దని సెర్ప్ స్పష్టీకరించి చెప్పింది.ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీవ్రంగా ఉంటాయని సెర్ప్ సీఈవో కార్యాలయం స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా వాలంటీర్లు విధులపై పలు నియంత్రణలు ఉన్న దృష్ట్యా ఏప్రిల్,మే నెలల పంపిణీపై పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.వీటితో పెన్షన్‌దారుల్లో ఆందోళన నెలకుంది. ప్రభుత్వం స్పెర్ప్ ద్వారా జారీ చేసిన ఉత్తర్వులతో సందేహాలకు తెరపడింది. నిబంధనలను అనుసరించి ఎప్పటి మాదిరిగానే ఫించనుదారులకు పెన్షన్లు అందుతాయి.

# భువనేశ్వరి 'నిజం గెలవాలి' పర్యటన

### - మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం పోలవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, గన్నవరం ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత పోలవరం నియోజకవర్గం టి,నరసాపురం మండలం మక్కినవారిగూడెంలో పార్టీ కార్యకర్తల అబ్బదాసరి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 12న కృష్ణ(45) గుండెపోటుతో మృతిచెందారు. కృష్ణ చిత్రపటానికి భువనేశ్వరినివాళులర్పించి కుటుంబ సభ్యును ఓదార్చారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గం కుంచపల్లిలో పార్టీ కార్యకర్త తాడేపల్లి శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 11న శేఖర్ (45) మృతిచెందారు.. శేఖర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. అదేవిధంగా తాడేపల్లి నియోజకవర్గం పెంటపాడు మండలం, వెస్ట్ విప్పర్రుగ్రామంలోపార్టీ కార్యకర్త కోడి అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 14న కోడి అప్పారావు (62) గుండెపోటుతో మృతిచెందారు. అప్పారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించారు. ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం నిడమర్రులో పార్టీ కార్యకర్త గొర్రెల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించారు.. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక సుబ్బారావు గుండెపోటుతో మృతిచెందారు..సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వార్త

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.

-సోక్రటీస్

# తెలుగును నిర్లక్ష్యం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు తెలుగుభాష వివాదానికి గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తించి ఆ ప్రభుత్వం మూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలాచేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయనే విమర్శలు ఉన్నా తెలుగు భాషకు ఒక గుర్తింపు ఇవ్వడం తెలుగు ప్రజలు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా తెలుగుభాష మాట్లాడేవారు అసంఖ్యాకంగా ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా, 2011 నాటికి 8.3 శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉంది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠీ భాషదక్కించుకున్నది. 2001లో 6.99 శాతంతో ఉన్న మరాఠీ భాష 2011 నాటికి 7.09 శాతానికి పెరగడంతో తెలుగు నాలుగోస్థానానికి తగ్గిపోయింది. ఇలా ఇతర భాషలు క్రమేపీ పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణ శుద్ధి అర్థం అవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు లేకపోలేదు.అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిది కాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలాలు ఇవ్వడం ఏమాత్రం క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో అదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా, ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషీగా భావించే రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలువిధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏనాడో ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో రెండు అధికారభాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాన్ని అయినా కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ నాటికే తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి.కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడువద్ద లభించినశాసనాలు క్రీ.శ577కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముతురాజ్ ధనుంజయుడు చెక్కించాడని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహన రాజుహాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథా, సప్తశతిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉన్నట్లు వెల్లడవుతున్నది. భారత్ నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్‌లు, ఫ్రెంచి, డచ్,బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అపారమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతో పాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదని చెప్పొచ్చు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగుభాషాభివృద్ధికి ఎన్నో సదస్సులు సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలు కూడా ఎంతో ఘనంగా జరుపుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులోజరుగుతున్న నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. ఇందువల్ల సామాన్యులు కూడా ఇబ్బంది పడుతున్నారు. అటు అభివృద్ధిపైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకమానదు. పోలీసుస్టేషన్లలో నమోదవుతున్న కేసులు, న్యాయస్థానాల్లో వాదన,ప్రతివాదనలు, తీర్పులు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యుత్తరాలు, ఉత్తర్వులు అన్నీ ఆంగ్లంలో ఉండడంతో సామాన్యులకు అర్థంకాకుండా పోతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.

> అత్యాశ దుర్గుణమే అయినప్పటికీ తరచుగా అది గొప్పతనానికి దోహదం చేస్తుంది.



జోసెఫ్ కన్రాడ్

> పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# ప్రభుత్వ విద్యలో నాణ్యతను పెంచేదెలా?

**ప్రభుత్వం ద్వారా నేరుగా జీతభత్యాలు పొందుతున్న పాఠశాలలన్నింటిని 'ఆంధ్రప్రదేశ్ విద్యాసవరణ చట్టం'ద్వారా ఒకే గొడుగు కిందకు చేర్చి మున్సిపాలిటీ, ప్రభుత్వ,స్థానిక సంస్థ పాఠశాలలనే తేడా లేకుండా, అన్నిటిని ప్రభుత్వ పాఠశాలలుగానే పరిగణించి పరిపాలన కొనసాగాలి. సర్వశిక్ష అభియాన్ పూర్తిగా రద్దుచేసి డీఈఓ కంట్రోల్‌లోనే పరిపాలన జరిగే విధంగా, పేదపిల్లల పాఠశాలలను రక్షించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఏవిద్యార్థులైయితే చదువుచున్నారో ఆవర్గాల నుండే ఉపాధ్యాయులు ఉన్నప్పుడేవారికి మనువాద ప్రభుత్వ పాల నలో సరైనన్యాయం చేకూర్చుతుంది.ప్రైవేటు యాజమాన్యంలో చదువుతున్న పిల్లలకు అమ్మఒడిని పూర్తిగా నిషేధించాలి. ఇప్పటికే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరిఉన్నారు. ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలి.**

బేతాళ సుదర్శనం

భారత మనువాద ప్రభుత్వాల పాలనలో న్యూ- ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా పౌరుల విద్యను సామాజికంగా విధ్వంసం చేయడమే దిగ్భ్రాంది కలిగించే విషయం.ప్రభుత్వ పాఠశాలలు సక్రమంగా పనిచేస్తున్నట్టు సమాజానికి కనపడాలి గాని, అందులో విద్యను అభ్యసించే విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండకూడదనే విద్యాశాఖలోని పరిపాలన నిర్వహణ నిర్వహించే ఉన్నత ఉద్యోగుల లక్ష్యంగా కనబడుతుంది. ప్రభుత్వ విద్య ఉమ్మడి జాబితాలో ఉంది కనుక చాలా రాష్ట్రాలు మనువాద ప్రభుత్వాలు ప్రవేశ పెట్టి నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్నాయి.మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, హార్యానా, గుజరాత్‌లలో ఎన్ఇపి ఎందుకు అమలు కావడం లేదోఆలోచించాలి. జాతీయ విద్యా విధానాన్ని బీహార్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కేరళ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు అమలు చేయడానికి నిరాకరించాయి. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకే స్టాలిన్ ఇటీవల రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోని ఉమ్మడి జాబితా నుండి విద్యను తిరిగి రాష్ట్రజాబితాలోకి తీసుకురావాలని ఉద్వేగ భరితమైన విజ్ఞప్తిచేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల నుండి మూడు, నాలుగు, ఐదు తరగతులను దూరంగా ఉన్న ఉన్నత పాఠశాలలో కలిపారు. రాష్ట్రంలో 5,900 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలతో పాక్షికంగా విలీనం చేశారు. జాతీయ విద్యా విధానం మార్గదర్శకాల ప్రకారం విద్య నాణ్యతను మెరుగుపరచడం దీని ఉద్దేశ్యం. దాదాపు 2.4 లక్షల మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు తరలించారు. 63% తరగతి విద్యార్థులు ఎపిలో తరగతి వాక్యాన్ని చదవలేరు. ఎఎస్ఇఆర్ 2022 ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలకు, తదుపరి తరగతులకు మారుతున్న విద్యార్థులలో అభ్యాసన స్థాయిల పరంగా వార్షిక విద్యాస్థితి నివేదిక 2022 భయంకరమైన సత్యాలను బహిర్గతం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని 5వ తరగతి నుండి సర్వే చేయబడిన విద్యార్థులలో 36.3 శాతంమంది మాత్రమే క్లాస్ ॥ పాఠ్యాంశాలను చదవగలరు. 8వ తరగతి విద్యార్థులలో 33శాతం మంది క్లాస్ ॥ టెక్స్ట్ చదవలేరు. ॥। తరగతి నుండి మొత్తం విద్యార్థులలో 66 శాతం మంది తీసివేత (వ్యవకలనం) తెలియదు. 8వ తరగతి నుండి 48 శాతం కంటే ఎక్కువమంది విద్యార్థులు భాగహారం సాధారణ విభజనను పరిష్కరించలేకపోవడం ఇది విషాదకరమైన తీరు 5వ తరగతి పిల్లల్లో 70% మంది విభజన చేయలేరు. 2018లో నిర్వహించిన అదే అధ్యయనంతో పోలిస్తే రాష్ట్రంలోని విద్యార్థుల అభ్యాస స్థాయిలో బాగా తగ్గుదల ఉంది. దీనికి పాక్షికంగా కోవిడ్-19 మహమ్మారి కారణమని చెప్పవచ్చు. ఉదాహరణకు, సర్వేచేయబడిన ఐదవ తరగతి పిల్లలలో 60 శాతం మంది 2018లో క్లాస్ ॥ వచనాన్ని చదవగలరు. 20022 అధ్యయనంలో ఇది 36.3%కి తగ్గింది. 8వ తరగతి విద్యార్థుల రీడింగ్ అసెస్ మెంట్ విషయానికొస్తే, ఇది 2018లో 78%కంటే 67% తగ్గింది. 2018తో పోలిస్తే అన్నితరగతులకు అంకగణిత మూల్యాంకనంలో ఇదేవిధమైన క్షీణత కనిపించింది. విద్య అనేది మూఢ నమ్మకాలు, ద్వేషం,హింస నుండి విముక్తమైన మనస్సులను సృష్టించాలి, జాతీయ ఐక్యత, సామాజిక ఐక్యత, మత



పరమైన సామరస్యం పెంపొందించడానికి ముఖ్యమైన వాహనంగా మారాలి. వ్యక్తులు, సమాజంలో నైతిక, మానవాతీత విలువలను పెంపొందించడమే సాధనంగా ఉండాలి. పౌర సమాజం నిర్లిప్తతతో ఉంటే మరల దేశంలో ఆధునిక మనువాద పాలేరు వ్యవస్థ పునరావృతం అవుతుంది. ఒక దేశ విద్యావ్యవస్థను పౌరులు సరిదిద్దుకోలేకపోతే, భవిష్యత్తులో తీవ్ర అంతర్‌యుద్ధం కూడా సంభవిస్తుంది. పేద పిల్లల ప్రభుత్వ విద్యను సరైన గాడిలో పెట్టాలంటే, ముందుగా (సెల్‌ఫోన్ను) చరవాణిని ఉపాధ్యాయులకు దూరం చేయాలి. నిర్బంధంగా ఉపాధ్యాయులు ఏ ఒక్కరూకూడా పాఠశాలలకు సెల్‌ఫోన్లను అనుమతించరాదు. నిరంతర గూగుల్ షీట్ రిపోర్ట్‌లు, అతి ముఖ్యంగా ప్రభుత్వదృష్టిలో ఉపాధ్యాయుల బోధన సామర్థ్యానికి ఉపయోగపడే యాప్స్ మొత్తాన్ని కూడా తృణీకరించాలి. స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణను పూర్తిగా విస్మరించాలి. దీక్ష, నిష్ఠ,ఫిర్కి, స్విఫ్ట్‌చార్ట్, యూట్యూబ్ ద్వారా ఉపాధ్యాయులను మానసికంగా హింసించడం పూర్తిగా ఆపివేయాలి. టోఫెల్, ఇంటర్నేషనల్ బాకలారియేట్ ఆర్గనైజేషన్ ప్రపంచ వ్యాప్త పాఠశాలల సంఘం కోసం నాలుగు ఉన్నత-నాణ్యత, సవాలుతో కూడిన విద్యాకార్యక్రమాలను అందిస్తుంది. మెరుగైన, మరింత శాంతియుత ప్రపంచాన్ని సృష్టించే లక్ష్యంతోఉంది. ఈ ప్రోగ్రామ్‌లకు మద్దతుగా రూపొందించిన మెటీరియల్‌ల శ్రేణిలో ఈ ప్రచురణ ఒకటి. దీనిని ప్రస్తుతం ఆపివేయాలి. అధికారుల కమిషన్ల కోసం కక్కుర్తిపడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పనిదినాలకు నష్టం కలిగే విధంగా ప్రణాళికలు ఉన్నవి. విద్యాశాఖ ప్రవేశపెడుతున్న ఎపిపిఎస్ వలన ప్రయోజనం ఉన్నదా లేదా అనే అభిప్రాయాన్ని వ్యక్తిగతంగా తెలుసుకొన దానికి గూగుల్ షీట్‌ను నింపమని కోరుచున్నారు. ఉపాధ్యాయుల్లో ఉండే భయంతో కూడిన భక్తి,ఉదార స్వభావం వలన ప్రభుత్వంతో ఎందుకొచ్చిన గొడవని,ఆన్లైన్ పాఠాల వలన ఎంతో ప్రయోజనం ఉందని పేర్కొనడంతో మానసిక హింస పెద్దఎత్తున మొదలైంది. విద్యేతరపనుల్లో బీజీగాఉన్న బడిబయటఉన్న ఉపాధ్యాయులను పాఠశాలల్లో చేర్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. పాఠశాలలకు ఇస్తున్న మెయింటెనెన్స్ గ్రాంట్‌ను గత రెండు సంవత్సరాలుగా నిలిపివేశారు. వాటిని వెంటనేమంజూరు చేయాలి. మెటర్నటీ లీవ్, దీర్ఘకాలిక మెడికల్ లీవ్ ఉపయోగించుకుంటున్నా ఉపాధ్యాయుల స్థానంలో తాత్కాలికంగా పనిచేయుటకు విద్యావాలంటీర్లను నియమించుకునే హక్కును ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలి. ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన జరిగేటట్లు ప్రతి ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను, ఒక పిఈటిని హెడ్మాస్టర్ పోస్టులు శాంక్షన్ చేయబడాలి. గతంలోప్రవేశపెట్టబడిన క్లాప్‌ప్రోగ్రాం మాదిరిగానే చదవడం,రాయడం, నాలుగు చతుర్విధ ప్రక్రియలు,సబ్జెక్టులపై విషయ జ్ఞానాన్ని పరిశీలించే ప్రోగ్రామును తిరిగిప్రవేశపెట్టబడాలి. ప్రభుత్వం ద్వారా నేరుగా జీతభత్యాలు పొందుతున్న పాఠశాలలన్నింటిని 'ఆంధ్రప్రదేశ్ విద్యా సవరణ చట్టం'ద్వారా ఒకే గొడుగు కిందకు చేర్చి మున్సిపాలిటీ, ప్రభుత్వ,స్థానిక సంస్థ పాఠశాలలనే తేడా లేకుండా, అన్నిటిని ప్రభుత్వ పాఠశాలలు గానే పరిగణించి పరిపాలన కొనసాగాలి. సర్వశిక్ష అభియాన్ పూర్తిగా రద్దుచేసి డీఈఓ కంట్రోల్‌లోనే పరిపాలన జరిగే విధంగా, పేదపిల్లల పాఠశాలలను రక్షించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఏవిద్యార్థులైయితే చదువుచున్నారో ఆవర్గాల నుండే ఉపాధ్యాయులు ఉన్నప్పుడేవారికి మనువాద ప్రభుత్వ పాలనలో సరైనన్యాయం చేకూర్చుతుంది.ప్రైవేటు యాజమాన్యంలో చదువుతున్నపిల్లలకు అమ్మఒడిని పూర్తిగా నిషేధించాలి. ఇప్పటికే 20లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరిఉన్నారు. ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టాలి. ●

# లేచి పడిన కెరటం కేజ్రీవాల్!

డాక్టర్ తిరునహరిశేషు

భారతదేశ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు కావడం దేశ రాజకీయాలలో సంచలనానికి కేంద్ర బిందువైందనే చెప్పాలి. ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థిగా ఐఆర్ఎస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్ 2011లో అన్నాహజారే, ప్రశాంత భూషణ్, కిరణ్‌బేడీ,యోగేంద్ర యాదవ్‌లతో కలిసి అవినీతికి నల్లధనానికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం జరిగిన పోరాటంతో వెలుగులోకి వచ్చి 2012లో దేశంలో ఉన్న అవినీతిని చీపురుతో ఊడ్చేస్తామనే నినాదంతో ఆమ్ ఆద్మీపార్టీని ఏర్పాటు చేసి ఒక సంవత్సరకాలంలోనే 2013లో ఢిల్లీ శాసనసభకి జరిగిన ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడం దేశరాజకీయాలలో సంచలనంగానే చెప్పాలి. దేశ రాజకీయాలలో మోడీ హవాకి ఎదురు నిలిచి 2015, 2020 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఆమ్ఆద్మీ పార్టీని గెలిపించడమే కాదు 2014 లోక్‌సభ ఎన్నికలలో వారణాసి లోక్‌సభ స్థానం నుండి మోడీ పైనే పోటీ చేసి మోడీకి తానే బలమైన ప్రత్యర్థిననే సంకేతం పంపినాడు. ఆమ్ ఆద్మీపార్టీని ఢిల్లీకి మాత్రమే పరిమితం చేయకుండా పార్టీని పంజాబ్‌కి విస్తరించి అధికారం దక్కించుకోవడం గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, గోవా లాంటి రాష్ట్రాలకు కూడాపార్టీని విస్తరించి దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీని ఒక బలమైన జాతీయ పార్టీగా నిలబెట్టాడు. కేజ్రీవాల్ నాయకత్వంలో ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకు ప్రాచుర్యం పొందిన గుజరాత్ మోడల్ స్థానే ఢిల్లీ మోడల్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నది. కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఢిల్లీ ప్రభుత్వం విద్య ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో, ఆరోగ్యం ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యం, తాగునీరు, మురికివాడలో నివసించే ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో తీసుకువచ్చిన సంస్కరణలు కేజ్రీవాల్‌ని దేశంలో ఒక విలక్షణమైన నాయకుడిగా నిలబెట్టడమేకాదు అతని ప్రతిష్టను కూడా పెంచిందనే చెప్పాలి. కేజ్రీవాల్ ప్రభుత్వ విద్యలో ఆరోగ్యరంగాలలో తీసుకొచ్చిన సంస్కరణలు కానీ మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం పేద మహిళలకు ఆర్థిక నగదు సహాయం లాంటి పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయంటే కేజ్రీవాల్ పనితీరుని అంచనా వేయవచ్చు. విద్య ఆరోగ్య సంస్కరణల ద్వారా కేజ్రీవాల్ ప్రభుత్వం ఎంత ప్రాచుర్యం పొందిందో ఢిల్లీ లిక్కర్ పాలసీలో చోటు చేసుకున్న అక్రమాల వలన ఢిల్లీ ప్రభుత్వం కేజ్రీవాల్ కూడా అంతే విమర్శల పాలయ్యారు అనేది కూడా వాస్తవం. 2020లో కేజ్రీవాల్ మూడోసారి ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రూపొందించిన లిక్కర్ పాలసీ, ముడుపులు తీసుకొని ప్రైవేట్ వ్యక్తులకు ప్రైవేట్ లిక్కర్ వ్యాపారులకి అనుకూలంగా ముఖ్యంగా సౌత్ గ్రూపులోని ఇండోస్పరిట్ నుండి 100 కోట్లరూపాయల ముడుపులు తీసుకొని తయారు చేశారనే ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్,సిబిఐ చేస్తున్న విచారణ సందర్భంగా ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన విజయ్ నాయర్ అరెస్టుతో ప్రారంభమైన అరెస్టుల పరంపర ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సంజయ్ సింగ్ అరెస్టుతోపాటు ఇప్పుడు కేజ్రీవాల్ వరకు అరెస్టులు కొనసాగడంతో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ ప్రతిష్ట మసకబారిందనే చెప్పాలి. కంటోన్మెంట్ ఏరియాలో కేంద్రపాలిత ప్రాంతాలలో లిక్కర్‌వ్యాపారం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలనే నిబంధనను తోసిరాజని ఢిల్లీ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకి వ్యాపారులకి లిక్కర్ సేల్స్‌ని అప్పగించడం ఒక తప్పు అయితే లిక్కర్ పాలసీని ఆమోదించకముందే వ్యాపారులకు లీక్ చేయడంతో ఢిల్లీ ప్రభుత్వం వ్యాపారులతో లాలూచీ పడిందనేఅభిప్రాయం కలగకమానదు. ఢిల్లీ లిక్కర్‌పాలసీ ప్రైవేట్ మద్యం వ్యాపారులకి అనుకూలంగా తయారు చేసినందుకు సౌత్‌గ్రూప్ నుండి 100 కోట్ల రూపాయల ముడుపులు తీసుకొని ఆమ్‌ఆద్మీ పార్టీ పంజాబ్, గుజరాత్, గోవా,శాసనసభ ఎన్నికలలో ఖర్చు చేసిందనే ఆరోపణలు వస్తున్నాయి. మోడీకి బలమైన ప్రత్యర్థిగా ఎదుగుతున్నందుకే మాపై కక్షగట్టి లేని లిక్కర్ కుంభకోణాన్ని మాపై మోపుతున్నారని కేజ్రీవాల్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. లిక్కర్ కుంభకోణంలో మనీ లాండరింగ్ జరిగిందనే ఆరోపణలు తప్పరెండు సంవత్సరాలుగాజరుగుతున్న దర్యాప్తులో దర్యాప్తు సంస్థలు సేకరించిన ఆధారాలేమిటని కేజ్రీవాల్ ప్రశ్నిస్తున్నారు. ఆమ్ ఆద్మీపార్టీపై రాజకీయ కక్షసాధింపు కోసం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తుసంస్థలని దుర్వినియోగం చేస్తుందనేది కేజ్రీవాల్ ప్రధాన ఆరోపణ.ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎలా ఉన్నా అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి అధికారంలోకి వచ్చి అదేఅవినీతి ఆరోపణలలో చిక్కుకొని అరెస్టు కావడం విచిత్రంగా కనిపించకమానదు. రామన్ మెగాసేస్ అవార్డుపొందిన కేజ్రీవాల్ లాంటి వర్తమాన రాజకీయ నాయకులపై ఈవిధమైన ఆరోపణలురావడం నీతివంతమైన పాలన కోరుకునే వారిని నిరాశపరిచిందనే చెప్పాలి. ●

# ప్రజావాక్కు



### ఉపయోగం లేని ప్రకటనలెందుకు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న ఈ నేపథ్యంలో మెగాడిఎస్సీ ప్రకటన చేయడం వల్ల ఎవరికీ ఉపయోగం ఏమీలేదు. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు అవసరం ఈ రోజుల్లో లేదు. ఉన్న టీచర్లనే వాళ్ల కొన ఊపిరి ఉన్నంతవరకు కొనసాగిస్తే సరిపోతుంది. ఫిజికల్‌గా పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లను, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్లో పనిచేసే కఠినమైన పనులుచేసే ఉద్యోగులను, పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను యాభైయేళ్లకే పదవీవిరమణ చేయిస్తేసరిపోతుంది. ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వాలు అయితేనేమి,రాష్ట్ర ప్రభుత్వాలు అయితేనేమి ఒక యేడాదికి ఒకసారి ఉద్యోగాలు కాంటాక్టు బేసిస్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చేసుకుంటూ ఉన్నారు. వారినే అలా కొనసాగిస్తూ ఉంటారు. ఒక సంవత్సరం పోయిన వెంటనే వారిని తీసివేసి కొత్తవారిని తీసుకుంటే ఇంకొకరికి ఉపాధి లభిస్తుంది.

-వి. భాస్కర్‌రావు, బొబ్బిలి

### తగ్గని అసమానతలు

పేదరికం తగ్గినా అసమానతలు తగ్గకపోవడం విచారకరం. దేశంలో 41 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని అది గ్రామీణ ప్రాంతాలలో పేదరికం 55 శాతం నుండి 33 శాతానికి చేరుకుందని ముఖ్యంగా బీహార్,అసోం, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఆ పేదరికం ఎక్కువ మొత్తంలో తగ్గిందని గతదశాబ్దానికిపైగా లెక్కలలో తేలిన నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం చేయవలసింది అసమానతలు తగ్గింపునకు కార్యాచరణ చేపట్టడం ముందున్న అసలు సవాల్. ఈ అసమానతలను వెంటనే తగ్గించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### అతిథి గృహాలను నిర్మించాలి

కనీసం పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవచూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి. జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు వారు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, సేద తీరడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు. అతిథిగృహాల నిర్మాణం తప్పనిసరి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పెరుగుతున్న అప్పులు

గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి కొత్తగా ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ మెడలో మోయలేని అప్పుల పూలమాల వేసింది. అప్పుల ఊబి నుండి బయట పడే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. అప్పుడే ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉంటుంది. సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవాళ్లే లబ్ధి పొందాలి. గతంలో ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నిర్దిష్ట నిర్మాణాత్మక ప్రణాళికతో ఆచితూచి అడుగులు వేస్తూ సుపరిపాలన సాగించాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకుండా అన్ని కోణాల్లో రాష్ట్ర అభివృద్ధి సాధించినప్పుడే తీసుకున్న బాధ్యతకు న్యాయం చేకూర్చినవారవుతారు.

- పి. లక్ష్మిప్రియ, నెల్లూరుజిల్లా

### రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

గత సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పు ప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా,బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి.

–జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

### అన్నదాతలను ఆదుకోండి

అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచాలి.

-ఎన్.రామకృష్ణ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# భూ సంస్కరణలతోనే భూ పంపిణీ!

బొల్లిమంత సాంబశివరావు

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తి అర్ధభూస్వామ్య సంబంధమా, పెట్టుబడిదారీ సంబంధమా అన్న దానిపై వాదన ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అర్ధభూస్వామ్య ఉత్పత్తి విధానం ఏమిటన్నది, అది భారత దేశంలో కొనసాగుతున్నదా లేదా అన్నది పరిశీలిద్దాం! దేశ సామాజికవ్యవస్థ స్వభావంపై సరైన అంచనా ఉంటేనే వ్యవసాయరంగ ఉత్పత్తుల స్వభావాన్ని అర్థం చేసుకోగలుగుతాము. వలసపాలనలో గ్రామీణ స్వయం పోషక రైతాంగ వ్యవసాయం విచ్ఛిన్న ఫలితంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం కావటం, భూస్వామ్య విధానం, ధనిక రైతాంగం ఒక కొత్తవర్గంగా అభివృద్ధి చెందటం జరిగింది. ఈ పరిస్థితులు పెట్టుబడిదారీ వ్యవసాయం మొలకెత్తి వృద్ధి చెందకపోవటం, ఉత్పత్తి విధానం తగినంతగా మార్పు చెందకపోవటంతో పెట్టుబడిదారీవ్యవసాయానికి బదులు సంకర వ్యవసాయ రూపాలు ఏర్పడ్డాయి. వ్యవసాయంలో సామ్రాజ్యవాద చొరబాటును సులభతరం చేసేందుకు 1970లో భారత ప్రభుత్వం ప్రణాళికలు బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా వ్యవసాయ రంగానికి కొన్ని ప్రయోజనాలు కల్పించింది. బడాభూస్వామి వర్గానికి నష్టం జరగకుండా ఆ ప్రయోజనాలు కల్పించబడ్డాయి. ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనే పేరుతో బడాపెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చింది. ఈ ప్రక్రియ కొన్ని వాణిజ్యపంట ఉపఉత్పత్తిగా మాత్రమే వ్యవసాయంలో ప్రవేశించాయి. అయితే ఇది పెట్టుబడిదారీ వ్యవసాయాన్ని తీసుకుని రాలేకపోయింది. అనేకమంది వ్యవసాయ ఆర్థికవేత్తలు ఈ వాస్తవాన్ని గ్రహించలేకపోతు న్నారు. వ్యవ సాయంలో పెట్టుబడిదారీ సంబంధాల పరిమితులను వైఫల్యాలుగా గుర్తించటంలో విఫలమయ్యారు. భారత వ్యవసాయాన్ని సరిగా అధ్యయనం చేస్తే అందులో పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రధాన ధోరణిగా గానీ,పెరుగుతున్న ధోరణిగాలేదు. ప్రస్తుత సామ్రాజ్యవాదం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను నయా వలస పరివర్తన వైపుకి లాగుతూఉన్నది. భారత దేశంలోఉన్నదాని మిత్రవర్గాలతో కుమ్మక్కైన ఫైనాన్స్ పెట్టు బడి, ఆ మిత్రుల సహకారంతో వ్యవసాయఉత్పత్తులపై అంతకంతకూ ఎక్కువ ఆధిపత్యం చెలాయిస్తున్నది. హరిత విప్లవ ఆరాధకులు దీనిని చూడటంలో విఫలమౌతున్నారు. అధికార మార్పిడి జరిగి 77సంవత్సరాలైన అర్ధభూస్వామ్య విధానంలోనూ, సంబంధాల్లోనూ ఇప్పటి వరకు మౌలి కమైన మార్పులు చోటు చేసుకోలేదు. భూకేంద్రీకరణలో తీవ్ర అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో 13.8%గా ఉన్న భూ కామందుల వద్ద మొత్తం భూమిలో 47.3 భూమి ఉంది. 4.9%గా ఉన్న పెద్ద భూస్వాముల వద్ద మొత్తం భూమిలో 32%భూములు ఉన్నాయి. 84% గా ఉన్న చిన్న, సన్నకారు రైతులు 47% మాత్రమే కలిగి ఉన్నారు. వ్యవసాయ పరికరాలో కూడా తీవ్రవ్యత్యాసం ఉంది. 25 ఎకరాలు ఆపైబడిన కమతాలు గత ప్రతి 100



కుటుంబాలకు 38ట్రాక్టర్లు ఉన్నాయి. 10 నుండి25 ఎకరాల లోపు భూ కామందుల ప్రతి వందకుటుంబాలు 18 ట్రాక్టర్లు కలిగి ఉన్నాయి. ఒక ఎకరం నుంచి 5ఎకరాలు కలిగిన ప్రతి 100చిన్న,సన్నకారు రైతుల కుటుంబాలు ఒక ట్రాక్టర్‌మాత్రమే కలిగి ఉన్నాయి. కోతమిషన్లు, నాట్లయంత్రాలు సంపన్న భూకమతాల రైతులే కలిగి ఉన్నారు. బ్యాంకు రుణాలుకూడా వీరే అత్యధికంగా పొందుతున్నారు. చిన్న,సన్నకారు రైతులకు ట్రాక్టర్లు,యంత్రాలు పొందగలిగిన పరిస్థితి లేదు. బ్యాంక్ రుణాలు కూడా చాలా తక్కువమంది పొందగలుగుతున్నారు. పెట్టుబడిదారీ వ్యవసాయంలో భూమి కొద్దిమంది వద్ద పోగుబడి, వేలఎకరాల భూఎస్టేట్ దారులుగా మారతారు. చిన్న,సన్నకారు రైతులు భూములు కోల్పోయి భూ ఎస్టేట్లలో కూలీలుగా మారతారు. పంటలు ప్రజలు అవసరాల కోసం కాకుండా వ్యాపార సరళిలో పండిస్తారు. ఏపంట వలన ఎక్కువ లాభం వస్తుందో ఆ పంటనే పండిస్తారు. పంట అమ్మకాల ద్వారా వచ్చే మిగులును భూఎస్టేట్‌ను విస్తరించటానికి తిరిగి పెట్టుబడిగా మారుస్తారు. ఇదే పెట్టుబడిదారీ వ్యవసాయం. అమెరికా,యూరోపియన్ పెట్టుబడిదారీ దేశాల్లో ఉన్నది ఈపెట్టుబడిదారీ వ్యవసాయమే. భారత దేశంలో ఉన్నది అందుకు విరుద్ధమైన వ్యవసాయం. దేశంలో భూసంస్కరణలు పేదలకు భూమి పంచలేకపోయాయి. సేద్యంలో 84% చిన్న,సన్న కారు రైతులే ఉన్నారు. మీరందరూ కుటుంబ పోషణకోసం సేద్యంచేస్తున్నారు. వీరు వ్యవసాయం ద్వారావచ్చే ఆదాయాన్ని కుటుంబపోషణకు మాత్రమే ఉపయోగిస్తారు. ఆ వచ్చే ఆదాయం కుటుంబ పోషణకే సరిపోదు. మిగులు ఆదాయమే ఉండదు సేద్యంలో కుటుంబ శ్రమ ప్రధానమైంది. వ్యవసాయంతోపాటు వీరు కూలి పనులకు కూడాపోతారు. ఈ రైతులతోపాటు వ్యవసాయ కూలీలు కూడా సేద్యపుపనులు ద్వారా వచ్చేఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తారు. మధ్యతరగతి రైతులకు పంట దిగుబడులు బాగా వచ్చి, కొనుగోలు ధర అనుకూలంగా ఉన్నప్పుడు కొద్దిగా మిగులు ఉన్నాదాన్ని కుటుంబ అవసరాలకే ఉపయోగిస్తారు. ధనిక రైతులకు కుటుంబ అవసరాలకు పోను మిగులు ఖచ్చితంగా ఉంటుంది. ఆ మిగులును చిన్నచిన్న వ్యాపారాలకు, పిల్లలచదువులకు వినియోగిస్తున్నారు. కొందరు సేద్య విస్తరణకు భూమి కొనుగోలు చేశారు. భూస్వాములు, కొత్త సంపన్న భూ కామందులకు పెద్ద మొత్తంలో మిగులు లభిస్తుంది. ఎటువంటి శ్రమ చేయకుండానే వీరు భూములు కౌలుకిచ్చి ఆదాయం పొందుతున్నారు. దాన్ని పట్టణాల్లో వ్యాపారాలకు, వ్యాపార భాగస్వామ్యాలకు ఉపయోగిస్తున్నారు తప్ప సేద్యంలో తిరిగి పెట్టుబడిగా మార్చటం లేదు. పత్తి, మిరప, పసుపు లాంటి వ్యాపార పంటలు కూడా కుటుంబ పోషణకోసమే రైతాంగం పండిస్తున్నారు తప్ప, వారువాటితో వ్యాపారం చేయటం లేదు. ఈ పంటల ధరలు బడా వ్యాపారుల నిర్ణయం ప్రకారం జరుగుతున్నాయి. వీరికి కొన్ని సందర్భాల్లో కొంత మిగులు కన్పించినా, ఎక్కువ నష్టపోతున్నారు. భారతదేశంలో సేద్యాన్ని రైతాంగం తల్లిలా భావిస్తారు. కష్టమొచ్చినా, నష్టమొచ్చినా భూమిని వదిలి పెట్టరు. ఇది భూస్వామ్య వ్యవస్థలో భూమిపై రైతాంగానికి ఉన్న అనుబంధం. ఈబంధం నేటికీ కొనసాగుతున్నది. భూసంస్కరణల ద్వారాపేదలకు భూపంపిణీ జరిగినప్పుడే, భూ కేంద్రీకరణ బద్ధలౌతుంది. ●

# ఆ డబ్బు ఎక్కడుందో కేజ్రీవాల్ కోర్టులోనే చెబుతారు

## -సునీతా కేజ్రీవాల్




**న్యూఢిల్లీ, మార్చి 27:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ సమయంలో ఆయన సతీమణి సునీత సంచలన ప్రకటన చేశారు. లిక్కర్ స్కామ్‌లో నిజా నిజాలను తన భర్త గురువారం కోర్టులో బయటపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆమె విడియో సందేశం విడుదల చేశారు. 'నా భర్తను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. ఆయనకు ఆరోగ్యం సరిగా లేదు. డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. కస్టడీలోనూ ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. అక్కడి నుంచే నీటి సమస్యను నివారించాలని రెండు రోజుల క్రితం మంత్రి అతిశీకి లేఖ పంపారు. దీన్ని కూడా కేంద్ర ప్రభుత్వం సమస్యగా మారుస్తోంది. ఆయనపై కేసులు పెడుతోంది. ఢిల్లీని నాశనం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఈ పరిణామాలతో ఆయన ఆందోళనకు గురవుతున్నారు' అని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. 'మద్యం కేసుకు సంబంధించి ఈడీ ఇప్పటివరకు 250 సార్లకుపైగా సోదాలు జరిపింది. ఎందులోనూ వారికి ఏమీ దొరకలేదు. ఈ కేసుకు సంబంధించి మార్చి 28 గురువారం కోర్టులో అన్ని నిజాలు బయటపెడతానని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. లిక్కర్ స్కామ్ డబ్బు ఎక్కడుందో ఆయన న్యాయస్థానంలో చెబుతారు. అందుకు తగిన ఆధారాలు కూడా ఇస్తారు' అని సిఎం సతీమణి వెల్లడించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడని, ధైర్యం గల నేత అని తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆప్ లీగల్ సెల్ కోర్టు ప్రాంగణాల్లో ఆందోళనకు పిలుపునిచ్చింది. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'కోర్టుల్లో నిరసనలు చేపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. న్యాయస్థానాల కార్యకలాపాలను ఆపకూడదు. అలా ఎవరైనా చేస్తే అది ప్రమాదకర చర్యే. ఈ అంశంపై గురువారం విచారణ చేపడుతాం' అని కోర్టు వెల్లడించింది. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. ఆయన కస్టడీ నేటితో ముగియనుంది.

**క్షీణించిన కేజ్రీవాల్ ఆరోగ్యం, ఆప్ ఆందోళన!**

కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. కస్టడీలో ఆప్ సుప్రీమో ఆరోగ్యం క్షీణించిందని ఆ పార్టీ బుధవారం తెలిపింది. మధుమేహంతో బాధపడుతున్న కేజ్రీవాల్ రక్తంలో చక్కెరస్థాయిలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నట్లు పేర్కొంది. ఆయన బ్లడ్ షుగర్ లెవల్స్ ఒకానొక సమయంలో 46 ఎంజీకి పడిపోయినట్లు తెలిపింది. షుగర్ లెవల్స్ ఈ స్థాయికి పడిపోవడం చాలా ప్రమాదకరమనివైద్యులు చెప్పినట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ కేంద్ర దర్యాప్తు సంస్థ కస్టడీకి కోరే అవకాశం ఉన్నట్లు సమాచారం.


ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికారులు ఈ నెల 21న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశ పెట్టగా ఏడు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీకి అప్పగించింది. విచారణ నిమిత్తం కస్టడీకి ఇవ్వాలన్న ఇడి విజ్ఞాపనను పరిగణలోకి తీసుకొని ధర్మాసనం ఈ నెల 28 వరకు మాత్రమే కస్టడీకి అనుమతించింది. అయితే కోర్టు విధించి కేజ్రీ కస్టడీ రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో సిబిఐ తమ కస్టడిలోకి ఇవ్వాలని కోర్టు కోరే అవకాశం ఉందని సదరు వర్గాలు వెల్లడించాయి.



## థాకరే శివసేన 16 నియోజకవర్గాలకు

# అభ్యర్థుల వెల్లడి

**ముంబయి, మార్చి 27:** శివసేన ఉద్ధవ్‌బాలాథాకరే విభాగం తన మొదటి లిస్టులో 16 మంది అభ్యర్థులను ప్రకటించింది. కేంద్రమాజీ మంత్రులు అనంత్ గీతే, అరవింద్ వంత్‌లను లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంచేసింది. రాయ్‌గఢ్ నుంచి ఒకరు దక్షిణ ముంబయినుంచి మరొకరు పోటీచేస్తున్నారు. థాణెనుంచి రాజన్ విచారే, ముంబయి వాయవ్య స్థానంనుంచి అమోల్ కిర్తికార్, ముంబయి ఈశాన్యం నుంచి సంజయ్ పాటిల్‌ను పోటీకి దించింది. మహావావికాస్ అగాధిలో కూటమి భాగస్వామిగా శివసేన థాకరే వర్గం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మరో ఎంవిఎ భాగస్వామి ఎన్సీపీ పవార్ వర్గం తమ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఏప్రిల్, మేనెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలకుగాను మహారాష్ట్రలో కాంగ్రెస్; ఎన్సీపీ, థాకరే శివసేనలమధ్య సీట్ల పంపకాలు జరగాల్సి ఉంది. కొన్ని స్థానాల్లో ఎవరికి వారే అభ్యర్థులను కూడా ప్రకటించుకోవడంతో సీట్ల పంపకంలో ఏకాభిప్రాయం లేదన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్రలో 48 లోక్‌సభ స్థానాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని 80స్థానాలు తర్వాత రెండో అతిపెద్దరాష్ట్రంగా నిలుస్తోంది. ఐదు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి.



# మీ వల్లే ఎన్నో ప్రాణాలు నిలిచాయి

## నౌకలోని భారత సిబ్బందికి బైడెన్ ప్రశంసలు

**వాషింగ్టన్, మార్చి 27:** నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం విదితమే. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. సహాయక సిబ్బంది, నౌకలో ఉన్న భారత సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు. 'షిప్ తమ నియంత్రణ కోల్పోయిందని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించి, మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీని అప్రమత్తం చేశారు. దాంతో స్థానిక అధికారులు వంతెనపై రాకపోకలను ఆపివేయగలిగారు. వారి అప్రమత్తత ఎన్నో ప్రాణాలను కాపాడింది' అని బైడెన్ వెల్లడించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో అన్ని వనరులను అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వం వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అమెరికాలో బాల్టిమోర్‌లో ఈ భారీ ప్రమాదం జరిగింది. సింగపూర్ జెండాతో 'డాలీ' అనే నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ నౌకను మెర్స్క్ షిప్పింగ్ కంపెనీ అద్దెకు తీసుకుంది. నౌకలోని మొత్తం 22 మంది సిబ్బంది భారతీయులేనని కంపెనీ వెల్లడించింది. వారెవరికీ గాయాలు కాలేదని తెలిపింది. ఈ ఘటనపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో స్పందించింది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన భారతీయ పౌరుల సహాయార్థం ప్రత్యేక హాట్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

### మహిళా ప్రయాణికురాలిపై

# కండక్టర్ దాడి

## మెట్రో బస్సులో దారుణం

**బెంగళూరు, మార్చి 27:** టిక్కెట్ విషయంలో ప్రయాణికురాలితో వాగ్వివాదం తర్వాత సహనం నశించి ఆమెపై దాడికి తెగబడిన బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎంటిసి) కండక్టర్ హోనప్ప నాగప్ప అగసర్ (35)ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని విధుల నుంచి తొలగించిన బిఎంటిసి ఘటనపై విచారణకు ఆదేశించింది. టిక్కెట్ విషయంలో మహిళా ప్రయాణికురాలు తంజుల (24)తో కండక్టర్ హోనప్పకు వాగ్వివాదం జరిగింది. బస్ టిక్కెట్ విషయంలో ఇద్దరూ గొడవపడుతున్న విడియోను బిఎంటిసి సోషల్ మీడియాలో షేర్ చేసింది. గొడవ కాస్తా ముదరడంతో ప్రయాణికురాలు తొలుత కండక్టర్ చెంపపై కొట్టింది. దీంతో రెచ్చిపోయిన కండక్టర్ ఆమెపైకి ఒక్కసారిగా దూకి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో ఆమె కిందపడిపోయింది. తోటి ప్రయాణికులు వారిస్తున్నా వినిపించుకోకుండా కండక్టర్ ఆమెపై దాడి చేస్తూనే ఉన్నాడు. ఈ ఘటన తర్వాత బాధిత ప్రయాణికురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిక్కెట్ ఇవ్వాలని పలుమార్లు కోరినా అతడు టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంలో కండక్టర్ తప్పిదం కనిపిస్తోందని బిఎంటిసి సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వివాదం ఎలా ప్రారంభమైనప్పటికీ అతడు సహనం కోల్పోయి దాడిచేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన తర్వాత అధికారులు హోనప్పను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌లో ఉన్న కాలంలో వేతనంలో సగం కోల్పోనున్నాడు. అలాగే విచారణ అనంతరం అతడిపై చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

# ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు




**పాట్నా, మార్చి 27:** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కోలాహలం నెలకొంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఏడు దశల్లో జరగనుంది. మొదటి దశలో 17రాష్ట్రాలు, నాలుగ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి దశ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. బీహార్‌లో మాత్రం గురువారం ముగుస్తుంది. తమిళనాడులోని మొత్తం 39 పార్లమెంట్ నియోజక వర్గాల్లో మొదటి దశలోనే పోలింగ్ జరగనుంది రాజస్థాన్‌లో 12 సాట్లు, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, ఉత్తరాఖండ్‌లో 5, అసోంలో 5, లోక్‌సభ స్థానాల్లో ఈ రోజులో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లో మూడు, అరుణాచల్ ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయలో 2, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండ మాన్ నికోబార్ దీవులు, జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలలో ఒక్కోస్థానానికి తొలి దశలో పోలింగ్ జరగనుంది. బీహార్‌లో మాత్రం నామినేషన్లను రేపటి వరకు స్వీకరిస్తారు. బీహార్ మినహా మిగిలిన ప్రాంతాల్లో రేపు నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 30 చివరితేదీ. ఏప్రిల్ 19న 102 స్థానాల్లో పోలింగ్ జరగనుంది. మొదటి దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో ఎన్డీయే, ఇండియా కూటమిలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బిజెపి అగ్రనేతలు ప్రధాని మోడీ, అమిత్‌షా, నడ్డాతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు ఎన్డీయే తరఫున పోటీచేస్తున్న అభ్యర్థుల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ ఇండియా కూటమి తరఫున ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఈ 102 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం మరింత హీటెక్కనుంది.

# కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా వ్యాఖ్యలకు భారత్ తీవ్ర అభ్యంతరం

**న్యూఢిల్లీ, మార్చి 27:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాంశంగా మారుతోంది. మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా, తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని యుఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు.

దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. 'దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు' అని అగ్రరాజ్యానికి విదేశాంగ శాఖ స్పష్టంగా చెప్పింది.

కేజ్రీవాల్ అరెస్టుపై ఇ-మెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై ఢిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు' అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్ ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.

# స్వామి స్మరణానంద కన్నుమూత



**న్యూఢిల్లీ, మార్చి 27:** రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు స్వామి స్మరణానంద మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. 2017లో రామకృష్ణ మిషన్‌కు 16వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఇన్ఫెక్షన్ కారణంగా జనవరి 29న రామకృష్ణ మిషన్ సేవా ప్రతిష్టాన్‌లో చేరారు. తర్వాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలైంది. ఆ తర్వాత మార్చి 3వ వెంటిలేటర్‌పై ఉంచారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఆయన మార్చి 26 రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' (ఆర్‌ఎస్‌ఎస్) సంతాపం వ్యక్తం చేసింది. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సర్కార్యవాదత్తాత్రేయ హోసబాలే ఆయనకు నివాళులర్పించారు. ముక్తాత్మ స్వామీజీ స్ఫూర్తిదాయకమైన స్మృతికి సవినయంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. 'రామకృష్ణ మఠం మిషన్ అధ్యక్షుడు శ్రీమత్ స్వామి స్మరణానంత జీ మహారాజ్ బ్రహ్మలోకాన్ని పొందారనే వార్త విన్న తర్వాత అసంఖ్యాకమైన రామకృష్ణ మఠం భక్తులు, శ్రీరామకృష్ణ, స్వామి వివేకా నంద అసంఖ్యాకమైన అనుచరులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. శ్రీమత్ సంఘగురు, సేవ, ఆధ్యాత్మికతకు తన ఆదర్శప్రాయమైన అంకితభావంతో, రామకృష్ణ మిషన్ మఠానికి స్ఫూర్తిదాయకమైన సంప్రదాయంలో అద్భుతమైన నాయకత్వం అందించారని మోహన్ భగవత్ కొనియాడారు.

**ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ సంతాపం**

**ప్రధాని మోడీ సంతాపం..**

శ్రీమత్ స్వామి స్మరణానంత మృతి పట్ల ప్రధాని నరేంద్రమోడీ సంతాపం తెలిపారు. ఆయన లెక్కలేనన్ని హృదయాలు, మనస్సులపై చెరగని ముద్ర వేశారు' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ 'ఎక్స్' ద్వారా పోస్ట్‌లో ప్రధాని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఆయనతో నాకు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, 2020లో బేలూర్ మఠాన్ని సందర్శించినప్పుడు అతనితో సంభాషించినట్లు ప్రధాని పేర్కొన్నారు. కొన్ని వారాల క్రితం కోల్‌కతాలోని ఆసుపత్రికి కూడా వెళ్లిన ప్రధాని అతని ఆరోగ్యం గురించి ఆరా తీశారు.

# లోక్‌సభలో ఎక్కువ ప్రశ్నలు వేసిన ఎంపీలు వీరే



**న్యూఢిల్లీ, మార్చి 27:** 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏర్పడిన 17వ లోక్‌సభ పదవీకాలం జూన్ 16, 2024తో ముగియనుంది. ఆ తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల తేదీలను కూడా రిలీజ్ చేసింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడించనుంది. దీంతో ఇప్పటికే అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. ఇక 17వ లోక్‌సభ 2019, 24 వరకు అయిదేళ్ల పదవీకాలంలో కొనసాగిన విషయం తెలిసిందే. కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ ఈ అయిదేళ్లలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో 17వ లోక్‌సభకు సంబంధించిన ఆసక్తికర సమాచారాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా వెల్లడించింది. ఈ అయిదేళ్ల పదవీకాలంలో దిగువసభ మొత్తం 15 సమావేశాలను నిర్వహించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఏడాదికి 55 రోజులు ఈ సమావేశాలు జరిగినట్లు పేర్కొంది. ఈ అయిదేళ్లలో మొత్తం 505 మంది ఎంపిలు సుమారుగా 92,271 ప్రశ్నలు సంధించారు. ఒక్కో సభ్యుడు సగటున 315 ప్రశ్నలు సంధించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఇక ఈ అయిదేళ్లలో లోక్‌సభలో అధిక ప్రశ్నలు వేసిన ఎంపిల్లో బిజెపి నేతల్లో అగ్రస్థానంలో ఉన్నారు.

లోక్‌సభలో అత్యధిక ప్రశ్నలు అడిగిన టాప్ 10 పార్లమెంటేరియన్లు: సుకాంత మజుందార్ బిజెపి, బాలూర్‌ఘాట్ నియోజకవర్గం, 596 ప్రశ్నలు. సుధీర్‌గుప్తా బిజెపి, మందసౌర్ నియోజకవర్గం, 586 ప్రశ్నలు. బిద్యుత్ బరన్ మహతో బిజెపి, జంషెడ్‌పూర్ నియోజకవర్గం 580 ప్రశ్నలు. శ్రీరంగ్ అప్ప బర్నే, శివసేన, మావల్ నియోజకవర్గం, 576 ప్రశ్నలు. సుప్రియా సూలే నేషనల్ కాంగ్రెస్ పార్టీ, బారామతి నియోజకవర్గం, 577 ప్రశ్నలు. అమోల్‌రాంసింగ్ కోలేహ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, షిరూర్ నియోజకవర్గం, 570 ప్రశ్నలు. సుభాష్ రాంరావ్ భామ్రే బిజెపి, ధూలే నియోజకవర్గం, 556 ప్రశ్నలు. కుల్దీప్‌రాయ్‌శర్మ కాంగ్రెస్ పార్టీ, అండమాన్, నికోబార్ దీవుల నియోజకవర్గం 555 ప్రశ్నలు. సంజయ్ సదాశివరావు మాండ్లిక్ శివసేన, కొల్హాపూర్ నియోజకవర్గం, 553 ప్రశ్నలు. గజానన్ చంద్రకాంత్ కీర్తికర్ శివసేన, ముంబై నార్త్ వెస్ట్ నియోజకవర్గం 531 ప్రశ్నలు.

# ఎన్ఐఎ డైరెక్టర్ జనరల్‌గా సదానంద్ దాటే!



**న్యూఢిల్లీ, మార్చి 27:** నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఎజెన్సీ డైరెక్టర్ జనరల్‌గా సదానంద్ వసంత్ దాటేను కేంద్రం నియమించింది. ఆయన మహారాష్ట్ర కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఇండియాన్ పోలీస్ సర్వీస్ అధికారి. ఆయన ప్రస్తుతం మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ఐఎ డైరెక్టర్‌గా దినకర్ కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. ఈ క్రమంలో ఆయన స్థానంలో సదానంద్ వసంత్‌ను నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 2026 డిసెంబర్ 31 వరకు పదవిలో కొనసాగనున్నారు. అదే సమయంలో రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రాజీవ్‌కుమార్ శర్మను బ్యూరో ఆఫ్ డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. ఆయన 2026 జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. మహారాష్ట్ర కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ పోలీస్ సర్వీస్ అధికారి గత రెండు సంవత్సరాలుగా మహారాష్ట్ర చీఫ్‌గా పనిచేస్తున్నారు. ఐఎస్ఐతో సంబంధాలున్న పలువురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. గతంలో ముబయి క్రైమ్ బ్రాంచ్ చీఫ్‌గా పనిచేసిన సమయంలో రవిపూజారి గ్యాంగ్ నిర్మూలనలో కీలకపాత్ర పోషించారు. ఆయన సాధరణ జీవితం గడిపేందుకు ఇష్టపడుతుంటారు.


ఈయన సెంట్రల్ బ్యూరోఆఫ్ ఇన్వెస్టిగేషన్‌లో డీఐజీగా, సెంట్రల్ ఐజీగా కూడా పని చేశారు. ముంబయికి సమీపంలో ఈర్ భయందర్, వసాయి-విరార్ నగరాల్లో పోలీసు కమిషనర్‌గా సేవలందించారు. 26/ ముంబయి ఉగ్రదాడి సమయంలో అసమాన తెగువ ప్రదర్శించారు. పోలీసు సేవాపతకం దక్కింది. 26/11 దాడి తన కెరీర్‌లో సవాలుతో కూడుకున్నదని .. తాను ఉత్తమంగా చేయడానికి ప్రయత్నిస్తానన్నారు.

# మహువా ప్రత్యర్థి రాజమాతకు మోడీ ఫోన్



**కోల్‌కతా, మార్చి 27:** పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అమృతారాయ్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి మాట్లాడారు. అవినీతి నిర్మూలన అంశం వారి మధ్య చర్చకు వచ్చింది. బెంగాల్‌లో పేద ప్రజల నుంచి దోచుకున్న సొమ్ము, దర్యాప్తు సంస్థలు అటాచ్‌చేసిన ఆస్తుల్ని తిరిగి ఆ పేదలకే దక్కేలా కృషి చేస్తున్నామని ఆమెకు ప్రధాని వివరించారు. దేశంలో అవినీతిని రూపుమాపేందుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు మార్పును ఎంచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌పై భారతీయ జనతా పార్టీ గట్టిగా దృష్టిపెట్టింది. 42 స్థానాలున్న ఈ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచేందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే టిఎంసి కీలక నేత మహువా మొయిత్రాకు పోటీగా స్థానిక రాజమాతను నిలబెట్టింది. దీంతో కృష్ణానగర్ పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికంగా ఈ రాజకుటుంబానికి ఉన్న ప్రాబల్యంతో విజయం సాధించాలని కాషాయ పార్టీ ఆశిస్తోంది. కృష్ణానగర్ స్థానంలో 2009 నుంచి టిఎంసినే విజయం సాధిస్తోంది. 2019లో ఆ స్థానం నుంచి మహువా మొయిత్రా, బిజెపి అభ్యర్థిపై 60వేలకుపైగా మెజార్టీతో గెలుపొందారు. ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారంటూ ఆరోపణలు రావడంతో గతేడాది ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరించిన విషయం విదితమే.

# కేరళ సిఎం కుమార్తెపై ఇడి కేసునమోదు



**న్యూఢిల్లీ, మార్చి 27:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కుమార్తె వీణా విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులు నమోదుచేసారు. వీణా ఆమెకున్న ఐటి కంపెనీపై కేసులునమోదయ్యాయి. ఒక గనుల కంపెనీ వీణాకంపెనీకి అక్రమ చెల్లింపులు జరిపిందని ఈడీ ఆరోపించింది. తీవ్రస్థాయి నేరనిరోధక విభాగం అధికారులు చేసిన ఫిర్యాదుమేరకు ఇడి కేసులు నమోదుచేసింది. కోచి కేంద్రంగా ఉన్న కోచిన్ మినరల్స్ అండ్ రూటైల్‌లిమిటెడ్‌కంపెనీ 1.72 కోట్లరూపాయలు ఎగ్జాలాజిక్ సొల్యూషన్స్ అనే వీణా విజయన్ కంపెనీకి చెల్లింపులు చేసింది. 2017నుంచి 2018 సంవత్సరాల మధ్య ఎలాంటి సేవలందించకుండానే ఆమెకు చెల్లింపులు జరిపారు. సిఎంఆర్ఎల్‌కంపెనీ ఎక్సాలాజిక్ కంపెనీకి నెలవారీ చెల్లింపులు చేసినట్లు ఇడి గుర్తించింది. కేవలం ముఖ్యమంత్రిగా విజయన్‌కుమార్తె కావడం వల్లనే ఆమెకు చెల్లింపులుచేసినట్లు ఇడి అభియోగాలు నమోదుచేసింది. దీనిపై ఎక్సాలాజిక్ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. తీవ్రస్థాయి నేరదర్యాప్తు విభాగంపై ఆమె ఆరోపణలుచేసారు. అయితే గతనెలలోనే కోర్టు ఆమె పిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. గతజనవరిలో ముఖ్యమంత్రి విజయన్ కేరళ అసెంబ్లీలో మాట్లాడుతూ తనభార్య రిటైర్మెంట్‌నిధులను వినియోగించి కుమార్తె కంపెనీ ప్రారంభించిందని ఆరోపణలు అవాస్తవమని, తనపైనా తన కుటుంబంపైనా వచ్చిన ఆరోపణలు అర్థరహితమని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

## యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసింది: ఖర్గే

**న్యూఢిల్లీ, మార్చి 27:** దేశంలో నిరుద్యోగ సమస్య రానురాను పెరగడంతో కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డాయి. యువత భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సహా పలువురు విపక్ష నేతలు మండిపడ్డారు భారత్‌లో నిరుద్యోగుల్లో 83శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ రూపొందించిన'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' పై స్పందించారు. నిరుద్యోగం వంటి అన్ని సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదని మోడీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుడు చెబుతూ తమ ప్రియ నాయకుడ్ని రక్షిస్తుందని విమర్శించారు. 2012తో పోల్చితే మోడీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగిందన్నారు.

28-3pg6exHMNWJQE.qxd:28-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



# బేరింగ్ మరమ్మత్తులకు గురైన గామన్ వంతెన మధ్య పిల్లర్

## - కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 27, ప్రభాతవార్త :** సాంకేతిక నిపుణులతో కలిసి గామన్ వంతెనపై క్షేత్రస్థాయిలో బుధవారం సాయంత్రం పరిశీలించడం, సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత వివరాలు తెలియజేస్తూ, గామన్ వంతెనకి సంబంధించిన 57-58 స్పాన్ వద్ద పిల్లర్‌కు చెందిన బేరింగ్స్ దెబ్బతిన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కువ స్థాయిలో కుదుపులు (వైబ్రేషన్స్) వస్తున్నట్లు వంతెన నిర్వహణ చేపట్టి ఏజన్సీ, ఆర్‌జిబిఎల్ సాంకేతిక నిపుణులు బేరింగ్ మరమ్మత్తులకు సంబంధించిన పనులు చేపట్టాలని నివేదిక అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వంతెన మార్గంలో ప్రయాణించే వాహనాలు, వాటి బరువు తదితర సాంకేతిక పరమైన అంశాలను పరిగణలోకి తీసుకోవడం ద్వారా ఈ రకమైన బేరింగ్ ఏర్పాటు చేయ్యాలో అంచనా వేయాలి్స ఉంటుందని తెలిపారు. ఆ మేరకు సంబంధిత అవసరమైనా బేరింగ్ నమూనా అంచనా వేసినట్లు తెలిపారు. ఆ బేరింగ్ తయారు చేసి సంస్థను కూడా "పూనే" "భూపాల్ "లలో గుర్తించడం జరిగిందన్నారు. ఆ మేరకు బేరింగ్ తయారు చేసేందుకు ఆర్డ్డర్స్ కూడా వెయ్యడం జరిగిందన్నారు. వాటి తయారు చెయ్యడానికి 10రోజులు ఏర్పాటు చేసేందుకు 4 లేదా 5 రోజుల వ్యవధి పడుతుందని ఇంజనీర్స్ వెల్లడించారని తెలిపారు. కనీసం రెండు వారాలు పడుతుందని పేర్కొనడం జరిగిందని, ఇంకా సాధ్యమైనంత తక్కువ సమయంలో పనులు పూర్తి చేసేందుకు, అవసరమైన పక్షంలో విమానం ద్వారా ఇక్కడికి బేరింగ్ తీసుకుని రావడం కోసం కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అక్కడికి ఇంజనీర్లను పంపడం జరిగిందని మాధవీలత తెలియజేశారు. రాజమండ్రి నుంచి కొవ్వూరు వచ్చే గామన్-వంతెన మార్గంలో ఒకవైపు మాత్రమే ట్రాఫిక్ మళ్లింపు చేయనున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్య రాకుండా పోలీస్, రవాణా, టోల్‌ప్లాజా ఏజన్సీ, రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గామన్ వంతెన నిర్వహణ సామర్థ్యంపై తనిఖీలు నిర్వహించి, నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. అనంతరం రోడ్ కం రైల్ వంతెన పనులపై సమీక్ష నిర్వహించారు.

కలెక్టర్ వెంట రాజమండ్రి గోదావరి బ్రిడ్జ లిమిటెడ్ ( ఆర్‌జీబిఎల్ ) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏహెచ్ ఖురేషి, నేషనల్ హైవే ఈఈ సురేంద్రబాబు, ఈఈ ఆర్‌డిసి - ఏ శ్రీకాంత్, కన్సల్టెంట్ సీనియర్ బ్రిడ్జి తనిఖీ నిపుణులు జేవిఆర్ రెడ్డి, మురళీధర్, ఆర్‌జిబిఎల్ సీనియర్ ఇంజనీర్ ఆశీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పురాతన తాళపత్ర సంపద పరిరక్షణ సంతోషకరం

## - రాతప్రతులను భవిష్యత్ తరాలకు అందించాలి
## - వేదవిశ్వవిద్యాలయంలో సుప్రీంకోర్టు సిజె జస్టిస్‌చంద్రచూడ్



**.తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన తాళపత్ర సంపదను సంరక్షించడం చాలా ఆనందం కలిగించిందని, తాళపత్రాల గ్రంధాల సంరక్షణ, పరిశోధన, ప్రచురణ ఫలితాలు విశ్వవ్యాప్తంగా మానవులందరి శ్రేయస్సుకు దోహదపడాలని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ డివై చంద్రచూడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న పురాతన న్యాయ శాస్త్ర గ్రంధాల గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఆ కాలంలో ఉన్న నాగరికతలో న్యాయం ఎలా ఉండేది, న్యాయ విద్యను ఎలా అభ్యసించే వారు, పురాతన న్యాయశాస్త్రం లక్ష్యం మొదలైన విషయాలు ఆచార్యులు వివరించడం జరిగిందన్నారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో టిటిడి, వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంరక్షిస్తూ డిజిటలైజేషన్ చేస్తున్న తాళపత్రాలను బుధవారం మధ్యాహ్నం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ చంద్రచూడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేలసంవత్సరాల క్రితమే మహర్షులు, రుషులు, పెద్దలు ఎంతో విజ్ఞానాన్ని ,శాస్త్ర సాంకేతిక అంశాలను నిక్షిప్త పరచిన రాత ప్రతులను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. అత్యంత పురాతనమైన తాళపత్ర గ్రంధాలు ఇక్కడ అద్భుతంగా రక్షించబడుతున్నాయన్నారు. తాళపత్ర గ్రంధాల రక్షణ దేశవ్యాప్తంగా చేయాలన్నారు. ఈ తాళపత్ర గ్రంధాల పరిశోధన ఫలితాలు మరింతమందికి చేరువకావాలన్నారు. అంతకుముందు వేదవిశ్వవిద్యాలయం సంరక్షించబడుతున్న వేద,వేదాంగ,ఆగమ,పురాణ, ఇతిహాస ,న్యాయ, దర్శనాలకు సంబంధించిన తాళపత్రాల సంరక్షణ,డిజిటలైషన్ ప్రక్రియను, వాటి ప్రచురణను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకావాస్తిలోపట్టుబడ్డ వైఎస్సార్సీ తాయిలాలపై సమగ్ర విచారణ జరపాలి:

## - ఎన్నికల ప్రధానాధికారికి వర్ల రామయ్య వినతి



**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల వైసిపి నేతలు ప్రలోభ పెడుతున్నారని భారీ ఎత్తున తాయిలాలిచ్చి ఓట్లను కొనాలని చూస్తున్నారని టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. సహజ వనరులు, కల్తీమద్యం నుంచి అక్రమంగా సంపాదంచిన సొమ్మును ఎన్నికల్లో వాడుకోవాలనిచూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గోదాములో దొరికిన మెటీరియల్‌ను సీజ్ చేయటంతోపాటు మిగిలిన మరో గోదాములను కూడా ఓపెన్ చేసి వాటిపై సమగ్ర విచారణ జరపాలని ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి వర్ల రామయ్య, బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, టిడిపి అధికార ప్రతినిధి షేక్ రఫీ, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్ సంయుక్తంగా ఫిర్యాదు చేశారు.. అనంతరం మీడియా వర్ల రామయ్యమాట్లాడారు.. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, అడ్మినిస్ట్రేషన్ మొత్తం ఎన్నికల కమిషన్ చేతిలోకి వెళ్లాలని అన్నారు. కానీ రాష్ట్రంలో ఆ పరిస్థితులు ఉన్నాయా? అని మాకు అనుమానం కలుగుతోందని అన్నారు.. భారీఎత్తున తాయిలాలు ఇచ్చి ఓట్లను కొనాలని అధికార పార్టీ చూస్తోందన్నారు. మంగళవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పాత ఎయిర్‌పోర్టు రోడ్డులోని మూడు గోదాములకు భారీఎత్తున తాయిలాలు చేరాయని అన్నారు.. వాటిని తెలుగుదేశం కార్యకర్తలు పట్టుకున్నారని అన్నారు. మధ్యాహ్నం 2గంటలకు సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుచేశారని ఆయనతెలిపారు.. ఓటర్లను ప్రలోభపెట్టి సామాగ్రిని గోదాములో పెడుతున్నారని ఎన్నికల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు, మరలా సాయంత్రం 4 గంటలకు సి-విజల్ యాప్ ద్వారా రెండు సార్లు ఫిర్యాదు చేశారని అన్నారు. అయితే ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదన్నారు. ఎప్పటిటో ఒక తహశీలానదర్ వచ్చి ఇది పెద్ద కేసు అని చెప్పి భయపడి వెళ్లిపోయారన్నారు.. మరో రెండు గోదాముల్లో రూ.500 కట్టలు ఉన్నాయని అక్కడి వర్కర్లు చెబుతున్నారని, రాత్రి 12.30 గంటలకు ఎన్నికల ప్రధానాధికారికి మెయిన్ ద్వారా తాను ఫిర్యాదు చేశానని, ఎవరిని అయినా పంపించండని కోరినాఎవరూ కూడ అక్కడకు రాలేదన్నారు ఏం చేయాలో తెలియకకేంద్ర ఎన్నికల కమిషనర్‌కుమా రాజ్యసభ సభ్యుడు ఫిర్యాదు చేశారన్నారు. నాయకులు అందరం కలిసి చిత్తూరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఇది నాబాధ్యత కాదనే విధంగా కలెక్టర్ బదులిచ్చారన్నారు. ఈ రకంగా అధికారులు వ్యవహారిస్తే న్యాయం ఎలా జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాధి కారులందరూ ఎన్నికల కమిషన్ ఆధీనంలో ఉండాలని, కానీ కొంతమంది అధికారులు జగన్‌రరెడ్డి, చెవిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి వంటి వారి కంట్రోల్‌లో ఉంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి, వైసిపి నాయకుల అక్రమ సంపదతో మూడో గోదాములో నిండి ఉందని మా అనుమానమని, ఆ గోదామును తెరవాలని ఈసిని కోరామని చెప్పారు. రాష్ట్రాన్ని తమరి కంట్రోల్‌లో తీసుకోవాలని సిఇఒకు విజ్ఞప్తిచేశామన్నారు.. కేవలం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మానరతమే మేం సమాధానం చెప్పాలి... మేం ఎవరిప్రలోభాలకు లోనుకావటం లేదు. మూడో గోదాములోనినాన్ పర్మిటెడ్ మెటీరియల్ మొత్తాన్ని సీజ్ చేస్తామని సిఇఒ హామీనిచ్చారని వర్ల రామయ్యతెలిపారు.

# నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా హుబ్లీకి ప్రత్యేక రైలు..

**గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త** ప్రయాణికుల సౌకర్యార్థం నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా పశ్చిమ బెంగాల్‌లోని శాంత్రగచ్చి నుంచి హుబ్లీకు ప్రత్యేక రైలు సర్వీసును నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. శాంత్రగచ్చి నుంచి బుధవారం సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి హుబ్లీకు బయల్దేరే నెంబర్ 08840 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఖరగ్ పూర్, టాటానగర్, చక్రధర్‌పూర్, రూర్ కేలల మీదుగా గురువారం తెల్లవారుజామున జర్సుగూడా 01:48/50, బిలాస్‌పూర్ 04:55/5:05, రాయపూర్06:35/40, గొండియా ఉదయం 9:18/20, బల్హార్షా మధ్య 1:15/20, మంచిర్యాల 2:34/36, ఖాజీపేట 3:58/4:00, సికింద్రాబాద్ సాయంత్రం 6:00/10, వికారాబాద్ 06:58/7:00, రాయచూరు అర్థరాత్రి 12:28/30, గుంతకల్లు తెల్లవారుజామున 02:40/50, బళ్ళారి 3:55/4:00, తోరణగల్లు 4:30/32, హోస్పేట 05:05/10, కొప్పళ్ల 05:40/42, గదగ్ 6:28/30, అసెంబ్లీకు శుక్రవారం ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి శాంత్రగచ్చి వెళ్లే నెంబర్08841 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30న శనివారం ఉదయం 10:30 గంటలకు బయల్దేరి, గదగ్ 11:50/52, కొప్పళ్ల 12:43/45, హోస్పేట్ మధ్యాహ్నం 1:20/25, తోరణగల్లు 01:58/02:00, బళ్లారి 03:00/05, గుంతకల్లు సాయంత్రం 04:00/10, రాయచూరు 05:48/50, వికారాబాద్ రాత్రి 09:30/32, సికింద్రాబాద్ 11:25/35, ఖాజీపేట తెల్లవారుజామున 01:28/30, మంచిర్యాల 02:48/50, బల్హార్షా 05:35/40, గొండియా ఉదయం 9:46/48, రాయపూర్ మధ్యాహ్నం 02:00/05, బిలాస్‌పూర్ 03:50/4:00, జర్సుగూడ రాత్రి 08:08/10, రూర్ కెలా 09:27/35, చక్రధర్‌పూర్ 11:05/07, టాటానగర్ అర్థరాత్రి 12:05/10, ఖరగ్‌పూర్ 02:20/25, శాంత్రగచ్చికు సోమవారం తెల్లవారుజామున 04:20 గంటలకు చేరుకుంటుంది.

# ఇంద్రకీలాద్రి హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 78లక్షలు



కానుకలు లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, మార్చి 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు కానుకలుగా హుండీల ద్వారా గత 25 రోజుల్లో రు.3కోట్ల 78లక్షల 72 వేల 537ల నగదును సమర్పించుకున్నట్లు ఆలయ ఇఒ కెఎస్ రామారావు బుధవారం తెలిపారు. బుధవారం జరిగిన హుండీ లెక్కిం పులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులు 900 గ్రాములు బంగారం, 7కెజిల 820 గ్రాముల వెండి, 3633 అమెరికా డాలర్లు, 100 ఒమన్ రియాల్స్, 20 యుకె పౌండ్లు, 30 ఆస్ట్రేలియా డాలర్లు, 135 యూరోలు, 138 సింగపూర్ డాలర్లు, 30 యుఎఇ దిర్హామ్స్, 25 కువైట్ దినార్, 104 ఖతార్ రియాల్స్, 60 ఇండోనేషియన్ రూపాయలు కానుకలుగా సమర్పించుకున్నట్లు ఇఒ తెలిపారు.

కార్యక్రమంలో ఒన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, దేవస్థానం, ఎండోమెంట్ శాఖాధికారులు సిబ్బంది , భవానీ సేవాదారులుపాల్గొన్నారు.

# పెద్దరాముడిపాలెంలో దారుణ హత్య

**కావలి రూరల్,(నెల్లూరు)మార్చి 27 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ పెద్దరాముడిపాళెంకు చెందిన కాటంగారి చిన్న గోపాల్(28)ను దారుణంగా హత్య చేసి శవాన్ని కాల్చి పూడ్చిపెట్టిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. పెద్దరాముడుపాళెంకు చెందిన కాటంగారి చిన్న గోపాల్‌కు భార్య మీనా, ఒక అమ్మాయి, ఒక అబ్బాయి వున్నారు. భార్య గర్భవతి. చిన్న గోపాల్ మంగుళూరులో సముద్ర వేటకు వెళ్లే వాడు. నెల రోజుల క్రితం చిన్న గోపాల్ మంగళూరు నుండి ఇంటికి వచ్చాడు. ఈ నెల 19వ తేది చిన్న గోపాల్, అదే గ్రామానికి చెందిన బుచ్చంగారి ఎజ్రా కలిసి వెళ్లారు. అప్పటి నుండి చిన్న గోపాల్ ఇంటికి రాకపోవడంతో మృతుడు కుటుంబ సభ్యులు మంగుళూరుకు సముద్ర వేటకు వెళ్లి వుంటాడని అనుకున్నారు. ఈ నేపధ్యంలో ఈ నెల 24వ తేది సాయంత్రం బుచ్చంగారి ఎజ్రా ఇంటి పక్కన ఒక వ్యక్తిని కాల్చి దూరంగా పూడ్చి వేసి వుండటం, పైకి గుడ్డ కనిపిస్తే వుండటాన్ని గ్రామస్తులు గమనించారు. అక్కడ నుండి సుమారు అరకిలోమీటరు దూరంలో కోడూరు లక్ష్మయ్య వరి కోసిన పొలంలో ఒక కాలు గిరక వరకు పాక్షికంగా కాలి వుండటాన్ని గమనించారు. ఈ విషయాలు తెలుసుకున్న చిన్న గోపాల్ తల్లి గోవిందమ్మ, వారి పెద్దకుమారుడు పెద్దగోపాల్‌లు వెళ్లి పరిశీలించారు. ఆ మృతదేహం చిన్న గోపాల్‌ది అని గుర్తించారు. చిన్న గోపాల్‌ను ఇంటి నుండి బుచ్చంగారి ఎజ్రా ఎక్కడికో తీసుకెళ్లి చంపి కాల్చి పూడ్చి పెట్టినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

చిన్న గోపాల్‌ను హత్య చేసిన ఎజ్రాపై చర్యలు తీసుకోవాలని కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కావలి రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసి కాల్చి వేసి పూడ్చి వేసిన కాటంగారి చిన్న గోపాల్ మృతదేహాన్ని వెలికి తీసి కావలి తహశీల్దార్ నగేష్ సమక్షంలో నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ యం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం పోస్టుమార్టమ్ నిర్వహించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వున్న చిన్న గోపాల్‌ను దారుణంగా హత్య చేయడంతో ఆయన భార్య మీనా చేసిన రోదనలతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తహశీల్దార్ నగేష్, సిఐ శ్రీనివాసరావులు మీనాకు ధైర్యం చెప్పారు.



బుధవారం రాత్రి విజయవాడలో భేటీ అయిన నాదెండ్ల మనోహర్, బిజెపి జాతీయ నాయకులు అరుణ్ సింగ్, సిద్ధార్థ్ నాథ్ సింగ్, అచ్చెన్నాయుడు, పురందేశ్వరి తదితరులు

# 'కూటమి' నేతల సమన్వయ సమావేశం

## - రాజకీయ పరిణామాలపై విస్తృత చర్చ

**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి-జనసేన-బిజెపి ముఖ్య నాయకుల మధ్య సమన్వయ సమావేశం బుధవారం రాత్రి విజయవాడలో జరిగింది.. ఈ భేటీలో జనసేన తరపున పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, బిజెపి నుంచి జాతీయ నాయకులు అరుణ్‌సింగ్, సిద్ధార్థ్ నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో 'కూటమి' కార్యాచరణ, తదితర అంశాలపై మూడు పార్టీలకు చెందిన నేతలు చర్చించినట్టు తెలిసింది.



# ఘనంగా సుదర్శన నారసింహా మహాయజ్ఞ మహోత్సవము

## అశోక్‌గజపతి రాజుకు స్వాగతం పలికిన అధికారులు,అర్చకులు

**విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త** శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామివారి ఆధ్వర్యంలో చతుర్వేద హవన పూర్వక పాంచాహ్నిక పంచకుండాత్మక శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవములు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయం అంతా శోభాయమానంగా ఆలంకరించారు. ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతి రాజుకు ఆలయ అర్చకులు ,అధికారులు స్వాగతం పలికారు. వేకువజాము నుండి ఆలయంలో క్రతువు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళాశాసనము తోప్రారంభించారు. 7 గంటలకు యాగశాల ప్రవేశము (ఉత్సవ మూర్తులు) ఆహ్వానించారు. 7.30 గంటలకు అగ్నిమథనం, ధ్వజారోహణము, హోవనం ప్రారంభిచారు. 8గంటలకు శాంతి పాఠము, పారాయణములు, హోమములు ,మం త్ర జపములు, దివ్య ప్రబంధ సేవాకాలము అరంభము చేశారు. ఉదయం 9.12 గంటలకు పూర్ణాహుతి చేశారు. 12.30 గంటలకు రాజభోగం ఏర్పాటు చేశాకా సాయం త్రం తిరువీధి ఉత్సవం నిర్వహించగా 5.30 గంటలవరకు విశేష హోమాలు నిర్వహించారు.

# అబద్ధాల సిఎం జగన్ - హామీల అమలులో కల్లబొల్లి కబుర్లు

## - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పాల్గొన్న టిడిపి నేతలు

**జగ్గయ్యపేట, మార్చి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అక్రమాలు, దౌర్జన్యాలు, గూండాయిజం పెరగటమే కాకుండా పాలకులు రూ.8,23,600ల లక్షల కోట్లు స్వాహా చేశారని, ఇచ్చిన హామీల్లో 85 హామీలను ఎగగొట్టినందుకు జగన్మోహనరెడ్డి పార్టీని ఓడించాల్సిన అవసరం ఉందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితమైన మనిషి నేడు ఎన్నికలు వచ్చిన సందర్భంగా బస్సుయాత్ర మొదలుపెడుతూ ప్రజల్లోకి వెళ్తున్నానని ఘనంగా చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు వల్లెవేస్తూ ప్రజలు ఏది నిజం, ఏది అబద్ధం అనేది తెలుసుకోలేరన్న అమాయకులుగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుండటం పద్ధతికాదన్నారు. సంక్షేమం అభివృద్ధి పేర్లు చెపుతూ అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపటం గొప్ప విషయంగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కరెంటు రేట్లు తగ్గిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని దాదాపు 9 సార్లు రేట్లు పెంచి రూ.64 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపినందుకు ఓడించాల్సిన అవసరం ఉందా లేదా అని ప్రశ్నించారు. గోముఖ వ్యాఘ్నంలా గోముఖాన్ని అడ్డుపెట్టుకుని వాఘ్నంలా (పులిలా) సంచరిస్తూ ముసుగుతో మళ్ళీ ప్రజల్ని మోసగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. యువతకు 2.30 లక్షల ఉద్యోగాలిస్తామన్న మాట తప్పలేదా, ప్రతి జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఏమి చేశారు, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానన్న మాటలు మరిచారా అంటూ ధ్వజమెత్తారు. కేవలం ఇసుక ద్వారారూ.50 వేలకోట్లు లూటీచేశారని, భవన నిర్మాణరంగ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడిన సంఘటనలను ఎలా మర్చిపోతారన్నారు. 25 లక్షల ఇండ్లు కడతానని హామీ ఇచ్చి ఎన్నికట్బాహో ఇంత వరకు చెప్పలేదని, ధైర్యం ఉంటే శ్వేతపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్‌చేశారు. పోలవరం నిర్వాసితులకు రూ.19 లక్షలు చెల్లిస్తానన్న జగన్ ఎంత మందిరైతులకు ఎన్ని లక్షలు ఇచ్చారో చెప్పాలన్నారు. వాషింగ్‌టన్‌లా రాష్ట్ర రాజధానిని నిర్మిస్తామని నమ్మబలికి రాజధాని అమరావతిని నిర్లక్ష్యంచేసి మూడు రాజధానుల చిచ్చుపెట్టి ఏమి సాధించారని ప్రశ్నించారు. రైతులను, నిరుద్యోగులను, కార్మికులు, కర్షకులను ఇబ్బంది పెడుతూ పది రూపాయలు ఉచితంగా ఇస్తూ 90 రూపాయలు వసూలుచేస్తున్న పరిస్థితుల గురించి ప్రజలు తెలుసుకున్నారన్నారు. తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కాగా సమావేశంలో జిల్లా బిసి మహిళానేత, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, నూజివీడు పార్టీ పరిశీలకుడు గింజుపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి తాళ్ళూరు వెంకటేశ్వర్లు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కారుపాటి డేవిడ్, పార్టీ నాయకులు గుంజా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరమహిళలు జనసేనకు వెన్నుదన్ను

## - మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తాం: పవన్



బుధవారం జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ వీరమహిళల సమావేశంలో మాట్లాడుతున్న పవన్

**అమరావతి, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయంగా వీర మహిళల ఎదుగుదలకు జనసేనపార్టీ ప్రాధాన్యమిస్తుందని పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. వీరమహిళలు పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా నిలిచారని, ప్రజాపోరాటాల్లోనూ ముందు వరుసలో నిలబడ్డారని ఆయనతెలిపారు., పార్టీ కోసం నిలబడిన వీరమహిళలను పార్టీ మర్చిపోదని భరోసానిచ్చారు. బుధవారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వివిధ కమిటీల్లో ఉన్న వీరమహిళలకు నియామకపత్రాలు అందజేశారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతాలు దాటి మహిళా నాయకత్వాన్ని పూర్తిస్థాయిలో బలపర్చేబాధ్యత తీసుకుంటానని చెప్పారు. పార్టీకి, పాలనకు వారధిగా నిలిచేలా వారి సేవలు ఉపయోగించుకుంటామని అన్నారు. ప్రజాక్షేత్రంలో వీరమహిళలు చేసిన పోరాటలు ఎప్పటికీ మరువలేమని, అపజయంలోనూ వెనక్కి తగ్గకుండా గత అయిదేళ్లుగా వీర మహిళలు పార్టీ ఉన్నతి కోనసం కష్టపడిన తీరు గొప్పది అని వ్యాఖ్యానించారు. మీ మద్దతు ఇలాగే కొనసాగించాలని, 'కూటమి' అభ్యర్థుల విజయానికి పూర్తిస్థాయిలో పనిచేయాలని పవన్ సూచించారు.

# ఉగ్రరూపం దాల్చనున్న భానుడు

## వారం రోజుల్లో 45 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణ లో వచ్చే వారం రోజుల్లో భానుడు తన ఉగ్రరూ పం దాల్చనున్నాడు. ఇప్పటికే వేసవి కాలం ఆరంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఈ నేపధ్యంలో రానున్న వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి ఎండలు ముదిరే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకూ నమోదయ్యే వీలుందని స్పష్టం చేసింది. అదేవిధంగా ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలోని నిర్మల్, సిరిసిల్లా, మహబూబ్‌నగర్, ఆదిలా బాద్, జగిత్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, నల్ల గొండ, ఖమ్మం జిల్లాలకు అధికారులు పలు సూచనలు చేశారు.



## ఎంపీ వైవి సుబ్బారెడ్డికి వైసీపీ శ్రేణుల ఘనస్వాగతం



8లో



విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు డా. వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## సీఎం రమేష్‌కు ఘన స్వాగతం పలకండి

మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు



11లో

## ఘనంగా శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవం



అధికసంఖ్యలో భక్తులు, అశోక్ గజపతి రాజుకు ఘనస్వాగతం పలికిన అధికారులు, అర్చకులు



8లో

## కూటమి నాయకులను కలిసిన సీఎం రాజేష్



11లో

## నడి సముద్రంలో యుద్ధ విన్యాసాలు



కొనసాగుతున్న టైగర్ ట్రయాంఫ్-2024

8లో

## ఆర్‌ఓలు బాధ్యతగా వ్యవహరించాలి..

త్వరితగతిన అనుమతులు జారీ చేయాలి -ఎటువంటి ఆరోపణలకు తావివ్వరాదు -జిల్లా ఉన్నతాధికారులు వెల్లడి



8లో

## దేశంలో గవిరెడ్డి కుంపటి..

పైలాపై బాహాటంగా వ్యతిరేకత -అనురాధకు పెరుగుతున్న విజయావకాశాలు -రసవత్తరంగా మాడుగుల రాజకీయాలు

అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఆయిన మాడుగుల నియోజకవర్గం పరిస్థితి ఇపుడు కుక్కలు చింపిన విస్తరిగా కనిపిస్తుంది వర్గపోరు గ్రూపుల గోల కారణంగా దత రెండు ఎన్నికల్లో వైసీపీ ఇక్కడ గెలపొందుతుంది ఈసారి ఈ నియోజకవర్గంపై చంద్రబాబు దృష్టి సారించి గ్రూపులను ఏకం చేశారు. మాడుగుల టిక్కెట్ ఆశిస్తున్న గవిరెడ్డి రామానాయుడు పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్ ల మద్య సఖ్యత కుదరిర్చారు టిక్కెట్ ఎవరికి వచ్చినా కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించుకుంటామని మీడియా ముందు కూడా చెప్పారు. కానీ మళ్లీ సీన్ రివర్స పైలా ప్రసాదరావుకు టిక్కెట్ కేటాయించడంతో గవిరెడ్డి వర్గీయులు ఖంగుతిన్నారు. వారం రోజులుగా దేశం కార్యకర్తలే కాదు మహిళలు కూడా రోడ్డెక్కారు అభ్యర్థి ని మార్చాలని గవిరెడ్డి కే మళ్ళీ టిక్కెట్ కేటాయించాలని గవిరెడ్డికి టిక్కెట్ ఇవ్వకుంటే అసలు ఎవరికి ఓటు వేయకుండా ఇంట్లో మిగతా 8లో

## దక్షిణ నియోజవర్గంలో వైసీపీ నుండి జనసేనలోకి చేరికలు



8లో

## జయహో ఆడారి ఆనంద్‌కుమార్

ఎన్నికల ప్రచారంలో పివి సురేష్, పిల్ల రమాకుమారి



8లో



8లో

## ఉత్తరాంధ్ర ప్రజలను అవహేళన చేస్తే సహించేది లేదు..

రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం -50వ వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కెకె రాజు



8లో

## వైఎస్ఆర్సీపీ పార్టీ గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి : ఎంవివి

18వ వార్డులో 73వ రోజుకు చేరుకున్న తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి పాదయాత్ర



8లో

## రాష్ట్రానికి చంద్రబాబు పవన్‌కళ్యాణ్ నాయకత్వం అవసరం..

ఉమ్మడి పార్టీల దక్షిణ నియోజకవర్గం అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

## నర్సీపట్నంలో పెట్లకు ఎదురుగాలి..



8లో

అభివృద్ధి తక్కువ.. అవినీతి ఎక్కువ కేడర్‌లో కూడా అసంతృప్తి

## తాబేళ్ల రవాణా గుట్టురట్టు



11లో

వెస్ట్ బెంగాల్ టు చెన్నై వయా విశాఖ -విశాఖ రైల్వే స్టేషన్‌లో డిఆర్‌ఐ అధికారుల నిఘా -వన్యప్రాణి రక్షణ చట్టం కింద ఇద్దరిపై కేసు నమోదు -396 ఇండియన్ టెంట్, ఇండియన్ రూఫ్ట్, కిరీటం, తబేళ్లు స్వాధీనం

## ఏపీలో బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులు వీరే

విశాఖ ఉత్తరం అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు, అరకువ్యాలీ ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు



8లో



## భీమిలిలో అవంతి పాలనే ప్రభంజనం

అవంతి గెలుపుకోసం మేమంతా సంసిద్ధం : అశేష జనం



9లో

## ఎంపీ వైవి సుబ్బారెడ్డికి వైసీపీ శ్రేణుల ఘనస్వాగతం

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల నిమిత్తం బుధవారం విశాఖపట్నం చేరుకున్న ఎంపీ వైవి సుబ్బారెడ్డికి నగర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## రాష్ట్రానికి చంద్రబాబు పవన్‌కళ్యాణ్ నాయకత్వం అవసరం..

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

రాష్ట్రానికి చంద్రబాబునాయుడ, పవన్‌కళ్యాణ్ నాయకత్వం అవసరం అని ఉమ్మడి పార్టీల దక్షిణ నియోజకవర్గం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మాన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారుగా వంద మంది పైగా వైసీపీ కార్యకర్తలతో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరగా వారికి వంశీ కండువాలు వేసి పార్టీలోకి సాధారంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా వంశీ మాట్లాడుతూ విజన్ వున్న నాయకుడు చంద్రబాబు అని, సత్తావున్న నాయకుడు పవన్‌కళ్యాణ్ ల అవసరం ఎంపీకి వుంది అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ నియంతృత్వవ దోరణి వల్ల వైసీపీని విడిచిపెట్టాను ప్రజలు కోరుకుంటోంది టీడీపీ జనసేన బిజెపి కూటమిని కోరుకుంటున్నారని అన్నారు. కూటమిని పీఠంపై కూరోచబెట్టడమే మా లక్ష్యం అని ఉద్ఘాటించారు రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కూటమి కి ఓటు వేయాలి ప్రశాంత విశాఖను ల్లకల్లోలం చేసిన వారిని తరిమికొట్టాలి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేని వైసిపీ ఎందుకు అని ప్రశ్నించారు. వైసీపీ నుంచి చాలామంది జనసేనలో చేరారు అని చెప్పారు. విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వైఎస్సార్సీపీ మైలపల్లి సూర్యారావు 29వ వార్డు సీనియర్ నాయకులు పాలికల పెద్ద రాజు 27వ వార్డు సీనియర్ వైఎస్సారసీపీకి నాయకులు పెందుర్తి గిరిబాబు 29వ వార్డు యస్ సి నాయకులు పెద్దాడ తేజ అంగటి సురేష్, మజ్జి అప్పలరావు. సింగంపల్లి ఉమా మహేష్ వంగ కొండబాబు కొనా వీరుబాబు, కాకర రాజేష్ వేమల దిలీప్ మురపాల రవనమ్మ శ్రీనివాస్ పిలకల పెద్దరాజు గుడ్ల ఈశ్వర్ రెడ్డి సూర్య ప్రకాష్, బసనబోయిన మంగరాజు సిహెచ్ ఎల్లాజీ బసనబోయిన సునీత ఎస్ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ పార్టీ గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి : ఎంవివి

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో తన సుదీర్ఘ పాదయాత్ర లో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత కేవలం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి చెందుతుందని మరల ఆయనే సీఎంగా చేద్దామని పార్లమెంటు సభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి ఎంవివి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగనన్న గెలుపుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు సాధ్యమవుతుంది అన్నారు. గత ఐదేళ్లలో పేదల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం అందించిన సేవలే అందుకు నిదర్శనం అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటర్లు అఖండ మెజార్టీతో వైసీపీ ని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## దేశంలో గవిరెడ్డి కుంపటి..

7వ పేజీ తరువాయి..

కూచుంటామంటూ తెలుగు మహిళలు బాహాటంగానే చంద్రబాబుకు అల్టిమేటం జారీ చేశారు. గతంలో పైలా ప్రసాదరావు, బూడి ముత్యాలనాయుడుతో కుమ్మక్కు అయి గవిరెడ్డిని ఓడించారని అటువంటి వైసీపీ కోవర్ట్ కు టిక్కెట్ ఎలా ఇచ్చారని స్థానికున్ని పక్కన పెట్టి స్థానికేతరులకు ఏ విధంగా టిక్కెట్ ఇస్తారంటూ అధిష్టానంపై త్రీవ అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దేవరాపల్లి మండలంలో దేశం కార్యకర్తలు, ఎక్కడా తగ్గడం లేదు పార్టీ నుంచి సస్పెండ్ చేసినా పరవాలేదని గవిరెడ్డికి మాత్రం టిక్కెట్ ఇవ్వాలని గట్టిగానే డిమాండ్ చేస్తుండడం ఈ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి కి అద్దం పడుతుంది. కాగా వైసీపీ నుంచకి ఎమ్మెలే య అభ్యర్థి నిగా బరిలోకి దిగిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనూరాధ కు తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న పరిణామాలు కలిసి వస్తున్నాయనే చెప్పవచ్చు.

## నర్సీపట్నంలో పెట్లకు ఎదురుగాలి..

అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త

నర్సీపట్నంలో అధికార పార్టీకి ఎదురుగాలి వీస్తుంది ఐదేళ్లలో అభివృద్ధి తక్కువ అవినీతి ఎక్కువ అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి పార్టీని నమ్ముకున్న వాళ్లకు కాకుండా ఎక్కువ కమిషన్ ఎవరు ఇస్తే వాళ్లకే ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని స్వపక్షంలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి నర్సీపట్నంలో గత ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి లేకపోవడంతో ప్రజలు ఎన్నో విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. సరైన రోడ్లు నీటి వ్యవస్థ సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయం అధికార పార్టీ నాయకులకు కనిపిస్తున్న దిద్దుబాటు చర్యలు చేపట్టక పోవడం విశేషం. అభివృద్ధి కోసం వచ్చే నిధులలో ఎవరైతే ఎక్కువ కమిషన్ ఇస్తారో వారికే కాంట్రాక్ట్ ఇస్తూ వెళ్లం కడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కమిషన్ ఇవ్వని వారికి కాంట్రాక్ట్ ఇవ్వకుండా ఎన్నో అభివృద్ధి జరుగవలసిన పనులను నిలిపివేసి నర్సీపట్నం అభివృద్ధిని ఐదు సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని ప్రతిపక్షాలు సైతం ఆరోపిస్తున్నాయి అభివృద్ధి కోసం వచ్చే నిధులను తన ఖాతాలో వేసుకుంటూ తాను మాత్రమే అభివృద్ధి చెందాడని అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలు ఎన్నో ఎమ్మెల్యే గణేష్ దృష్టికి తీసుకువెళ్ళినా పరిష్కారం కాలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వస్తారని విమర్శలు మహిళలు నుంచి వినిపిస్తున్నాయి. ప్రధానంగా నర్సీపట్నం రోడ్డు విస్తరణ ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కావడం అధికారులనుసైతం జరుకుపెట్టిన పనులను ఇప్పుడు వైరల్ గా మారి ప్రతిపక్షాలకు ఆయుధంగా మారాయి. ఇక్కడ అభ్యర్థిని మార్చితే కొంత ఉపయోగం ఉండేదని పార్టీ శ్రేణులు కూడా అభిప్రాయపడుతున్నారు. మరోవైపు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుపై సానుభూతి పెరిగింది. దీనికి తోడు జనసేన బీజేపీ మద్దతు ఉండడం తెలుగుదేశం పార్టీ బలీయంగా కనిపిస్తుంది.

## జయహో ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం 60వ వార్డులో వార్డు కార్పొరేటర్ పివి సురేష్, ఆధ్వర్యంలో విశాఖ వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎలమంచిలి నియోజకవర్గ చైర్మన్ పిల్ల రమకుమారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈమేరకు స్థానికంగా ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీహరిపురం రెండు గుళ్ల ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఆనంద్‌కుమార్‌కి రమకుమారి వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు, భారీ గజమాలను వేసి సత్కరించి స్వాగతం పలికారు. జై ఆడారి ఆనంద్‌కుమార్ నినాదాలతో వార్డు పరిధిలో పర్యటించిన ప్రాంతాన్ని మార్మోగిపోయాయి. ఆ గడపకు వెళ్లిన ఆదే ఆదరణ చూపించి వచ్చే ఎన్నికల్లో విజయం మీదే అని దీవించారు. అనంతరం వీరు ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికివెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మీరు ఓటు వేయాలి తెలిపారు మీరే నిర్ణ యించుకోవాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆబ్జర్వర్ పీలా ఉమారాణి క్లస్టర్ ప్రెసిడెంట్ అంగారాపురసాద్ అధ్యక్షులు హరీష్, ఇన్చార్జి జీవీఎల్ నరేష్, కనకమహాలక్ష్మి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మల్ల ధనలత, కొల్లి సూకారెడ్డి, గురగించల కృష్ణ, నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు అర్బుల వైసీపీ కార్యకర్తలు వైసీపీ కుటుంబ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీలో బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులు వీరే

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

బీజేపీ విశాఖ ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.విష్ణుకుమార్ రాజును,అరకువ్యాలీ ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు బీజేపీ ప్రకటించింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బీజేపీ బుధవారం విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ, జనసేన పొత్తులో భాగంగా ఆ పార్టీకి 6 లోక్‌సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఇప్పటికే బీజేపీ ఐదో జాబితాలో ఆరుగురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించారు. తాజాగా పది అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు.

## దక్షిణ నియోజవర్గంలో వైసీపీ నుండి జనసేనలోకి చేరికలు

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విశాఖ దక్షిణనియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో సుమారు 200 ల కుటుంబాలు జనసేనపార్టీలో చేరారు. బుధవారం ఎన్టీఆర్ భవన్లో కూటమిలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ తనకు అవకాశం వచ్చింది కాబట్టి పవన్ కళ్యాణ్ పై అభిమానం, చంద్రబాబు,మోడీపై ఉన్నా నమ్మకంతో జనసేన పార్టీలో చేరారని వారికి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. తను అడిగిన పవన్‌కళ్యాణ్ వద్ద చేరికలు పెడదామని అనుకున్నామని ఆయన విశాఖ వచ్చినప్పుడు వారికి కల్పిస్తామని గురువారం, శుక్రవారం కూడా చేరికలు ఉంటాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఒక్క అవకాశం ఇవ్వమని మాయమాటలు చెప్పి రుషికొండను గుండుగీసి రాష్ట్రాని నాశనం చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికే రాజధాని కట్టలేకపోయారని యువకు ఉద్యోగాలు కూడా రాలేదని, ఈ ప్రభుత్వం పోతేనే రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి వెళ్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డుకోరూ..అక్రమ నిర్మాణాల జోరు

### -జోన్-1, జోన్-2 పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు -ఆమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు -సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు -జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ పట్టించుకోదేం..!

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



మహా విశాఖ నగరంలో అక్రమ, అనధికార, అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఆ భవనాలలో పార్కింగ్ సదుపాయం, సెట్ బ్యాకు లేకపోయినా పట్టించుకునే వారే కరువయ్యారు. విచ్చల విడిగా సాగుతున్న నిర్మాణాలపై స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోక పోవడంతో జీవీఎంసీ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కొన్నిసార్లు అక్రమ నిర్మాణాల వద్దకు వచ్చి తొంగి చూసి తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి వెళ్లిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదని, సామాన్యులు, మధ్యతరగతి ఉద్యోగుల చిన్నచిన్న నిర్మాణాలపై వారు తమ ప్రతాపం చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులు, సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు అందినకాడికి దండుకుని చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముఖ్యంగా జోన్-1, జోన్-2 పరిధిలలో అక్రమ నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అడ్డుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, టిపివో, టీపీఎస్‌లతో పాటుగా సచివాలయ సెక్రెటరీలు కలెక్షన్‌లపైనే దృష్టిసారించారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేగాకుండా అక్రమ నిర్మాణాలకు కొంతమంది రాజకీయ నేతలు అండగా నిలుస్తుండటంతో చర్యలు తీసుకునేందుకు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది జంకుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మధురవాడ, కార్ షెడ్, పిఎంపాలెం, కొమ్మాది, బొట్టవానిపాలెం, స్వతంత్రనగర్, గణేష్ నగర్, సాగర్ నగర్, కాపులుప్పాడ, ఎండాడ, రుషికొండ, బక్కన్నపాలెం, పరదేశిపాలెం ,మరికావలస ప్రాంతాలల్లో కుప్పలు తెప్పలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తోన్నా సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు గానీ టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ చర్యలు తీసుకున్న ధాఖలాలు లేవు. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే దాని ఆధారంగా టౌన్ ప్లానింగ్, సచివాలయ సెక్రెటరీలు అక్కడికి వెళ్లి అందినంత దండుకుని వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తోన్నాయి.

### జోన్-1, జోన్-2 పరిధిలో అక్రమ కట్టడాలకు బ్రేకులేయరూ ..!

కాసులకి అమ్ముడు పోతున్న అవినీతి అధికారులు ఉన్నంత కాలం అక్రమ నిర్మాణాల జోరు సాగుతూనే ఉంటుంది. జోన్-1,జోన్-2 పరిధిలో విపరీతంగా అక్రమ కట్టడాలు పెరిపోతున్నాయి. జోన్-1, జివిఎంసి 4వ వార్డు, కాపులుప్పాడ రెవెన్యూ పరిధి సోమన్నపాలెంలో సుమారు 120 గజాల స్థలంలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. నిర్మాణాలు జరుగుతున్న స్థలంలో కొంత ప్రభుత్వ గెడ్డ వాగు ఉన్నట్టు తెలుస్తుంది. దానికి తోడు కల్వర్టును సైతం ఆక్రమించి కమర్షియల్ కట్టడాలు నిర్మిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడ ఇంత జరుగుతున్న చర్యలు చేపట్టాల్సిన సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ గానీ టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ చూసీచూడనట్టుగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై టిపిఒ మురళిని వివరణ అడిగేందుకు ప్రభాత వార్త పలు మార్లు ప్రయత్నించినప్పటికీ ఆయన స్పందించలేదు. అలాగే జోన్-2 పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవే లేదు. జివిఎంసి 6వ వార్డు కార్ షెడ్ జంక్షన్ వద్ద అందులోనూ నేషనల్ హైవేకి ఆనుకొని ఓ కమర్షియల్ నిర్మాణం చేశారు. పూర్తిగా నిబంధనలను వదిలేసి సర్వీస్ రోడ్డుకు ఆనుకొని రేకులతో భారీగానే కమర్షియల్ నిర్మాణం చేపట్టారు. ఈ వ్యవహారం పూర్తి అవవడానికి అధికారులకు,సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీకి అలాగే కొంత మంది మీడియా పేరిట వసూళ్లు చేసే వాళ్లకు భారీ ఎత్తున ముడుపులు అందినట్టు తెలుస్తుంది. అలాగే 6వ వార్డు, వల్లీ నగర్ జైన్ ప్యారడైజ్ దగ్గర సిమెంట్ గుడౌన్ ఆనుకొని ఓ అక్రమ నిర్మాణం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై ప్రజల నంది పలు ఫిర్యాదులు రావడంతో తూతూ మంత్రంగా నోటీసులు జరీ చేసి చేతులు దులుపుకొన్నారు. కానీ నిర్మాణం మాత్రం ఆపలేకపోయారు. ఆలా చెప్పుకొంటే పోతే జోన్ -2లో లెక్కలేనన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మధురవాడ, స్వతంత్రనగర్‌లో 60 గజాల స్థలంలో ఏకంగా నాలుగు అంతస్థుల నిర్మాణం జరుగుతుంది. అలాగే మధురవాడ బొట్టవానిపాలెంకు వెళ్లే దారిలో కల్వర్టును మూసేసి రోడ్డుగా చూపించుకొని నిర్మాణ పనులు చేస్తున్నారు. జోన్-2లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సదరు టౌన్ ప్లానింగ్ ఎసిపి శాస్త్రిని ప్రభాతవార్త గత 20 రోజులుగా వివరణ అడుగుతున్నా కనీసం స్పందించక పోవడం ఏ తరహా స్థాయిలో అమ్యామ్యాలు అందిఉండవచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదవాడు 40 గజల్లో ఇల్లు కట్టుకొంటేనే హడావిడి చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా స్పందించడం లేదు. కాసులకి కక్కుర్తి పడుతున్న సచివాలయం, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు మద్దతు తెలుపుతూ మూడు పూవులు, అరు కాయలు అన్న చందంగా అధికారులు జేబులు నిపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### తూతూ మంత్రంగా నోటీసులిచ్చి చేతులు దులుపుకొంటున్నారు..

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లు, గెడ్డలు, కల్వర్టులు కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. మరి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థులు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడంటం లేదు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి సొంత పనులకే పరిమితం అవుతున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తూ కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పార్కింగ్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, గృహ యాజమానులు రోడ్లపైనే కార్లను పార్కింగ్ చేస్తూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. జీప్లసటూకి అనుమతి తీసుకొని కొందరు బహుళ అంతస్థుల నిర్మాణం చేపడుతున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, కాసులకు కక్కుర్తి పడి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. విశాఖ అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంటే కొందరు అక్రమార్కులు వారిష్టాను సారం కల్వర్టులు, గెడ్డలు, రోడ్లు, ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తూ గృహనిర్మాణాలు చేపడుతున్నారు. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థులు వేసి యధేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు అక్రమ నిర్మణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జివిఎంసి కమిషనర్, టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులు అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

### దళారులదే రాజ్యం..


దళారులుగా ఉన్న నాయకులు, మీడియా పేరిట హడావిడి చేసే వాళ్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు పూర్తిగా దాసోహమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు దళారులు ఏది చెబితే అది చేస్తామంటూ వారు ముందుకు వస్తున్నారు. వీరిని కాదని నిర్మాణాలు చేపడితే వెంటనే నిబంధనలు ఉల్లంఘించారని ముందుగా సచివాలయ ప్లానింగ్ సెక్రెటరి ఆ తర్వాత టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం అక్కడ వాలిపోతుంది. కొందరు దళారులే అధికారులు, భవన యాజమానుల మధ్య దళారులు మధ్యవర్తులుగా ఉండి డబ్బులు దండుకున్న సంఘటనలు చాలా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య

### -గుట్టుచప్పుడు కాకుండా కర్మలు పూర్తి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తన భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని తెలిసి ఓ గృహిణి ఉరివేసుకొని ఉసురు తీసుకొంది. పోలీసుల సమాచారం మేరకు మధురవాడ, సాయిరాంకోలనీలో గౌరీ నాయుడు(26) తన భార్య గేదెల ధనలక్ష్మితో కలిసి నివాసం ఉంటున్నారు. గౌరీ నాయుడు మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు భార్య లక్ష్మికి విచారణలో తేలింది. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ మేరకు మనస్థాపానికి గురైన గేదెల ధన లక్ష్మి బుధవారం ఉదయం 10గం.ల సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సమాచారాన్ని బంధువులకు తెలియజేసి మృతదేహాన్ని పతి వాడపేట, బుధరాయవలసకు తీసుకెళ్లి కర్మలు పూర్తి చేశారు. ఈ విషయం తెలుసుకొన్న స్థానిక సచివాలయ మహిళా పోలీస్ బండారు కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేయగా పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా ఉగాది గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, మార్చి 27,ప్రభాతవార్త

ఏప్రెల్ 9న తెలుగు నూతన సంత్సరం ఉగాది పర్వదినం సందర్భంగ చిననడుపూరు శ్రీ నూకాంబిక ఆలయంలో 7వ తేది నుండి 9వ తేదీ వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు పంచాంగ శ్రవణం వుంటాయని ఆలయ కమిటీ పెద్దలు ఇందల ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గోడ పత్రికని కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీను, 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు.సుజాత, కాపు సంఘం నాయకులు గుడివాడ అమ్మన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సియ్యాద్రి అప్పలరాజు, రౌతు గోవిందు, రాంబాబు, రామునాయుడు, అప్పారావు, శివ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రమాదవసత్తు సంపులో పడి సెక్యూరిటీ గార్డ్ దుర్మరణం

గాజువాక, మార్చి 27,ప్రభాతవార్త

ప్రమాదవసత్తు సంపులో పడి సెక్యూరిటీ గార్డ్ దుర్మరణం చెందాడు. గాజువాక ఆటోనగర్లో ఈ విషాదం చోటుచేసుకుంది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. అనకాపల్లి కశింకోట వెదురుపర్తి ప్రాంతానికి చెందిన ఎ.గణేష్ (32) ఆటోనగర్ ఎస్ బ్లాక్లో టీపీఎల్ (త్రైన్వాల్ పోలీ కంటైనర్ లిమిటెడ్) ప్లాస్టిక్ కంపెనీలో గత 15 రోజుల నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. విధులు నిర్వహిస్తుండగా మంగళవారం అర్ధరాత్రి అదే కంపనీ లో ఉన్న 10 అడుగుల లోతులో ఉన్న సంపులో ప్రమాదవసత్తు పడి మృతి చెందాడు. భూమికి సమాంతరంగా ఉండడంతో చూసుకోకపోవడంతో సెక్యూరిటీ గార్డ్ గణేష్ ప్రమాదానికి గురైయ్యాడు. సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్ట్మార్టంనిమిత్తం కెజిహెచ్ కు తరలించారు. ఎస్ ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. మృతుడు వివాహితుడు కాగా మృతిని కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలంటూ బంధువులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## ఏమరుపాటూ లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలి

### ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకొనేలా చర్యలు చేపట్టండి -పోలింగ్ బూత్‌లు, పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకొనేలా చర్యలు చేపట్టాలని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డా. రవిశంకర్ అయ్యన్నార్ అధికారులకు సూచించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఆయన గాజువాక పరిసర ప్రాంతాలలో ముఖ్యమైన పోలీస్ స్టేషన్లను, క్లిష్టమైన పోలింగ్ స్టేషన్లను, పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఎన్నికలకు సమాయత్తం అవుతున్న తీరును పరిశీలించి, అధికారులకు తగు సూచనలను జారీ చేశారు. అలాగే గాజువాక, మింది ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. గత ఎన్నికల సమయంలో నిర్వర్తించిన విధి విధానాలను పరిగణలోనికి తీసుకొని, మరింత పకడ్బందీగా, పారదర్శకంగా ఓటింగ్ జరిగేలా తగుచర్యలను అధికారులకు ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల దగ్గర సిసిటివి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, త్వరితగతిన అన్ని పోలింగ్ కేంద్రాలలో సిసిటివి కెమెరాలు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ ఆదేశించారు. క్లిష్టమైన పోలింగ్ స్టేషన్ల పరిధిలో బైండ్ ఓవర్ చేసిన రౌడీ షీటర్ల వివరాలను పరిశీలించి, సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్ హెచ్‌ఓతో, సౌత్ ఏ.సి.పి, డి.సి.పి-2 ఎం.సత్తిబాబుతో కలిసి కొందరి రౌడీ షీటర్ల ఇళ్ళ వద్దకు స్వయంగా వెళ్లి వారి హాజరునీ, చర్యలను పరిశీలించి,ఎన్నికల వేళ పూర్తి బాధ్యతతో ఉండాలనీ, ఏటువంటి చట్ట వ్యతిరేక చర్యలలో పాల్గొన్నా, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, ఎటువంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ రవిశంకర్ అక్కడి సిబ్బందితో సమావేశమయ్యి, ఎన్నికల విధులుతో పాటూ, శాంతి భద్రతలు, క్రైమ్, ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎటువంటి ఏమరుపాటూ లేకుండా ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్‌ను, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలయ్యేలా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అవసరమైన ముందస్తు చర్యలను తగు సిబ్బందితో చేపట్టాలని ఆదేశించారుఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేటట్లు విధులను నిర్వహిం చాలని, నగర ప్రజలందరు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగిం చుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు.

## మద్యం మత్తులో కారుతో యువతి బీభత్సం

### ఇద్దరికి తీవ్ర గాయాలు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో మద్యం మత్తులో ఓ యువతి కారుతో బీభత్సం సృష్టించింది. మితిమీరిన వేగంతో మద్యం మత్తులో కారులో వెళ్తూ రెండు బైకులను ఢీ కొట్టింది. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో సెంటర్ రోడ్‌పై నుంచి డివైడర్ ఢీకొట్టడంతో ఇద్దరు ద్విచక్ర వాహనదారులకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థిని నలుపు రంగు వాక్స్వ్యాగన్ వెంటో కారులో ప్రయాణిస్తూ డివైడర్ను ఢీకొట్టించింది. ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో ఆమె మాత్రం స్వల్ప గాయాలతో బయటపడింది. కానీ అదే సమయంలో అటుగా వెళ్తున్న ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు మాత్రం గాయాలయ్యాయి. సెంటర్ రోడ్డై నుంచి వేగంగా వెళ్తున్న ఆమె కారు డివైడర్ను ఢీకొట్టడంతో బీఆర్టీఎస్ రోడ్లో ఆ ఇద్దరికీ గాయాలైనట్టు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. చికిత్స నిమిత్తం వారిద్దర్నీ పోలీసులు సమీప ఆస్పత్రులకు తరలించారు. అయితే ఆ ప్రమాదానికి కారణమైన యువతి అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోయిందని, సీసీ పుటేజీ, క్షతగాత్రులు చెబుతున్న ఆనవాళ్ల బట్టి దర్యాప్తు చేపట్టామని, ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేశామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం ఆధారంగా సదరు యువతి మద్యం సేవించి ఉన్నట్టు తెలుస్తోందన్నారు. ఇదిలా ఉండగా ప్రమాదానికి కారణమైన ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో కోమా స్టేజ్‌లో ఉన్నట్టు తెలుస్తుంది.

## ఉత్తరాంధ్ర ప్రజలను అవహేళన చేస్తే సహించేది లేదు..

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

ఎన్నికలవేళ ఉత్తరాంధ్ర ప్రజలను అవహేళన చేస్తే సహించేది లేదని వైఎస్సార్సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు అన్నారు ఈమేరకు జీవీఎంసీ 50వ వార్డు పరిధి మాధవధార వద్ద 50వ వార్డుకార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం కె కె రాజు ప్రారంభించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో స్థానిక ప్రజలను సమన్వయపరుస్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి ఎమె మ్మల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న విష్ణుకుమార్‌రాజు మతి భ్రమించి తమ పార్టీ నాయకులపై మహిళలపై ఆరోపణ చేస్తున్నారని దుయ్యబట్టారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకుఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించారని గుర్తు చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టిడిపి బిజేపీ జనసేన పార్టీలు కనీస అవగాహన లేకుండా విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి విష్ణుకుమార్‌రాజుని చిత్తుచిత్తుగా ఓడిస్తామని సవాల్ చేశారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ విజయకేతనం ఎగరవేసి విశాఖలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుష్పగుచ్ఛలతో సాదర స్వాగతం పలుకుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికెపిసిపిఐఆర్ చైర్మన్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్ల రజిని ఈశ్వరరావు కార్పరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, సారిపల్లి గోవింద్ రెయ్యి వెంకటరమణ, భర్కట్ అలీ, కె వి యన్ శశికళ జేసిఎస్ నియోజకవర్గం ఇన్చార్జ్జ భగవతి విజయ్‌కుమార్ జేసిఎస్ మండల కన్వీనర్లు పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓలు బాధ్యతగా వ్యవహరించాలి..

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులది కీలకపాత్ర అని అందువలన ప్రతి ఆర్‌ఓ కూడా తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు పోలింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ బృందాలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ఎన్నికల వేళ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందులో ఆర్‌ఓలలకు ఎటువంటి సందేహం వద్దని, ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు మార్గదర్శకాలను తూ.చ తప్పక పాటించాలన్నారు. ప్రభుత్వ ప్రభుత్వ రంగం సంస్థల ప్రాంగణాల్లోకి వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు హోర్డింగ్‌లు గోడపత్రికలు, బ్యానర్లను అనుమతించరాదని స్పష్టం చేశారు జాతీయ రహదారి ప్రధాన రహదారుల సమీపంలో ఇప్పటివరకు ఉన్నహోరింగ్‌లను సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఆర్ ఓల దృష్టికి వచ్చిన గోడలపై ఉన్న రాజకీయ పక్షాల స్టికర్లు గోడపత్రికలను తొలగించాని అన్నారు. ఇంటిలోపల ఉన్న వాటిపై కప్పులపై యాజమానుల అనుమతితో ఒక చిన్న బ్యానర్లు జెండాను ఉంచవచ్చని అయితే దీనికి ఆర్ ఓ అనుమతి తప్పనిసరి అని తేల్చిచెప్పారు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పలుసంక్షేమ సంఘాల గేటెడ్ కమ్యూనిటీలో లకూడా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్డం ద్వారా ఓటర్లలో చైతన్య ం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పలు సంక్షేమ సంఘాలు గెటెడ్ కమ్యూనిటీ ల్లో కూడా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఓటర్లలో చైతన్యం కలుగుతుందని అన్నారు. జిల్లా పరిధిలో ప్రతి పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉండేలా ఆర్ ఓ లు మౌలిక వసతులు ఉండేలా ఆర్‌ఓలు పరిశీలించుకోవాలని ఎక్కడైనా లోపాలున్నాట్లు తమ దృష్టికి వస్తే వాటిని తక్షణమే సరిచేసుకోవాలని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 8రకాల పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయని వాటిలో ఫారం 12, ఫారం 12డి, ఉంటాయని చెప్పారు. ఫారాలను ఏ వర్గం వారు వినియోగించుకోవలనే అంశాలపై అధికారులకు స్పష్టత ఇచ్చారు. వీటిపై దశల వారీగా సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈసమావేశంలో ఎంసిసి జిల్లా నోడల్ అధికారి జీవీఎంసీ అదనపు కమిషనర్ కెఎస్ విశ్వనాధన్. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా వెవిన్యూ అధికారి కె మోహన్‌కుమార్, రిటర్నింగ్ అధికారులు హూస్సేన్ సాహెబ్, ఎస్ భాస్కరఖెరడ్డి శేష శైలజ లక్ష్మారెడ్డి అఖిల మూర్తి పోస్టల్ బ్యాలెట్ బృందాలు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవం

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామివారి ఆధ్వర్యంలో చతుర్వేద హవన పూర్వక పాంచాహ్నిక పంచ కుండాత్మక శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞ మహోత్సవములు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ మేరకు ఆలయం అంతా శోభాయమానంగా ఆలంకరించారు. ఆలయ ధర్మకర్త అశోక్‌గజపతి రాజకు ఆలయ అర్చకులు ,అధికారలు స్వాగతం పలికారు. వేకువజాము నుండి ఆలయంలో క్రతువు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళాశాసనముతో ప్రారంభించారు. 7గం.కు యాగశాల ప్రవేశము (ఉత్స వ మూర్తులు) ఆహ్వానించారు. 7.30గం.కు అగ్నిమధనం, ధ్వజారోహ ణము, హావనం ప్రారంభిచారు. 8గంటలకు శాంతి పాఠము, పారాయణములు, హోమములు జరిగాయి.

## నడి సముద్రంలో యుద్ధ విన్యాసాలు

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

భారత్-అమెరికా దేశాల మధ్య శాంతి భద్రతకు మరెంత మెరుగుపరచడానికి చేపట్టిన టైగర్ ట్రయాంప్-24 యుద్ధ విన్యాసాలు కొనసాగున్నాయి. అనుకోకుండా యుద్ధం సంభవిస్తే తమను తాము ఏవిధంగా కాపాడుకుంటామనే అంశంతో చేపట్టిన ఈ విన్యాసాలు అబ్బురు పరిచాయి. సంయుక్త విన్యాసాల్లో భాగంగా బుధవారం వివత్కర పరిస్థితుల్లో తాము సైతం అన్నట్లు తూర్పు నావికాదళం తమ సత్తా చాటుకుంది.

# యలమంచిలి అసెంబ్లీ రేసులో సుందరపు గట్టెక్కేనా

**జనసేన నేతలకు అధిక ప్రాధాన్యం.. టిడిపి శ్రేణులకు కానరాని ప్రాధాన్యత -నాలుగున్నరెల్లుగా మున్సిపల్ సమస్యలపై గొంతెత్తని సుందరపు -కరోనా సమయంలో సైతం ప్రజల పక్క కన్నెత్తి చూడని సుందరపు -టిడిపి జనసేన మనుషులు కలిసినా.. కలవని మనసులు**

యలమంచిలి, మార్చి 27, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యలమంచిలి అసెంబ్లీ బరిలో కూటమి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ జయ అపజయాలపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎలమంచిలి అసెంబ్లీ స్థానానికి ఒక ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న యలమంచిలిలో ఈసారి జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ గెలుపు అంచున నిలవగలరా అని ప్రజల్లో చర్చ సాగుతుంది. అధికార పార్టీ అభ్యర్థిగా యు విరమణ మూర్తి రాజుకు దీటుగా నిలిచే సత్తా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావుకు ఉందని అధిక శాతం ప్రజలు అభిప్రాయం. టిడిపి. జనసేన. బిజెపి పార్టీల సమీకరణాల దృష్ట్యా జనసేన పార్టీ తరపున ఎలమంచిలి అసెంబ్లీ టిక్కెట్టు సుందరపు విజయ్ కుమార్ దక్కించుకున్నారు. సుందరపు విజయ్ కుమార్‌కు టికెట్ రావడం. నాలుగున్నర ఏళ్లుగా టిడిపి పార్టీ వెన్నెముకగా నిలిచిన ప్రగడకు పార్టీ ముందు చేయి చూపడంతో ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశక్తత వ్యక్తం అవుతుంది. ఇటువంటి పరిస్థితులలో కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న సుందరపుకు తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి పూర్తి సహకారం అందుతుందా లేదా అన్నది అనుమానంగా నిలుస్తుంది. టిడిపి అధినేత చంద్రబాబు ప్రకట నాగేశ్వరరావు తో చర్చలు జరిపినప్పటికీ ప్రగడ అనుచర గణం మాత్రం టిక్కెట్టు రాకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన సందర్భంగా పలు విమర్శలు లేకపోలేదు. నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ కేంద్రం ఆపై ఎలమంచిలి మున్సిపాలిటీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆ సమస్యలపై గొంతేత్తలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అచ్యుతాపురం మండలం ప్రధాన రహదారిపై పోరాటం చేసిన సుందరపు విజయ్ కుమార్‌కు యలమంచిలిలో పున ప్రారంభానికి నోచుకోని రైతు బజారు, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న క్రీడామైదానం, ఏళ్ల తరబడి ఆధునీకరణకు నోచుకోని యాదాద్రి కాలువ, యలమంచిలి పట్టణం బస్టాండ్‌లోకి పూర్తిస్థాయిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు రాకపోవడం, మున్సిపల్ విలీన వార్డు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కులు ఏర్పాటు, పూర్తిస్థాయి కనీస మౌలిక సదుపాయాలు, శాశ్వత త్రాగునీటి ప్రాజెక్టు నిర్మాణం వంటి ఎన్నో సమస్యలు తాండవిస్తున్న సరే వీటిపై ఎందుకు ప్రశ్నించలేదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కరోనా సమయంలో సైతం ఎన్నో స్వచ్ఛంద సంస్థలు. ప్రజా ప్రతినిధులు ప్రజల వెంట నిలిచి ప్రజల బాగోగులను పట్టించుకున్నారు. అటువంటి సమయంలో సుందరపు అందించిన సేవలేమిటో దేవుడికే ఎరుక. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అగ్రనేతలు జనసేన పార్టీ నేతలు మనుషులు కలిసినంత చందంగా మనసులు కలిసేనా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం అచ్యుతాపురం మండల సమస్యలపైనే గొంతెత్తిన సుందరపు యలమంచిలి ప్రధాన సమస్యలపై గొంతు విప్పని సుందరపుకు రానున్న ఎన్నికల్లో తమ అభిమానం చూపుతారా లేదా అన్నదే ప్రశ్నార్థకంగా ఉంది.

# నగరాల వీధిలో వైసీపీ ఆత్మీయ సమావేశం





విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎం.అప్పారావు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం 61వ వార్డు నగరాల వీధిలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎం.అప్పారావు దంపతుల ఆహ్వానం మేరకు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఆయన వైఎస్ఆర్సిపి వార్డు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అందరి అభిమానాన్ని చూస్తుంటే నాపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఎం.అప్పారావు లాంటి వ్యక్తి పార్టీలో ఉండడం పార్టీకి మనకు ఎంతో బలమని ఆయన అన్నారు. ఆయన అనుభవం పార్టీకి ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఒక అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొన్ని కోట్ల రూపాయలతో కేవలం 18 నెలల్లో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. సాంకేతిక సమస్య కారణంగా రాణి వ్యక్తులకు నా సొంత నిధులతో పించన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. టిడ్కో ఇల్లులు, వన్ సెంటు భూమిలపై దృష్టి సారించి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉంది పశ్చిమ నియోజకవర్గంలో నేను వచ్చిన తర్వాత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకుని ఎవరికి ఓటు వేయాలో మీరే నిర్ణయించుకోవాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అటు మర్రిపాలెం లోని ఇటు నక్కవానిపాలెంలోనూ రెండు పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలకి అన్నిటికీ ఇన్‌స్పిరేషన్ జగన్మోహన్ రెడ్డిని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులను పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎం.అప్పారావు మాట్లాడుతూ ఆడారి ఆనంద్ కుమార్ మంచితనాన్ని, సేవ గుణాన్ని చూసి వైఎస్ఆర్సిపి పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసే మిమ్మల్ని గెలిపించడమే మా లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కార్పొరేటర్ వైఎస్ఆర్సిపి కో అబ్జర్వర్ పీల ఉమారాణి ట్రేడ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, జేసీఎస్ కన్వీనర్ బోగవల్లి నాగభూషణం, వార్డ్ అధ్యక్షులు వాసు, ఐటీ వింగ్ కార్యదర్శి నూక రెడ్డి, మాజీ కార్పొరేటర్ గళ్ళ శ్రీను, జింక్ ఆంజనేయస్వామి టెంపుల్ డైరెక్టర్ చల్లపల్లి అప్పలరాజు, చట్టి నూకరాజు, సచివాలయ కన్వీనర్లు బిఎ రెడ్డి, మంగ, వరలక్ష్మి, ఎన్‌వి రమణ, బాలు, లాయర్ రాజు, మధుబాబు, చిన్న బద్రి, సీనియర్ నాయకులు సత్తిరాజు, పట్నం దేముడు, శివాజీ, పాండు, మూగి సూర్యనారాయణ, నరేష్, ఆడారి నాగరాజు, బోగవల్లి నాని, గురునాథ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు

**సమిష్టి కృషితో విజయం సాధిద్దాం..-ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు**





విశాఖపట్నం మార్చి 27, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సూచనలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు వార్డులో ఇటీవలే నియమింపబడ్డ అనుబంధ సంఘ నాయకులు బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ని కలిషి కృతజ్ఞతలు తెలిపారు ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పార్టీలో పని చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కెకె రాజు విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పరామర్శించిన కె కె రాజు





విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇటీవల అనారోగ్యంకు గురైన 44వ నాయకులు కాయల రామారావు , ప్రమాదవుశాత్తు కాలుకి దెబ్బ తగలిన 55వ వార్డు నాయకులు జీరో శ్రీనివాసరెడ్డి ని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. వారికి అండగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్, ఉత్తర నియోజవర్గ ం పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, 55వ వార్డు కార్పొరేటర్ కె వి యన్ శశికళ ఆళ్ల శివ గణేష్, దుప్పలపూడి శ్రీనివాసరావు, కె పి రత్నాకర్ గంగా మహేష్ ఆళ్ల గోపి, యడ్ల శ్రీనివాస్‌రెడ్డి జుంజురు గోవింద్ జామి దాసు, దివాకర్ రెడ్డి యండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# 83వ వార్డులో జోరుగో కొనసాగుతున్న మలసాల భరత్‌కుమార్ ఎన్నికల ప్రచారం





విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ స్థానిక 83వ వార్డు కార్పొరేటర్ జాజుల లక్ష్మి ప్రసన్న రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తమను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భారత్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజకవర్గంలో యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానికిరామరాజు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందు, అనకాపల్లి మండల కసింకోట మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమిలిలో అవంతి పాలనే ప్రభంజనం



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం -4వ వార్డు (మంగవారి పేట) 10వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో అలుపెరగని బాటసారిలా గడప గడపకు వెళ్ళి ప్రజలకు వైసిపి ప్రభుత్వం రావడంపై భీమిలి వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి అవగాహన కల్పించారు. 10వ రోజు ఎన్నికల ప్రచారంకి భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, 4వ వార్డుకి విచ్చేసిన సందర్భంగా కార్పోరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో వార్డులో 10వ రోజు ఎలక్షన్ ప్రచారం ఘనంగా నిర్వహించారు. ప్రచారంకి విచ్చేసిన అవంతికి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం పలికారు. కొండబాబు పిలుపు మేరకు బోర రామకృష్ణ (వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ - క్లస్టర్ ఇంచార్జ్) ఎన్నికల ప్రచార రథంపై వార్డులో రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని ప్రచారం చేశారు. మన గుర్తు ఏంటమ్మా అని అవంతి మహిళా అక్కాచెల్లెళ్ళును ప్రజలను అడగగా ఇంకేంటి బాబు మాకోసం మంచిపాలన అందించే ఫ్యాన్ అని చెబుతూ మళ్ళీ గెలిచేది మీరే అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ రెండు నెలలు నా గెలుపుకు పని చేయండి రాబోయే అయిదెళ్ళు మీకోసం పని చేస్తానని అవంతి అన్నారు. అనంతరం 4వ వార్డు నాయకులు గడప గడపకు వెళ్ళి ప్రజలకు వైసిపి ప్రభుత్వం వస్తే పాలన మునుపటి కంటే మరింత సుపరిపాలన అందించడం జరుగుతుందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇచ్చి శాసనసభ కు పంపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో పలికారు. అనంతరం అవంతి ప్రజలుతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ది నాది నమ్మిన ప్రజలకు మంచి చేయాలన్నదే మా లక్ష్యం అని, మేము పైన దేవుడ్ని ప్రజలను నమ్ముకున్నామని, నాయకులు కార్యకర్తలు అండదండలే మా విజయానికి శుభపరిణామం అనే నమ్మకం మాది అని, నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన దగ్గర నుండి నేటి వరకు నియోజకవర్గంలో ఉన్న 127 సచివాలయాల్లో ప్రతీ వాడ వాడలో ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలు సాదర బాదలు నేరుగా తెలుసుకొని చేయగలిగిన పనులు అన్ని సుసంపూర్ణంగా చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో ఇదే భీమిలి నియోజకవర్గంలో 2700 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం క్రింద ఖర్చు చేశామని ప్రజలకు ఎంతో మేలు చేశామని ప్రజల దగ్గర ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎటువంటి అవినీతి లే కన్నా ప్రజల చెంతకే సంక్షేమాన్ని అందిస్తున్నామని, గత 30సం.గా లేని అభివృద్ధిని ఈ ఐదు సంవత్సరాలు కాలంలో నేను చేసి చూపానని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ఆరోపణలు చేసినా రాబోయే ఎన్నికల్లో గెలిచేది వైసిపి ప్రభుత్వం అని మీరంతా గెలిపే లక్ష్యంగా పని చేయాలని, మహిళా అక్కాచెల్లెళ్ళుకు జగనన్న అన్నింటా పెద్ద పీట వేశారని, ఈరోజు మీకు పదవుల్లో చేయూత పథకంతో మీకు మీరుగా చిరు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేసిన ఘనత జగనన్నదే అని,మీరే ఆయన గెలుపు క్యాంపనైర్లుగా ఎన్నికల్లో పని చేసి భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎంపి అభ్యర్థిగా బొత్సా ఝాన్సీ ని గెలిపించాలని నేను గెలిస్తే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని, ముందు కంటే మరింతగా భీమిలిని అభివృద్ధి పథంలో ముందుకు నడపడం జరుగుతుందని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీమిలి 4వ వార్డు వైసిపి శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు

**తూర్పు నియోజకవర్గం రాజకీయమ పార్టీల ప్రతినిధులతో జేసీ సమావేశం**

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటు న్నామని ఆ నియోజవర్గం ఆర్ వో జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ పేర్కొన్నా రు. తూర్పు నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపడుతున్నాయని రాజకీయ పార్టీల నుంచి లేదా ప్రయివేటు వ్యక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందిస్తూ చర్యలు చేపడుతున్నామని వివరించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకుంటున్న వారి దరఖాస్తులను క్షుణంగా పరిశీలించిన తర్వాతే



ఆమోదిస్తామని రాజకీయ పార్టీలప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా జేసి చెప్పారు. తప్పులకు తావులేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నా రు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల చర్యలను చేపట్టాలని అప్రమత్తంగా ఉండాలని ఏఆర్వోలను ఉద్దేశించి అన్నారు సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపట్నం ఎస్ వి ఎల్ ఎస్ జడ్ పి హైస్కూల్

**1973-74బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త



గోపాలపట్నం లోని శ్రీ వరహా లక్ష్మీనారసింహ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1973-74 బ్యాచ్ పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు బుధవారం సమావేశం ఆయ్యారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి జెన్‌కో డైరెక్టర్ (హెచ్ఆర్ అండ్ ఐఆర్) సయ్యద్ రఫీ హాజరయినారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా కలసితమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించి, తమ తమ భావాలను వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు అంతా తమ చిన్ననాటి సంగతలును నెమరు వేసుకున్నారు. అలాగే విద్యార్థులంతా కలసి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యయులు బి లక్ష్మీనారాయణశాస్త్రి, దాసరి సన్యాసిరావు, కృష్ణమూర్తి బ్రహ్మానందం, కామేశ్వరమ్మ, శాంతికు మారి, భవాని పాల్గొన్నారు. అలాగే ఈకార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి విద్యార్థులు ఎ ఎస్ మూర్తి బి సోమేశ్వరరావు సయ్యద్ వాసాయి అచ్చం నాయుడు,ఈశ్వరరావు, శంకర్‌రెడ్డి కమల్ మొదలగు వారు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# సంపూర్ణ మద్యషేధం చేసి ఓట్లుఅడుగుతానన్న జగన్‌రెడ్డి మాటతప్పి మడం తిప్పారు

**మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీశ్వరరావు**

అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త



సంపూర్ణ మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై జగన్‌రెడ్డి మాట తప్పి మడం తిప్పారని, నాసిరకం మద్యంపోసి 35 లక్షల మంది ఆరోగ్యాన్ని నాశనం చేశారని, దీనివల్ల కిడ్నీలు చెడిపోయి లివర్ పాడైపోయి 30 వేల మంది ప్రాణాలకి హాని కలిగించినందుకు జగన్‌రెడ్డిని ఓడించాలని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బుద్దనాగ జగదీశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తిచేసారు. కరెంటుచార్జీలు పూర్తిగాతగ్గిస్తానన్న హామీపై మాట తప్పిమడం తిప్పారని విద్యుత్ వినియోగదారులపై 9సార్లు కరెంటుచార్జీలు పెంచి 64 వేలకోట్లు భారం వేసినందుకు జగన్‌రెడ్డిని ఓడించాలని, కరెంటుకోతలతో ప్రజలు అల్లాడుతున్నారని, రైతులపై స్మార్ట్ మీటర్లు మోటార్లకు మీటర్లకొనుగోలు ఎంపి అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చి 15 వేల కోట్లు దోచుకున్నారని నాగజగదీష్ ఆరోపించారు. ప్రతి నెల జనవరిలో నిరుద్యోగ యువతీయువకులకు జాబ్‌క్యాలెండర్ విడుదలచేస్తామని,ప్రప్రభుత్వంలో ఉన్న రరెండులక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామి ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసినందుకు జగన్‌రెడ్డిని ఓడించాలని, ప్రత్యే క హోదా తీసుకువచ్చి ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాటతప్పి మడం తిప్పినందుకు జగన్‌రెడ్డిని ఓడించాలని, ఇసుకరేట్లు నాలుగురెట్లుపెంచి 40లక్షల మందికభవన నిర్మాణ కారి ్మకులకు ఉపాధి దెబ్బతీసినందుకు, 125 వృత్తులు వారిని వ్యాపారులను మోసంచేసినందుకు జగన్‌రెడ్డిని ఓడించాలని, ఇసుక అక్రమ వ్యాపారంలో జగన్‌రెడ్డిప్యాలెస్‌కు 50 వేల కోట్లు లూటీచేసి చేరవేసారని నాగజగదీస్ వ్యాఖ్యానించారు. 25 లక్షలు ఇల్లునిరామణంపై మాటతప్పి మడం తిప్పి, పేదలకు సెంటు భూమి పేరితో సామాన్య మధ్యతరగతి చచిన్నకారు, సన్నకారు రైతుల భూములు, దళితుల భూములు అతి తక్కువ ధరలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు వారి నుండికొనుగోలుచేసి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో రేట్లుకే అమ్ముకొని కోట్లాది రూపాయలు దోచుకున్నందుకు జగన్‌రెడ్డిని ఓడించాలని ఒక్క రూపాయికే ఇల్లు రిజిస్ట్రేషన్ చేసి ఉచితంగా ఇస్తామని వారి నుండి 35 వేల రూపాయలు తీసుకుని అగ్గిపెట్టి లాంటి ఇల్లు నిర్మాణంపేరుతో పేదలను అప్పులపాలు చేసినందుకుజగన్‌రెడ్డిని ఓడించాలని నాగజగదీష్‌ప్రజలకే విజ్ఞప్తిచేసారు. ఈసైకో జగన్‌రెడ్డి నిరంకుశ పాలన నుండి విముక్తి ఆంధ్రప్రదేశ్‌కోసం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కూటమి అభ్యర్థులను తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమిని గెలిపించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రినిచేస్తే బడుగు బలహీన వర్గాలు హరిజన, గిరిజనులకు న్యాయం జరుగుతుందని నాగజగదీష్ ఆశాభావం వ్యక్తంచేసారు.

## వేములపూడి పది పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించిన జిల్లా అదనపు ఎస్పీ



నర్సీపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి జెడ్పీ హైస్కూల్ లో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ బుధవారం పర్యవేక్షించారు. అక్కడ బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదనపు ఎస్పీ వెంట నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌కి అనుమతి ఇచ్చిన వారిపై కఠిన చర్యలు

హుకుంపేట, మార్చి 27, ప్రభాతవార్త



మైనర్ డ్రైవింగ్‌కి అనుమతి ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సన్యాసి నాయుడు ధరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న పిల్లల తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అవరుధాలు అలాగే ప్రమాదాలు జరిగితే తదుపరి వచ్చే పరిమాణాలు వారిపై చట్టపరమైన చర్యలు గురించి తల్లిదండ్రులకు వివరించారు. అదే కాక ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని కొన్ని సంఘటనలు ప్రమాదాల విషయాలను కూడా విపులంగా వివరించారు. మైనర్ డ్రైవింగ్‌కి అనుమతి ఇచ్చినప్పుడు అనుకొని సంఘటనలు ఏమైనా జరిగినట్లయితే పిల్లవాడు పైనే కాక బండి గల యజమాని, తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆడుతూ పాడుతూ సరదాలు చేసే పిల్లల వయసులో వాళ్లకి ద్విచక్ర వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరగడానికి కారకులు అవవద్దని తెలిపారు. పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దని వారికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును చదువుపై ప్రోత్సహించి బంగారు బాట వేయాలని ఆయన కోరారు.

### జగన్నాథ పిక్చర్ బ్యానర్‌పై ఆమంచి జగదీశ్ స్వీయ దర్శకత్వంలో

## యముడు సినిమా చిత్రీకరణ సందడి





మోతుగూడెం, మార్చి 27, ప్రభాతవార్త

సీనియర్ ఎన్టీఆర్ యమగోల, (ఆలీ యమలీల) మెగాస్టార్ చిరంజివి (యముడికి మొగుడు) గత కొద్దికాలం క్రితం సూర్య సింగం సినిమాకు యముడు, అనే టైటిల్‌తో తీసిన సినిమాలు అన్ని కూడా బాక్సాఫీస్ వద్ద సూపర్‌హిట్ అయిన సందర్భాలు వున్నాయి. ఆ వరుసలోనే యముడు క్యారక్టర్ కనిపిస్తే హిట్ అవుతుందని సెంటిమెంట్‌తో కథ సన్నివేశాలకు అనుగుణంగా మన్యంలో మోతుగూడెం పరిసరాల్లో ఆ మంచి జగదీష్ స్వీయ దర్శకత్వంలో యముడు అనే టైటిల్‌తో సినిమా చిత్రనిర్మాణాన్ని శరవేగంతో షూటింగ్ సన్నివేశాలను చిత్రికరిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు నటుడు జగదీశ్ మాట్లాడుతూ ధర్మో రక్షితి రక్షితః అనే ట్యాగ్ లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్ మోసన్ పోస్టర్‌ని తాజాగా విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సృష్టి, లయ, స్థితి లోక సంరక్షకుడైన మహావిష్ణువు వేద మిత్ర గురు సార ధర్మలను కాపాడడానికి ఎన్నో అవతారాలు ఎత్తాడని కాని కలియుగంలో మనిషి ధర్మధర్మాలను మరచి సృష్టి వినాశనానికి కారణమౌతున్నాడని ఆ కంటేంట్‌ని బేష్ చెసుకుని సినిమా తిస్తున్నామని ఆయన అన్నారు. ధర్మానికి రాజైన యమధర్మరాజు దుష్టులను శిక్షించటానికి ధర్మాన్ని రక్షించటానికి భూమి మీదా అవతరించాలని తలస్తే!! గరుడపురాణంలో చెప్పబడిన విధంగా నరక లోకంలోని శిక్షలు భూమి మీద అమలు పరస్తే వస్తున్నాడు యముడు అంటు భయపెట్టేలా మోషన్ పోస్టర్‌ని రిలీజ్ చేశామని అన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ నెలలో రిలీజ్ చెయటానికి సన్నాహాలు చేస్తున్నామని ఇంకా బేలన్స్ షూటింగ్ చిత్రీకరణ జరుగుతుందన్నారు. అందరు నుతన నటీనటులతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో హీరో జగదీష్, హిరోయిన్ శ్రావణీశెట్టి తదితర తారగణంతో యముడు అనే సినిమాను (వి.ఎఫ్,ఎక్స్) ఎఫెక్ట్స్‌తో త్వరలోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రేక్షకులకు యముడు యమలోకాన్ని చూపించటానికి కెమేరా మెన్‌కృష్ణతో సంగీతదర్శకుడు భవానీ రాకేష్‌తో సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. మోతుగూడెం సీలేరు నది ఒడ్డున రంపచోడవరం తదితర సుందరమైన ప్రదేశాలలో షూట్ చేస్తున్నట్లు తెలిపారు.

## తాడేపట్టు గ్రామంలో పాల ప్యాకెట్ల ధ్వంసం

హుకుంపేట, మార్చి 27, ప్రభాతవార్త



హుకుంపేట మండలం తాడిపట్టు పంచాయితీ తాడేపట్టు గ్రామంలో బుధవారం ఉదయం గుర్తు తెలియని బలోర వాహనం పాల ప్యాకెట్లను తగుల పెట్టి ధ్వంసం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి శివారు ప్రాంతంలో ఈ వాహనం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బొమ్మ ఉన్న పాల ప్యాకెట్లను గుట్ట చప్పుడు కాకుండా ధ్వంసం చేశారు. అయితే అటుగా వెళ్లిన పశువుల కాపరులు వాటిని చూసి నిర్ఘాంతపోయారు. పసిపిల్లలకు అందవలసిన పాలు ప్యాకెట్లను ఇలా దొంగచాటుగా ధ్వంసం చేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. అయితే ఎలక్షన్ కోడ్ పడటంతో ముఖ్యమంత్రి చిత్రపటం ఉన్నపాల ప్యాకెట్లు దొంగ చాటుగా ధ్వంసం చేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## పోస్టల్ బ్యాలట్ ప్రక్రియలో మార్పులు : జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి




అనకాపల్లి, మార్చి27, ప్రభాతవార్త

ఈ పర్యాయం ఎన్నికలలో పోస్టల్ బ్యాలట్ వినియోగంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను మార్పు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వెలువడిన అభ్యంతరాలను పరిశీలనలోనికి తీసుకొని కొన్ని మార్పులు చేశారన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓటరు వెంట తీసుకు వెళ్ల కుండా వెంటనే వినియోగించే విధంగా ఎన్నికల కమిషన్ నిబంధనలను రూపొందించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటర్లకు తెలియజేసి దానిపై అవగాహన కల్పించాలన్నారు. మునుపటిలో పోస్టల్ ఓటరుకు పంపించడం జరుగదని చెప్పారు. అనంతరం పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎన్.కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పోస్టల్, హోమ్ ఓటింగ్ గురించి వివరించారు. సర్వీసు ఓటర్లు, ప్రత్యేక ఓటర్లు, ఎలక్షన్ విధులలో వున్న వారు మొదలైన వారందరికీ వివిధ రకాలుగా పోస్టల్ బ్యాలట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా 85 సం.ల వయసు పైబడి అనారోగ్యంతో వున్నవారికి, 40శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారికి ముందుగా వారి అభ్యర్థన మేరకు పోలింగ్ అధికారి వారి ఇంటి వద్దకు వెళ్ళి ఓటు వేయించుకుంటారని చెప్పారు. అయితే ఒకసారి హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నట్లయితే ఆవిధానం ద్వారానే ఓటు హక్కు వినియోగించుకోవాల్సి వుంటుందన్నారు. ఈ అవకాశాన్ని గుర్తించి అందరికీ తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు (తెలుగుదేశం), కె.హరనాథబాబు (ఆమ్ ఆద్మీ), పి.నాగేశ్వరరావు (బి.జె.పి), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, డి.టి. రవికుమార్, ఎస్.ఎ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గండి బాబ్జికి సనపల అభినందనలు

మాధవధార, మార్చి 27, ప్రభాతవార్త



నూతనంగా విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడిగా నియమించిన గండి బాబ్జికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన సనపల వరప్రసాద్, ఈతలపాక సుజాత, కార్తీక్ కుట్ల, సంగు వాసు, చక్రి, సౌజన్య, పెంటకోట రాజు, అవుసు శ్రీనివాస్, మామిడి ఉమా మహేష్, సూరాడా దానేష్ తదితరులు ఉన్నారు.

## పండ్లు, రొట్టెలు పంపిణీ చేసిన సినీ నటుడు పృథ్వీ రాజ్

అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రముఖ సినీనటులు పృథ్వీరాజ్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ చేతుల మీదుగా గర్భిణులకు పళ్లు రొట్టెలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ అనకాపల్లిలో మెగా ఫ్యాన్స్ మెగా హీరోలు చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అనకాపల్లిలో మెగా అభిమానులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా అనకాపల్లిలో మెగా అభిమానులు ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామ్‌చరణ్ జన్మదిన సందర్భంగా సేవ కార్యక్రమం చేయడం చాలా ఆనందకరమైన విషయం అని, అభిమానులు ఆశీస్సులతో రామ్‌చరణ్ వందేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రామ్ చరణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ మల్ల శ్రీను, ఉత్తరాంధ్ర చిరంజీవి యువత అధ్యక్షులు గల్లా కొండలరావు, కొణతాల. శ్రీను, కొమ్మోజు రాజు, తాడి. రామకృష్ణ, బర్నికాన రాము, అప్పికొండ గణేష్, పీజే, పవన్, లక్ష్మణ్, ప్రశాంత్, అజయ్, సాయి, వరాహాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు బిఎల్‌ఓల అప్రమత్తత

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోరమ



యలమంచిలి, మార్చి 27, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రిటర్నింగ్ అధికారి మనోరమ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోరమ మాట్లాడుతూ నేటి నుండి ఎన్నికల ముగిసే వరకు బిఎల్వోలు పాత్ర చాలా కీలకమైనదని మీరు తప్పనిసరిగా 24గంటలు అధికారులకు అందుబాటులో ఉండాలని సూచించారు వీరికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లను తరచూ సందర్శించాలని అక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎలక్షన్ ముందు రోజు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని ప్రధానంగా పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు విద్యుత్ షామియానాలు వంటివి ముందు రోజే అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవా అన్నది చూసుకోవాలన్నారు. ప్రధానంగా వికలాంగుల కోసం రైలింగ్ సదుపాయం ఉన్నది లేనిది చూసుకోవాలని లేని పక్షంలో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజవర్గంలో గల నాలుగు మండలాలకు సంబంధించిన ఏఈ ఆర్‌ఓలు నలుగురు అధికారులు కోడ్ ఆఫ్ కాంటాక్ట్ మొదలుకుని పోలింగ్ రోజు వరకు గల నియమ నిబంధ నలను బిఎల్వోలకు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ఉండాలి అంటే బిఎల్వోలు పాత్ర కీలకమని అధికారులు అన్నారు. బిఎల్‌వోలు తమ కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్ద ఆ పరిసరాల్లో నీటి నుండి ఏమి జరిగినా తక్షణమేపై స్థాయి అధికారులకు తెలియజేయాలని సూచించారు చిన్నదే కదా అని వదిలేయకూడదని పోలింగ్ జరిగే రోజునే అదే పెద్దదవుతుందని అలా జరగకుండా ఉండాలంటే ఏ విధమైన సమాచారం ఉన్న రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఏఈఆర్‌వోలు అప్పలరాజు, పాపారావు, అప్పలస్వామి, సరోజినీ, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇందిరమ్మ షర్మిళమ్మ



అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఇందిరమ్మలో చూసిన ఉక్కు సంకల్పాన్ని నేడు షర్మిళమ్మలో చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఐ.ఆర్.గంగాధర్ అన్నారు. బుధవారం ఉదయం విలేఖరులతో మాట్లాడారు. షర్మిళమ్మ పోరాట పటిమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తేవడం తథ్యంమని అన్నారు. వచ్చే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేయలని కోరారు. స్పష్టమైన హామీలను ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అన్నారు. అందరికీ న్యాయం చేయడమే రాహూల్ గాంధీ లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి మహాలక్ష్మి పథకం ద్వారా 5సం.ల్లో రూ.5 లక్షలు ఆర్థిక లబ్ధి చేకూరే అవకాశం ఈ పథకంలో ఉందని అన్నారు. ప్రత్యేక హెూదా రాష్ట్రానికి వస్తే పరిశ్రమలు వాటంతట అవే వస్తాయని, రాష్ట్రంలో నిరుద్యోగాన్ని యుద్ధ ప్రాతిపదికన పారద్రోల డానికి ప్రత్యేక హెూదా రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. గత పదేళ్ళుగా సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా అంశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందకుండా బీజేపి తో కలసి టిడిపి,వైసిపిలు అన్యాయం చేశాయని ఆరోపించారు. బిజెపికి దేవుడి పేరుతో రాజకీయాలు చేయటం తప్ప దేశానికి, దేశ ప్రజలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. నేడు రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు (బి) జగన్(జె) పవన్(పి) అనేది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అర్ధం అయ్యిందని అన్నారు. ఈ ముగ్గురిలో ఓటు ఎవరికి వేసినా ఆ ఓటు బీజేపి ఖాతాలోనే పడుతుందని అన్నారు. ఈ ముగ్గురు మోడీతో కలిసి దుష్ట చతుష్టయంగా మారారని విమర్శించారు. బీజేపితో పొత్తుకు దిగి చంద్రబాబు సెల్ఫ్ గోల్ చేసుకొన్నాడని. రానున్న ఎన్నికల్లో జగన్ రనౌట్ కాబోతున్నాడని, అవేశం స్టార్ పవన్ ఎన్నికల తర్వాత బీజేపీలో కలిసి పోతారని ఈ సందర్భంగ గంగాధర్ జోస్యం చెప్పారు. గతంలో టిడిపి, వైసిపిలకు అవకాశము ఇవ్వడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు నాశనం అయ్యిందని మరోమారు వీళ్ళను నమ్ముకొని ఓటేస్తే రాష్ట్రాన్ని శ్రీలంకలా దివాళా తీయిస్తారని అన్నారు. రాష్ట్ర, దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సిఎం జగన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే చింతలపూడి



గాజువాకమార్చి 26, ప్రభాతవార్త

గాజువాక మొదటి ఎమ్మెల్యే, వైకాపా నేత చింతలపూడి వెంకటరామయ్య ఏపీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. విజయవాడలోని సిఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసిన చింతలపూడి సిఎంను శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేశారు. అనంతరం గాజువాక నియోజకవర్గం పరిస్థితిపై మాట్లాడినట్లు తెలిపారు. నియోజకవర్గం అభ్యర్థి గెలుపుకు అంతా కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం సూచించారని చింతలపూడి తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే మళ్ళీ వస్తుంది

### రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కొనసాగుతుంది -వైకాపా అభ్యర్థులు అమర్నాథ్, ఝాన్సీ లక్ష్మి విజయానికి సైనుకుల్లా పని చేయాలి -వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి


గాజువాక, మార్చి 27, ప్రభాతవార్త



ఏపీలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్నాథ్, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గాజువాక నియోజకవర్గంలో బుధవారం జరిగిన వైసిపి ముఖ్యనాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గాజువాకలో 40సం.గా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను జగన్మోహన్‌రెడ్డి పరిష్కరించారని అన్నారు. ఇతర రాష్ట్రాలలోని లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. అన్ని వర్గాలను చంద్రబాబు నాయుడు మోసం చేశాడని, జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని దాన్ని ఐదేళ్లలో అమలుచేసి చూపరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30లక్షల పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. విద్యా, వైద్య రంగాలలో అనూహ్యమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో 16 మెడికల్ కళాశాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధపడిన బీజేపీతో జత కట్టిన టిడిపి,జనసేన టకూటమికి ఓటు వేస్తే స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటికరణకు ఓటు వేసినట్లే అని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ విషయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు చేస్తే జగన్మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకు వేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు తాను అమలు చేయబోతున్న సంక్షేమ పథకాల గురించి చెబుతూ ఉంటే, అవి అమలు సాధ్యమా అనే అనుమానం ఉండేదని అయితే ఐదేళ్లపాటు నిర్విరామంగా పథకాలను అందజేసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి లక్ష్యసాధన అర్థమైందని అన్నారు. ఈ ఎన్నికల్లో గుడివాడ అమర్నాథ్ ను, బొత్స ఝాన్సీ లక్ష్మి ని గెలిపిస్తే, జగన్మోహన్ రెడ్డి అండతో తాను సుబ్బారెడ్డితో కలిసి ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాకుండా, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూస్తామని అన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా నవరత్నాలను అమలులోకి తీసుకువచ్చారని, కాబట్టి ఓటు అడిగే హక్కు తమకే ఉందని ఝాన్సీ చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటికరణను మొదటి నుంచి వైసీపీ వ్యతిరేకస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండోసారి కూడా రావాలని పేద ప్రజలు కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి విజయయాత్రను ఎవరు అడ్డుకోలేరని అన్నారు. తాను ఎన్నికల్లో విజయం సాధిస్తే గాజువాకను మరింతగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాకలో అనేక సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, మేయర్ గొలగని హరి వెంకట కుమారి,పార్టీ ప్రధాన కార్యదర్శి ఊరుకుటి అప్పారావు, డీసీ ఎం ఎస్ మాజీ చైర్మన్ పల్ల చిన్నతల్లి, యువ నాయకులు తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు ఉరుకుటి చందు, భూపతిరాజు సుజాత, కేబుల్ మూర్తి, వంశీరెడ్డి, నగర అధ్యక్షులు కోలా గురువులు, నాయకులు సిరాట్లా వాసు, రెడ్డి జగన్నాథం, మహాలక్ష్మి నాయుడు,అప్పికొండ మహా లక్ష్మీ నాయుడు, కోమటి శ్రీనివాస రావు, వివిధ సంఘాల డైరెక్టర్స్ ప్రమీల, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్, మస్తానప్ప పాల్గొన్నారు.

## వైకాపా నేత దుగ్గపు దానప్పను పరామర్శించిన విఎంఆర్‌డిఎ చైర్మన్ సనపల చంద్రమౌళి

గాజువాక, మార్చి 27,ప్రభాతవార్త



బైక్ యాక్సిడెంట్‌లో కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యి చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న 87వ వార్డ్ సీనియర్ నాయకులు దుగ్గపు దానప్పలను విఎంఆర్ డిఎ చైర్మన్ (వుడా) సనపల చంద్రమౌళి బుధవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని, ఆయురారోగ్యాలతో, నిండునూరేళ్లు జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట 87వ వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాజువాక మండల క్లస్టర్ 4 అధ్యక్షులు ప్రగడ వేణుబాబు, కార్యదర్శి ముద్దపు దామోదర్, మార్పు శేషు,బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 9న భావనారుషి, భద్రావతి కళ్యాణం



మునగపాక, మార్చి 27, ప్రభాతవార్త

మండలంలోని తోటాడ గ్రామంలోని పురాతన శ్రీ భావనారుషి కాశీ విశ్వేశ్వర దేవస్థానంలో వచ్చే నెల 9న భావనారుషి, భద్రావతి కళ్యాణ మహెూత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధ వారం ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు దొడ్డి త్రినాధ్, సన్యాసిరావు, తాతబ్బాయిలు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి సంప్రదాయంగా ఏటా ఉగాది నాడు కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది అన్నారు. ఆరోజు సాయంత్రం 7గంటలకు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక మండపంపై ఉంచి అర్చకుల మంత్రోచ్ఛారణలు, మేళ తాళాలు,మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం జరుగుతుందన్నారు. మరుసటి రోజు బుధవారం ఉదయం 6గంటల నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు, పురవీధుల్లో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. సాయంత్రం తీర్థం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గెద్దం బాబూరావు, సూరిశెట్టి నమఃశివాయ, కాకి అప్పారావు,సిరిశెట్టి రాము, సూరిశెట్టి నూకలక్ష్మీ నారాయణ, గెద్దం సూరిబాబు, గెద్దం ఆనంద్, సిద్దనాతి శ్రీనివాస్, దొడ్డి జగదీష్, కులపాక రమణ, సూరిశెట్టి కుమార్ రాజా, గెద్దం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

పాడేరు, మార్చి27, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేశారు. అందులో భాగంగా బుధ వారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను అరకు, పాడేరు రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎటువంటి అపోహలకు తావులేకుండా అన్ని భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటింగ్ ముందు రోజు ఎన్నికల సామగ్రి పంపిణీ చేయాల్సిన విధానం, కౌంటింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేశారు. ఈ పరిశీలనలో పాడేరు రిటర్నింగ్ అధికారి మరియు జేసి భావన వశిష్ట్, అరకు రిటర్నింగ్ అధికారి మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ ఇఇ డివిఆర్ఎం రాజు, సర్వేఅండ్ లాండ్స్ అధికారులు, స్థానిక తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయండి

### ఫిర్యాదులు పరిష్కరించండి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా

పాడేరు,మార్చి27,ప్రభాతవార్త






ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని, సివిజిల్ లో అందిన ఫిర్యాదుల పరిష్కార చర్యలు, పత్రికల, చానళ్ళలో వచ్చిన ప్రతికూల వార్తలపై సకాలంలో స్పందించి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, వివిధ నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షలో సిఇఓ మాట్లాడుతూ పలు అనుమతులకు 48 గంటల ముందుగా సువిధ యాప్ లేదా వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని, వాటిని పరిశీలించి 24 గంటలలో అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. అదేవిధంగా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను పటిష్ట పరచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళి, ఇఎస్ఎంఎస్, సోషల్ మీడియా, ప్రకటనలు తదితర అంశాలకు సంబంధించి సిఇఓ వివరించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, ఓటింగ్ అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూములకు భద్రంగా చేర్పించటం, కౌంటింగ్ నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నికల అధికారుల సందేహాలను నివృతి చేసారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, పాడేరు రిటర్నింగ్ అధికారి మరియు జేసి భావన వశిష్ట్, అరకు రిటర్నింగ్ అధికారి మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, డిఆర్ఓ బి.పద్మావతి, ప్రత్యేక ఉప కలెక్టర్ పి. అంబేద్కర్, పలువురు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనవాసి కళ్యాణ ఆశ్రమం పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పాడేరు,మార్చి27,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాత పాడేరు గిడ్డి బొజ్జం నాయుడు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మఠం వనవాసి కళ్యాణ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు సిరి సహాయం 100 కేజీలు బియ్యం, 10 కేజీలు పప్పు, 10 కేజీలు బంగాళా దుంపలు, 16 కేజీలు ఉల్లిపాయలు అందజేశారు. ఇలా పిల్లలకు సహాయం చేయటం మాకు చాలా సంతోషం, సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గిడ్డి అప్పలనాయుడు, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ శివశంకర రావు, ఎండిఎం కో-ఆర్డినేటర్ వెంకటరమణ, టిఎంఎఫ్ కో-ఆర్డినేటర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పిల్లలు బాగా చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గిడ్డి అప్పలనాయుడు కోరారు.

## వివిధ కుటుంబాలకు చెందిన 55 మంది గిరిజనులు సిపిఎంలో చేరిక

వి.ఆర్.పురం, మార్చి 27, ప్రభాతవార్త



ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏజన్సిలో ఘర్ వాపసి (సొంతగూటికి) చేరే కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఇందులో భాగంగా దశాబ్దాలుగా సిపిఎంలో ఎర్రజెండా నీడన ఉండి, గత ఎన్నికల సమయంలో సిపిఎంని వీడి వైసిపి లోకి వెళ్ళిన వారు ఒక్కరొక్కరుగా తిరిగి సిపిఎంలోకి వస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని ముల్కనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ కుటుంబాలకు చెందిన 55.మంది గిరిజనులు సిపిఎంలో చేరారు. వారందరికీ సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు పార్టీ కండువాలు వేసి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్దానిక సర్పంచ్ సవలం మారయ్య, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, వడ్లాడి రమేష్, కుంజా నాగిరెడ్డి, గుండిపుడి లక్ష్మణ్ రావు, పులి సంతోష్ కుమార్, స్దానిక సిపిఎం నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి ఎ.వి.ఎస్ మాస్టర్



వి.ఆర్.పురం, మార్చి 27, ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి అప్పారీ వెంకటస్వామి మాస్టర్ అని, నేటి తరం ఉపాధ్యాయులందరు ఎ.వి.ఎస్‌ను స్ఫూర్తిగా తీసుకోని, ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాడాలని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరావు సహచర ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఎ.వి.ఎస్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాగేశ్వరావు ఎ.వి.ఎస్ పోరాట స్ఫూర్తిని, ఆయన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో యూటిఎఫ్ మండల అధ్యక్షులు కె.వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎన్ జగదీష్, మండల కార్యదర్శులు ఓ మంగరావు రెడ్డి, ఎస్ అజయ్, ఎన్ ప్రసాద్, కె రమేష్ బాబు, పి గురు సాయి నవీన్, యం బాబు, ఎన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన మార్పిడి తప్పని సరిగా చేసుకోవాలి : జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు

నక్కపల్లి, మార్చి 26, ప్రభాతవార్త



పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించి ఖరీఫ్ సన్నద్ధత తయారు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు కోరారు. సబ్ డివిజన్ పరిధిలోలో సుమారు 37500 ఎకరాలులో వరి పండిస్తున్నారు. వీటికి ఎప్పటినుండో వున్న పాత రకాల విత్తనాలు అయినా ఆర్‌జిఎల్ 2537 బదులుగా ఎంటియు 1262 మార్టూరు సాంబ, ఎంటియు 1061 ఇంద్ర, ఎంటియు 1064 అమర రకాలను, ఎంటియు 5204 సాంబ మసురికి బదులుగా మార్టెరు సాంబ కొత్త రకాలను ప్రోత్సహించడం ద్వారా తెగుళ్ళు, చీడలను తట్టుకోవడంతో పాటు రైతులకు ఎక్కువ దిగుబడి వస్తాయి. కావున రైతులకు విత్తన మార్పిడిపై అవగాహన కల్పించాలి సూచించారు. ఎరువుల యాజమాన్యంలో నానో యూరియా, నానో డిఏపిలను ప్రోత్సహిస్తూ, ఎరువుల యాజమాన్యం పంటల సిఫార్సు బట్టి రైతులు వాడేలా ప్రోత్సహించాలని కోరారు. రానున్న ఖరీఫ్‌కు గానూ సూక్ష్మ ప్రణాళికతో సన్నద్ధతగా వుండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకులు రవి ప్రకాష్, వ్యవసాయ అధికారులు సౌజన్య, ఉమా ప్రసాద్, ఆది నారాయణ, మోహన్, ఏఈఓలు సత్యనారాయణ, నాయుడు, బాబాజీ, ఎంపిఈఓలు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## భారతీ హెక్సాకామ్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ విడుదల

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

భారతీ హెక్సాకామ్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ బుధవారం ప్రారంభమవుతుంది. ఆఫర్ చేస్తున్న మొత్తం షేర్లను టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (సెల్లింగ్ షేర్‌హోల్డర్) ఒక్కొక్కటి రూ. 5ముఖ విలువ గల ఈక్విటీ షేర్లను 7,75,00,000 వరకు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తోంది. 2024ఏప్రిల్ 2న యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ ఉంటుంది. శుక్రవారం నాడు బిడ్ ఆఫర్ ముగుస్తుంది ఆఫర్‌కి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 542నుంచి రూ. 572 వరకు ఉండేలా నిర్ణయించబడింది. కనీసం 26షేర్లకు బిడ్‌చేయాల్సి ఉంటుంది. ఆ పైన 26షేర్ల గుణకాల్లో బిడ్ చేయాలి. రిజిస్ట్రార్ ఆఫ్‌కంపెనీస్ ఢిల్లీ , హర్యానాకు కంపెనీ మార్చి 22న సమర్పించిన రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ కింద ఈక్విటీ షేర్లు ఆఫర్ చేయబడుతున్నాయి బీఎస్ఈ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా షేర్లు లిస్ట్ చేయపడతాయి.

## పెన్షన్ ఉత్పత్తిలో పెట్టుబడిపెట్టడానికి ఇదే సరైన సమయం

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

భారతదేశంలో వడ్డీ రేట్లు ప్రస్తుత స్థాయిల నుంచి రాబోయే కొద్ది నెలల్లో తగ్గుతాయని పలువురు మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత అందిస్తున్న ప్లాన్‌లో ఐసిఐసిఐప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాకి ఆదరణ ఉంది. కస్టమర్‌లకు ప్రసుతత 7శాతం వడ్డీ రేటు యాన్యుటీ ప్రొడక్ట్‌లో తమ పెట్టుబడిని లాక్ ఇన్ చేసుకునే అవకాశాన్ని కల్పింస్తోంద కాబట్టి ఇప్పుడు యాన్యుటీ ప్రొడక్ట్‌లో ఇన్వెస్ట్ చేయడం కస్టమర్‌లకు ప్రయోజనం చేకూరుస్తుంది. జీవిత బీమా కంపెనీలు మాత్రమే అందించే పెన్షన్ లేదా యాన్యుటీ ఉత్పత్తులు గ్యారెంటీగా క్రమ పద్ధతిలో జీవితకాల ఆదాయాన్ని అందిస్తాయి కొనుగోలు సమయంలో వడ్డీ రేటు లాక్ ఇన్ చేయబడుతుంది పదవీవరమణ పొందిన వారు వడ్డీ రేటు ఒడిదుడు కుల వల్ల ప్రభావితం కాని స్థిరమైన ఆదాయాన్ని ఇష్టపడతారు. వార్షిక లేదా పెన్షన్ ఉత్పత్తులు ఉత్తమ ఎంపిక ఇవి ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటానికి సాధారణ ఆదాయాన్ని అందిస్తాయి మును ్ముందు వడ్డీ రేటు తగ్గుతుందని భావిస్తున్నందున యాన్యుటీ ఉత్పత్తిని కొనగోలు చేసే కస్టమర్లు ప్రస్తుత వడ్డీరేటుతో తమ పెట్టుబడిని లాక్ ఇన్ చేయవచ్చు ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సి యాన్యుటీ ఉత్పత్తులలో ప్రతే ్యకంగా నిలుస్తుంది. ఇది క్రమబద్ధమైన పెట్టుబడులు చేయడం ద్వారా రిటైర్‌మెంట్ ఫండ్‌ను నిర్మించడంలో వినియోగదారులకు సహాయపడుతుంది ఇది పదవీవిరమణ తర్వాత ఖచ్చితంగా స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారిస్తుంది వడ్డీ రేట్లు తగ్గుతాయని అంచనా వేయబడిన తరుణంలో మార్కెట్‌లో ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా ఈ ప్లాన్ వేరియంట్ ఒక ప్రత్యేకమైన ఫీచర్‌ను అందిస్తుంది.

## ఈస్టర్ పండుగకు 'వాల్తేరు సెమెట్రీ'లో ఏర్పాట్లు పూర్తి

జగదాంబ, మార్చి 27, ప్రభాతవార్త



ఈనెల 31 ఆదివారం జరగనున్న క్రీస్తు పునరుత్థాన (ఈస్టర్' పండుగను పురస్కరించుకుని జివిఎంసి సమీపంలో గల వాల్తేరు సెమెట్రీలోని సమాధుల పరిశుభ్రత, విచ్చేసే ఆత్మీయులు, బంధువులకోసం ప్రత్యేకంగా మంచినీటి సౌకర్యం, వాల్తేరు సెమెట్రీలోపల ఉన్న సమాధుల చుట్టుపక్కల ఉన్న డెబ్రీస్ తొలగింపు కార్యక్రమం తదితర అభివృద్ధి పనులను వేగవంతం చేసి నేటికి పూర్తిచేసినట్టు వాల్తేరు సెమెట్రీ అధ్యక్షుడు జార్జిభీడి, కార్యదర్శి డా.జి.మాథ్యూపీటర్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వాల్తేరు సెమెట్రీ, జగదాంబ జంక్షన్లో గల రెజిమెంటల్ సెమెట్రీల లోని డెబ్రీస్ సుమారు వంద లారీలోడ్‌లు తొలగించామని తెలిపారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని వాల్తేరు సెమెట్రీలోపల, బయట విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈస్టర్ రోజున వారి వారి బంధువుల సమాధుల వద్ద ప్రార్థనలు చేసుకోవడం కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈస్టర్ రోజున ఉదయం 5.30 గంటలకు ఉదయకాల ఆరాధన ఉంటుందని, బిజెడ్ఎల్ క్వయర్ బృందంచే క్రైస్తవ మధురభక్తిగీతాలు ఆలపిస్తారని తెలిపారు. భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. నూతన సమాధుల భూమి కోసం అందరూ ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని కోరారు. రెజిమెంటల్ సెమెట్రీలో చుట్టుపక్కల ఉన్న వారు డెబ్రీస్ వేయడం, టాయ్‌లెట్లకు పయోగించడం, వ్యర్థాలు పడివేయడం, బహిర్భూమికి కూడా ఉపయోగించడం కారణంగా పరిశుభ్రం చేయించడం కష్టతరమయ్యిందన్నారు. నిధులు లేని కారణంగా ఎంతో శ్రమించాల్సి వచ్చిందన్నారు. అంతేకాకుండా సమాధులకు స్థలం లేకపోవడంతో ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా, నేటి వరకు నూతన స్థలాన్ని కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఒకే సమాధిలో రెండు మూడు బాడీలను (ఫ్యామిలీగ్రేవ్)లుగా ఉంచాల్సి వస్తుందని ఆవేదనను వ్యక్తం చేసారు. ఈ విషయంను ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువెళ్ళినట్టు తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, మార్చి 27, ప్రభాతవార్త

33బై11 కెవి ఆరిలోవ ఎస్ఎస్ పరిధిలోగల 11కెవి హనుమంతవాక ఫీడర్ మరమ్మత్తులు పనుల నిమిత్తం గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు చినగదిలి, పెదగదిలి, దీనదయాళ్‌పురం, కమర్షియల్ టెక్స్ఆఫీసు, ఎస్సీ కాలనీ, శాలిపేట తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం జరగనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

### ప్రముఖ కళాకారులకు అభినందన సత్కారం

జగదాంబ, మార్చి 27, ప్రభాతవార్త



ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు బుధవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయం కాన్ఫరెన్స్ హాల్లో కెవి మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి, ప్రముఖ నటుడు కె.శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీంతోపాటు 'సాంస్కృతిక రథసారథి' డిసిహెచ్ తిరుపతిరాజు సంస్మరణ దినాన్ని కూడా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు వ్యవహరించగా, గౌరవ ముఖ్యఅతిథులుగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దాడి సత్యనారాయణ, నటుడు, దర్శకుడు డాక్టర్ జిఎస్.ప్రసాదరెడ్డి, చలసాని కృష్ణప్రసాద్, కళాపోషకులు, కళాభిమానులు ఎ.నారాయణరావు, ఎ.బంగారయ్య పాల్గొని ప్రసంగిస్తు కళారంగానికి ప్రోత్సాహించిన మహానుభావుడు స్వర్గీయ డిసిహెచ్ తిరుపతిరాజు అని కొనియాడారు. ఈ దినం ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకల్లో ఆయనను స్మరించుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా నాటకరంగానికి సంబంధించిన ప్రముఖ కళాకారులకు అభినందన వందనం పేరిట ఘనంగా సన్మానించారు. రంగస్థలకళాకారులు శివశ్రీ, ఎంవి.సుబ్రహ్మణ్యం పాల్గొనగా, ఏర్పాటు చేసిన కళాబృందాలచే లఘునాటికలు, జానపద నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్మూర్తి, రంగారావు పాల్గొన్నారు.

## డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన పిఎన్ గాడ్గిల్

జగదాంబ, మార్చి 27, ప్రభాతవార్త

భారతదేశంలో బిఐఎస్ నమోదిత అవుట్‌లెట్‌లకు అతిపెద్ద మార్కెట్ అయిన జనవరి 2024 నాటికి దుకాణాల సంఖ్యపరంగా మహారాష్ట్రలోని అతిపెద్ద వ్యవస్థీకృత జ్యువెలరీ ప్లేయర్‌లలో రెండో అతిపెద్ద పిఎన్ గాడ్గిల్ జ్యువెలర్స్ లిమిటెడ్, దాని డ్రాఫ్ట్ రెడ్‌హెర్రింగ్‌ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది.(డిఆర్‌హెచ్‌పి) మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) వద్ద దాఖలుచేసింది. కంపెనీ యొక్క ప్రారంభ పబ్లిక్ సమర్పణలో రూ.10ముఖ విలువకలిగిన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ రూ.8,500 మిలియన్లవరకు, ఈక్విటీ షేర్ల విక్రయానికి ఆఫర్‌ను కలిపి రూ.2,500 మిలియన్ల వరకు ఉంటుంది. మొత్తం ఆఫర్ పరిమాణం రూ.10 ముఖవిలువ కలిగిన ఈక్విటీషేర్లను కలిపి రూ.11,000 మిలియన్ల వరకు ఉంటుంది.ఐపిఒ ద్వారా సేకరించిన నిధులను మహారాష్ట్రలో 12 కొత్తస్టోర్ల ఏర్పాటుకు కంపెనీ పొందే కొన్ని రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగిచెల్లించడం లేదా ముందస్తు చెల్లింపుకోసం ఖర్చుచేయడంకోసం ఉపయోగించాలని ప్రతిపాదించబడింది.

## ఘనంగా 'కళారంగ భీష్మాచార్యులు' కొసనా వర్ధంతి

జగదాంబ, మార్చి 27, ప్రభాతవార్త



సాంస్కృతిక రంగ నిఘంటువు కొసనాని ఆత్రేయ స్మారక కమిటీ ప్రధానకార్యదర్శి గంటి మురళి అన్నారు. కళారంగ భీష్మాచార్యులు కొసనా 4వ వర్ధంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో కొసనా సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విభిన్న కళల్లో రాణిస్తున్న ఎందరో కళాకారులను తనదైన శైలిలో ప్రోత్సహించిన కొసనా చిరస్మరణీయులని కొనియాడారు. కొసనా తనయుడు కెవిఎంవి బ్రహ్మజీ మాట్లాడుతూసంగీతం,సాహిత్యం, గానం, నృత్యం, నాటకం వంటి రంగాలకు కొసనా కృషిచేసేవారని ఆయన గుర్తుచేసారు. స్వరరంజని సంస్థ అధ్యక్షులు లతారాములు మాట్లాడుతూ లలిత గీతాల అభ్యున్నతికి అహర్నిశలు సేవలందించిన వ్యక్తి కొసనా అని కొనియాడారు. చెన్నాతిరుమలరావు అధ్యక్షతవహించిన కార్యక్రమంలో వైజాగ్‌ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు, కళారంగ ప్రముఖులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిఆర్‌శేఖర్, ఎసి ప్రసాద్, టివిఎల్ ప్రసాద్, కె.రంగారావు పాల్గొని కొసనా సాంస్కృతిక రంగానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ముందుగా కొసనా రాసిన లలిత గీతాలను సత్యనారాయణ, ఇందిరా సాహిణి, నాగలక్ష్మి,లక్ష్మీప్రసన్నలు ఆలపించి అందరి మన్ననలు పొందారు.

## 'డీప్ క్లీనింగ్ లంగ్ వాష్'తో రోగి ప్రాణాలు కాపాడిన మెడికవర్

జగదాంబ, మార్చి 27, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలోనే తొలిసారిగా నగరంలోని మెడికవర్ హాస్పిటల్స్‌లో పల్మనాలజీ వైదు ్యలు ఊపిరితిత్తులకు అరుదైన 'డీప్‌క్లీనింగ్ లంగ్‌వాష్' చేసి రోగి ప్రాణాలను కాపాడారు. ఒడిషా రాష్ట్రం నుంచి 43 ఏళ్ళ మహిళ ఆయాసం, రక్తంలో ఆకిసజన్‌శాతం తక్కువతో మెడికవర్ హాస్పిటల్స్ లో డాక్టర్ సుధీర్‌తలే-కన్సల్టెంట్ పనల్మనాలజిస్ట్‌ను సంప్రదించగా, ఆయన పరీక్షించి బ్రోంకోస్కోపి, సిటి స్కాన్ తదితర వైద్యపరీక్షలు నిర్వహించి ఆమెకు 'ఆల్వియోలార్ ప్రోటీనోసిస్' వ్యాధి ఉందని నిర్ధారించారు. అనంతరం ఆమె సాధారణ అనస్థీషియాతోడబుల్‌లంగ్ వెంటిలేషన్ ద్వారా సుమారు 15 లీటర్లసైలైన్‌తో ఊపరితిత్తులను డీప్‌క్లీనింగ్‌చేసారు. సుమారు నాలుగు గంటలు శ్రమించారు. మూడు రోజులతర్వాత ఆరోగ్యవంతమైన స్థితిలో ఆమెను డిశ్చార్జి చేసారు. అనంతరం డాక్టర్‌ప్రేమ్‌కుమార్, డాక్టర్ సుధీర్‌తలేలు మాట్లాడుతూ పల్మనరీ ఆల్వియోలార్‌ప్రోటీనోసిస్ అనే అరుదైన ఊపరితిత్తుల వ్యాధి కోటి మందిలో ఇద్దరికి చూడ వచ్చన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇటువంటి వ్యాధికి ఈ ప్రక్రియ ద్వారా నయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి వ్యాదులను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా మా బృందం 24 ఇంటు7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈప్రక్రియ విజయవంతంగా సాధించడానికి పల్మనాలజి వైద్యులు డా.సుధీర్‌తలే, డా.మొనీషా, డా.సత్యపద్మజ, డా.స్రవంతి, అనస్థీషియా వైద్యబృందం కలసి కృషిచేసారు.

## ప్రశాంతంగా ముగిసిన పదోతరగతి పరీక్షలు : 12 మంది గైర్హాజర్

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న పదోతరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగాముగిసాయి. ఆఖరు రోజున జరిగిన సోషల్ పరీక్షలకు 12 మందికి విద్యార్ధినీ, విద్యార్థులు గైర్హాజరు అయ్యారని యంఇఒ .2 తూము సూరయ్యరెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 121 మందికి 119 మంది, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నతఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రంలో 63 మందికి 59 మంది, రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 147 మందికి 143 మంది, జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రంలో 123 మందికి 121 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరైనట్లు యంఇఒ వెల్లడించారు. ఈకార్యక్రమంలో యంఇఒ.2 తూము సూరయ్యరెడ్డి, చీఫ్‌సూపరిండెంట్లు కారం శ్రీనివాస్, బి.చిన్నబాబు, మఠం ఆనంద్‌బాబు, కె.వరప్రసాద్ పాల్గొన్నారు. పరీక్షలు ముగిసే వరకూ రాజవొమ్మంగి, జెడ్డంగి పోలీస్‌స్టేషన్ల సిబ్బంది బందోబస్తు, రెండు పిహెచ్‌సిల వైద్యసిబ్బంది వైద్యశిబిరాలను నిర్వహించారు.

## అమీనాబాద్ వైద్యశిబిరంలో 72 మందికి వైద్యసేవలు : డా.నాగార్జున

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గ్రామంలో బుధవారం జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.నాగార్జున ఆద్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డా.నాగార్జున 72 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. గర్భవతులు, బాలింతలు 10 మంది, ఎనిమిది మంది బిపి, నలుగురు సుగర్ రోగులకు పరీక్షలను చేసి ఆరోగ్య జాగ్రత్తలపై డా.నాగార్జున వివరించారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, హెచ్‌వి చిన్నయ్యమ్మ, హెల్త్‌అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, ఎఎన్ఎమ్ డి.మల్లేశ్వరి, ఆశావర్కరు కె.వెంకటలక్ష్మి, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొనిరోగులకు సేవలను అందించారు.

## ఉపాధిహామీ రికార్డులను సిద్ధం చేయండి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ పనుల ప్రగతిపై ఏపిఓ సురేష్‌కుమార్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈనెలలాఖరుకి 6.50 లక్షలు పనిదినాలు పూర్తి చేయాలన్నారు. 3వేల కుటుంబాలకు చేరువలో ఉన్న 100 రోజులు పనిదినాల కల్పన లక్ష్యం పూర్తి అవ్వాలన్నారు. మార్చి 31 తేదీతో ముగుస్తున్న రీత్యా ఏడాది అంతా జరిగిన పనులుపై వర్క్‌వైజ్ ఫైల్‌ను సోషల్ ఆడిట్‌కు సిద్ధం చేయాలన్నారు. ఉపాధిపనులులో నాణ్యత ప్రమాణాలను పాడేరు నుండి వచ్చినజూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసరు వెంకటరమణ ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు వివరించారు. ఈసమావేశంలో ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాసరావు, టిఏలు సుబ్బారెడ్డి, రాజబాబు, శ్రీనివాస్, దుర్గాశ్రీను, లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు సత్యనారాయణ, వీరెడ్డి, జి.డి. యం.ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ రోడ్డు పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారి తనిఖీలు

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం జెడ్డంగి, లబ్బర్తి పంచాయతీల పరిధిలో ఉపాధిహామీ పథకంలో జరిగిన రహదారి పనులను బుధవారం పాడేరు నుండి వచ్చిన జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసరు వెంకటరమణ తనిఖీలను నిర్వహించా రు. రహదారి పొడవు, వెడల్పు, ఎత్తును చూసి కొలతలు వేసారు. యంబుక్‌లో నమోదు చేసిన ప్రకారం పనులు పరిశీలించారు. ఉపాధిహామీ పనుల్లో పాటించాల్సిన క్వాలిటీ, క్వాండిటీపై ఫీల్డ్‌అసి స్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుకు వివరించారు. లబ్బర్తి పంచాయతీలో మూడు, జెడ్డంగి పంచాయతీలో జరిగిన రెండు రహదారుల పనులను జూనియర్ క్వాలిటీ కంట్రోల్‌ఆఫీసరు వెంకటరమణ తనిఖీలు చేసారు. ఈకార్యక్రమంలో జెఇ శ్రీనివాసరావు, టిఏలు శ్రీనివాస్, లక్ష్మమ్మ, బిఎఫ్‌టి శ్రీనివాస్, ఫీల్డ్‌అసిస్టెంట్లు కోపూరి మల్లేశ్వరరావు, ఈకా సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను తెలిపిన 'అకడమిక్ టాలెంట్‌షో'

జగదాంబ, మార్చి 27,ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో ప్రైమరీ నుండి రెండో తరగతి వరకు విద్యార్థులకోసం ప్రత్యేకంగా నిరవహించిన అకడమిక్ టాలెంట్‌షో విద్యార్థుల ప్రతిభను కనబరిచింది. పాఠశాల ఉపాధ్యాయిని తల్లిదండ్రుల సమక్షంలో ఈ ఏడాదిలో చదివిన కొన్ని అంశాలపై ప్రశ్నించగా, విద్యార్థులు ఇట్టే జవాబులు చెప్పి వారి ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవివి సత్యనారాయణ రపారంభించారు. అనంతరం వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విదా ్యర్థుల ప్రతిభకు కొదువలేదని విద్యార్థులను సరైన మార్గంలో నడిపిస్తే ఉన్నత శిఖరాను అధిరోహించడమే కాకుండా పాఠశాలకు ఉన్న ఘనకీర్తిని చాటుతారని తెలిపారు. సందడిగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల వైస్‌ప్రిన్సిపల్‌ఎంఎస్ఎల్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. విశేష ప్రతిభను కనబరిచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు.

## నేడు చికిలింత సచివాలయం పరిధిలో వైద్యశిబిరాలు : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయితీలో గల చికిలింత, కొండలింగంపర్తి గ్రామాల్లో గురువారం వైద్యశిబిరాలు జరుగుతాయని జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామినిప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యపరీక్షలను చేయించుకోవాలని డా.యామిని ప్రియ వెల్లడించారు.

### 30 తేదీన చీడిపాలెంలో వైద్యశిబిరం : డా.కె.ఉషశ్రీ

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామంలో ఈనెల 30 తేదీనవైద్యశిబిరం జరుగుతుందని డా.కె.ఉషశ్రీ తెలిపారు.

## 6 తేదీ నుండి సమగ్ర నిరంతర మూల్యాంకన పరీక్షలు : ఎటిడబ్ల్యుఓ టి.రమేష్

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త

వచ్చే నెల ఆరో తేదీ నుండి 18 తేదీ వరకూ మూడో తరగతి మొదలుకొని తొమ్మిదోతరగతి విద్యార్థులకు సంవత్సర చివర సమగ్ర నిరంతర మూల్యాంకన పరీక్షలు జరుగుతాయని రాజవొమ్మంగి మండల గిరిజన సంక్షేమ సహాయాధికారి టి.రమేష్ తెలిపారు. ఏప్రిల్ 23 తేదీ పాఠశాలలచివరి పనిచేసే రోజు అన్నారు. జూన్ 12 తేదీ నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభమవ్వవచ్చునని రమేష్ వెల్లడించారు.

## చేసిన అభివృద్ధి చూసి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించండి-అయ్యన్న

మాకవరపాలెం మార్చి 27 ప్రభాతవార్త



ప్రతీ గ్రామానికి నేను చేసిన అభివృద్ధి చూసి నాకు ఓటువేయాలని మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపు నిచ్చారు. ఈమేరకు బుదవారం మండలంలోని పైడిపాలలో ఎన్నికల శంఖారంలో భాగంగా పైడిపాల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు సిద్దా ్ధబుబత్తుల రమణ(శ్రీను) అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా పైడిపాల చేరుకున్న అయ్యన్నకు గ్రామస్తులు పైడిపాల మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు వైసిపి పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూనే తన హాయాంలో చేసిన అభివృది గుర్తిచేస్తూ అయ్యన్న ఓట్లు అడిగిన తీరు పైడిపాల ప్రజలను అలోచింపచేసింది. ప్రధానంగా వైసిపి ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వేలో భాగంగా రైతుల భూములకు వేసిన సరిహద్దు రాళ్లపై ముఖ్యమ ంత్రి పేరు వేయడం పట్ల అభ్యంతరం తెలిపారు. ప్రతీ రైతుకి వారసత ్వంగా తన పూర్వికుల నుంచి సక్రమించిన స్వంత భూములకు జగన్మోహన్‌రెడ్డి ఫోటో వేసారంటే వీరి పరిపాలన ఎంత పరాకాస్తకు చేరిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పైడిపాల ప్రాంతానికి నాణ్యమైన రోడ్లు వేసింది అయ్యన్నపాత్రుడే అన్న విషయం గుర్తించాలన్నారు. పైడిపాల మీదగా పాపయ్యపాలెం వరకూ అస్థవ్యస్థంగా ఉన్న చిన్నపాటి దారిని విశాలమైన తారురోడ్డు వేయడం జరిగిందన్నారు. దీంతో రైతులకు ఎంతో మేలుజరిగిన విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. పైడిపాలకు తాను ఏనాడు అన్యాయం చేయలేదని అవసరమైన అభివృద్ధి మాత్రమే చేసారని అది గ్రామస్తులు ఇప్పటికైనా గుర్తిస్తారి అవతో తన విజయానికి సహకరించి మరింత అభివృద్ధి చేసే అవకాసం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పైడిపాల ప్రాంతానికి అయ్యన్నపాత్రుడు చేసిన అభివృద్ధిపై టిడిపి నాయకులు సిద్దామత్తుల శ్రీను సభలో మాట్లాడి ఈసందర్భంగా మరో మారు గుర్తిచేసారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాజాన సూర్యచంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పా త్రుడు టిడిపి నాయకులు వబ్బులరెడ్డి గోవింద రుత్తలశేషుకుమార్ కె.చిరంజీవి పోతలరాంబాబు బిజెపి నాయకులు మఠ్రినాయుడు జనసేన నాయకులు రమణరాజు అధిక సంఖ్యలలో టిడిపి శ్రేణులు మహిళలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అరకు అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాంగిరాజారావు పేరు ఖరారు:

### టిడిపి అరకుఎమ్మెల్యే అభ్యర్థి సివేరిదొన్నుదొరకు టిడిపి అధిష్టాణం బిగ్ షాక్ - చంద్రబాబు స్వయంగా దొన్నుదొరను అభ్యర్థిగా ప్రకటించి అరకు టిక్కెట్ బిజెపి కేటాయింపు - ఊహించని విధంగా బిజెపి అభ్యర్థిగా పాంగి రాజారావు పేరు ఖరారు:

పాడేరు, మార్చి27, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమిలో భాగంగా ఊహించని విధంగా అరకు అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా పాంగి రాజారావు పేరును పార్టీ అధిష్టాణం ఖరారు చేసింది. అయితేఅరకు అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సివేరి దొన్ను దొరను అరకులోయలో తెలుగుదేశం పార్టీ నిర్వహించినరా కదలిరా బహిరంగ సభలో అరకు అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సివేరి దొన్ను దొరను ఖరారు చేస్తూ స్వయంగా టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు ప్రకటించారు. దీంతో అప్పటి నుంచి టిడిపి అభ్యర్థిగా దొన్నుదొర నియోజకవర్గంలో ప్రచారం కూడా నిర్వహిస్తూ వస్తున్న నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా ఎన్డీఎ కూటమిలో భాగంగా అరకు అసెంబ్లీ సీటు బిజెపికి కేటాయించి టిడిపి అభ్యర్థి దొన్నుదొరకు టిడిపి అధిష్టాణం గట్టి షాక్ ఇచ్చింది. అరకు అసెంబ్లీ బిజెపి(ఎన్డీఒ) ఎమ్మెల్యే అభ్యర్థిగా పాంగి రాజారావును బిజెపి అధిష్టాణం ప్రకటించింది. అరకు అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు పేరును ఖరారు చేసి ఇప్పటి వరకూ పాడేరు టిక్కెట్ బిజెపికి కేటాయించనట్టు ప్రచారం జరగటంతో టిక్కెట్ ఆవించిన ఆశావాహుల్లో తీవ్ర నిరాశ మిగిల్చింది. టిడిపి, జనసేన, బిజెపి పొత్తుల్లో భాగంగా పాడేరు సీటు బిజెపికి అధిష్టాణం కేటాయించగా బిజెపికి ఈ నియోజకవర్గంలో సరైన కేడర్ లేదంటూ టిక్కెట్ ఇచ్చినా గెలవడం కష్టం అంటూ టిడిపి అధిష్టాణంకు చెప్పడంతో మళ్లీ ఎన్డీఎ కూటమి పెద్దలు పునరాలోచించి అరకు టిక్కెట్ టిడిపికి,.పాడేరు టిక్కెట్ తెలుగుదేశం పార్టీకి కేటాయించినట్టు తెలుస్తోంది. పాడేరు టిక్కెట్ తెలుగుదేశం పార్టీకి కేటాయించడంతో టిడిపి శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థిగా పేరు ప్రకటించిన సివేరి దొన్నుదొర ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## గీతం ఇంజనీరింగ్ విద్యార్థిని ప్రసన్నకు డాక్టరేట్ ...

### జ్ఞానాపురంకు చెందిన గొలగాని ప్రసన్నకు ప్రశంసల వెల్లువ ...

జ్ఞానాపురం ,మార్చి 27, ప్రభాతవార్త



గీతం ఇంజనీరింగ్ కాలేజీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థిని గొలగాని ప్రసన్న ప్రియకు డాక్టరేట్‌ను వైస్ ఛాన్సలర్ ప్రకటించారు. జ్ఞానాపురం ప్రాంతానికి చెందిన ప్రసన్న ప్రియ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో అనాలసిస్ అండ్ ప్రిడిక్షన్ ఆఫ్ బ్రెస్ట్ క్యాన్సర్‌పై జరిపిన పరిశోదనకు ప్రసన్నకు పిహెచ్‌డి ప్రకటించారు. బ్రెస్ట్ కేన్సర్‌ను ముందుగా గుర్తించేందుకు అవసరమైన ఇంజనీరింగ్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి కేన్సర్ సెల్స్‌ను గుర్తించే అవకాశాలను డాక్టర్ ప్రసన్న కనుగొన్నట్టు యూనివర్సిటీ ప్రకటించింది. మిషన్ లెర్నింగ్ అనే సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మహిళలకు సోకే బ్రెస్ట్ కేన్సర్‌ను గుర్తించి వారి జీవన వైవిధ్య విధానాన్ని అంచనా వేయడంతో పాటు మెరుగైన చికిత్స అందించే వీలు ఏర్పడుతుందని యూనివర్సిటీ పేర్కొంది. ఈమె రూపొందించిన థీసీస్‌ను మలేషియా దేశ యూనివర్సిటీ అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజిల్ యోకోబ్, ఎన్ఐటి రూర్కెల అసోషియేట్ ప్రొఫెసర్ పంకజ్ కుమార్ షా, ఇదే యూనివర్సిటీకి చెందిన అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రత్నాకర్ దాస్‌లు ఎగ్జిమినర్‌లుగా వ్యవహరించారు. జ్ఞానాపురంకు చెందిన డాక్టర్ ప్రసన్నకు అబినందనల వెల్లువ ఏర్పడింది. గ్రామంలో సాదించిన డాక్టరేట్‌తో జ్ఞానాపురం వ్యాప్తంగా ఆనందోత్సవాలు నెలకొన్నాయి.

## కూటమి నాయకులను కలిసిన సీఎం రాజేష్

అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త

తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులను అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూటమి అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు రాజేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. గత రెండు రోజులలో మాజీమంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా దేశం పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్, జనసేన జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా బీజేపీ నాయకులను కలుసుకుని రమేష్ గెలుపు కు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు పార్లమెంటు నియోజకవర్గం లో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి రాజేష్‌కు తెలిపారు. ఈనెల 29న సీఎం రమేష్ అనకాపల్లి విచ్చేసి స్వయంగా అందరినీ కలుస్తారని రాజేష్ తెలిపారు.

## తాబేళ్ల రవాణా గుట్టురట్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ మీదుగా వెస్ట్ బెంగాల్ నుండి చెన్నైకు భారీ ఎత్తున తాబేళ రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న డిఆర్ఐ అధికారులు బుధవారం విశాఖ రైల్వే స్టేషన్లో నిఘా వేసి పెద్ద కన్సైన్‌మెంట్‌ను స్వాధీనం చేసుకున్నారు. షాలిమార్ స్టేషన్ నుంచి ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికుల దగ్గర 396 ఇండియన్ టెంట్, ఇండియన్ రూఫ్డ్, కిరీటం తాబేళ్లను గుర్తించారు. ఈ తాబేళ్లను పశ్చిమ బెంగాల్ నుంచి కొనుగోలు చేసి చెన్నైకి తీసుకెళ్తున్నట్టు అధికారులు విచారణలో తేల్చారు. తాబేళ్ళను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అటవీ అధికారులకు అప్పగించారు. వారిపై వన్యప్రాణి రక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా దక్షిణాది రాష్ట్రాల నుండి ఉత్తరాదికి తాబేళ్లను తరలించే ముఠాలు దొరికాయి. చైనా, థాయిలాండ్, ఫిలిప్పీన్స్, కొరియా, జపాన్, సింగపూర్, వియత్నాం లాంటి ప్రాంతాల్లో తాబేళ్ళ మాంసానికి అధిక డిమాండ్ ఉంటోంది. దాదాపు ఆ దేశాల్లో ఒక్కో తాబేలు బరువును బట్టి 50 డాలర్ల నుండి 150 డాలర్ల వరకు అమ్ముడయ్యే అవకాశం ఉంది. అందుకే ఇటీవలి కాలంలో తాబేళ్లను అక్రమంగా తరలించే ముఠాలు చాలా హుషారుగా అధికారుల కళ్లుకప్పి స్మగ్లింగ్ చేస్తున్నాయి. కానీ తాజా కేసులో డీఆర్ఏ అధికారులు సమాచారం అందిన తర్వాత రంగంలోకి దిగి ముఠా గుట్టురట్టు చేశారు.

## సీఎం రమేష్‌కు ఘన స్వాగతం పలకండి..

అనకాపల్లి, మార్చి 27, ప్రభాతవార్త

ఈనెల 29న అనకాపల్లి విచ్చేస్తున్న బిజెపి నేత, అనకాపల్లి టీడీపీ జనసేన బీజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్‌కు ఘన స్వాగతం పలకాలని కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఒక ప్రైవేట్ హొటల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల శాసనసభ అభ్యర్థులతో పాటు, మూడు పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేది ఉదయం సీఎం రమేష్ హైదరాబాదు నుండి అనకాపల్లి విచ్చేస్తున్నారన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్టులో ఆయనకు స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. అలాగే పార్టీ శ్రేణులు లంకెలపాలెం నుండి ఆయనకు స్వాగతం పలికి అనకాపల్లి వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనకాపల్లిలో భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని చెప్పారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒక్కొక్క నియోజక వర్గాల నుండి 100 కారులలో ఆయనకు స్వాగతం పలికేందుకు తరలిరావాలని కోరారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, పీలా గోవింద సత్యనారాయణ, పైలా ప్రసాదరావు, కెఎస్ఎన్ రాజు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, సుందరపు విజయ్ కుమార్, చింతకాయల విజయ్, మళ్ళ సురేంద్ర, గవిరెడ్డి రామానాయుడు, పివీఎస్ఎన్ రాజు, బత్తుల తాతబాబు, పొన్నగంటి అప్పారావు, పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సవాళ్లు ఎన్నైనా ముందుకే పయనం


వన్నెహ్సోంగీ,

**విజయానికి తొలి మెట్టు కల కనడం, కల కనడం ఎంత తేలికో ఆ కలను నిజం చేసుకోవడం అంత కష్టం. అయితే లక్ష్య సాధన వైపు బలంగా అడుగులు వేసే వారికి కలను నెరవేర్చుకోవడం కష్టం కాదని ఈ ఇద్దరు నిరూపించారు. మిజోరం నేపథ్యంగా చరిత్ర సృష్టించి వార్తల్లో వ్యక్తులుగా నిలిచారు వన్నెహ్సోంగీ, మనీషా పధి..**

మిజోరం శాసనసభ ఎన్నికల్లో జోరం పీపుల్స్ మూమెంట్ ఘనవిజయం సాధించడమనేది రాత్రికి రాత్రే జరిగిన అద్భుతం కాదు. అదృష్టం కాదు. మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), కాంగ్రెస్‌లను దాటుకొని అధికారంలోకి రావడం అంత తేలిక కాదు. అయితే 'జోరం పీపుల్స్ మూమెంట్' ఎప్పుడూ ధైర్యాన్ని కోల్పోలేదు. మనకంటూ ఒక రోజు తప్పకుండా వస్తుంది. అని గట్టిగా అనుకుంది. సరిగ్గా ఇదే స్ఫూర్తి వన్నెహ్సోంగిలో కనిపిస్తుంది. చలాకీగా, నవ్వుతూ, నవ్విస్తూ కనిపించే వన్నెహ్సోంగి రాజకీయ, సామాజిక సంబంధిత విషయాలను మాట్లాడుతున్నప్పుడు మాత్రం ఈ అమ్మాయి ఆ అమ్మాయి ఒకరేనా అన్నట్లుగా ఉంటుంది. బలమైన రాజకీయ అభిప్రాయలు ఉన్నవారికి సైద్ధాంతిక పునాది కూడా ముఖ్యం. కాలేజీ రోజుల నుంచే రాజకీయ దిగ్గజాలతో మాట్లాడడం, ఎన్నో పుస్తకాలు చదవడం ద్వారా ఎన్నో విషయాలపై సాధికారత సాధించగలిగింది వన్నెహ్సోంగి. హైస్కూల్ రోజుల నుంచి మొదలు మేఘాలయా రాజధాని షిల్లాంగ్ లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ చేసిన సమయం వరకు వన్నెహ్సోంగి ఎప్పుడూ విన్న మాట, బాధ పెట్టినమాట.. రాజకీయాలు మహిళలకు తగనివి. రాజకీయాల్లోకి వచ్చినా రాణించలేరు. ఈ భావన తప్పు అని నిరూపించడానికి క్రియాశీల రాజకీయాల్లోకి రావాలనే కోరిక ఆమె మనసులో బలంగా పడింది. రేడియో జాకీగా, టివి ప్రెజెంటర్‌గా పని చేసిన వన్నెహ్సోంగి ఆ తరువాత రాజకీయాల్లోకి అడుగు పెట్టింది.

రాజకీయాలు అంటే టివి మైక్ ముందు మాట్లాడినంత తేలిక కాదు అని ముఖం మీదే అన్నారు చాలామంది. వారి మాటలతో డీలా పడలేదు వన్నెహ్సోంగి, తమ మీద తమకు నమ్మకం ఉన్న వారి దగ్గర ఢీ అంటే ఢీ అనే ధైర్యం ఉంటుంది. ఆ ధైర్యంతోనే తొలిసారిగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి కార్పోరేటర్‌గా గెలిచింది. విశాల రాజకీయ ప్రపంచంలో కార్పొరేటర్‌గా గెలవడం చిన్న విజయమే కావచ్చుగానీ ఆ విజయం తనకు అపారమైన ధైర్యం ఇచ్చి - యస్.నేను సాధించగలను అని ముందుకు నడిపించింది. మిజోరంలోని బజ్వాల్ సౌత్-3 నియోజక వర్గం నుంచి 1,414 ఓట్ల మెజార్టీతో గెలిచిన బారల్ వన్నెహ్సోంగి సంకల్పబలం ఉండాలే గానీ మన కలల సాధనకు జెండర్ అనేది ఎప్పుడూ అవరోధం కాదు అంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌తో ఎంతోమందికి చేరువ అయింది మన్నెహ్సోంగి, ఇన్‌స్టాగ్రామ్ అనేది ఆమె ఇంటి పేరుగా మారింది ఇన్‌స్టాలో ఆమెకు మూడు లక్షల వరకు ఫాలోవర్‌లు ఉన్నారు.

**ఎడిసి మనీషా ..**


మనీషా పధి..

చిన్నప్పుడు తండ్రి యూనిఫాంను పోలిన డ్రెస్ ధరించి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా తెగ హడావిడి చేసింది మనీషా. అద్దంలో తనను తాను చూసుకుంటూ మురిసి పోయింది. తండ్రి నడకను అనుకరించింది. ఆ రోజు తమ ముద్దుల బిడ్డను చూస్తూ తెగ నవ్వుకున్న మనీషా తల్లిదండ్రులు, ఇప్పుడు కుమార్తె ఉన్నతిని చూసి గర్విస్తున్నారు. స్క్వాడ్రన్ లీడర్ మనీషా సాధి మిజోరం గవర్నర్ సహాయకురాలి (ఎడిసి)గా నియామకం అయింది. మన దేశంలో గవర్నర్‌కు ఎయిడ్-డి-క్యాంప్ (ఎడిసి)గా నియామకం అయిన ఫస్ ఉమన్ ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది..

మనీషా పది స్వస్థలం ఒడిషా రాష్ట్రంలోని బెర్హంపూర్, తల్లి గృహిణి, తండ్రి మనోరంజన్ పధి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యాడు. చిన్నప్పటి నుంచే చదువులో ముందుండేది మనీషా. చదువుకు తగ్గ ధైర్యం ఉండేది. తండ్రిలాగే 'ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్' కావాలని చిన్నప్పటి నుంచే కలలు కననది. చిన్నప్పుడు తండ్రి యూనిఫామ్‌ను పోలిన డ్రెస్‌ను ధరించి సందడి చేసేది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ చేసిన మనీషా ఆ తరువాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరింది. గతంలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్-బీదర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్-పుణె చివరగా భటిండాలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పనిచేస్తుంది. ఎడిసిగా మనీషా పధి నియామకం ఒక మైలురాయి మాత్రమే కాదు. లింగ వివక్షతను కాలదన్ని వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్న మహిళా శక్తికి నిదర్శనం. ఈ అద్భుత విజయాన్ని సెలబ్రేట్ చేసుకుందాం. అన్ని రంగాల్లో మహిళా సాధికారతను కొనసాగిద్దాం అని వ్యాఖ్యానించారు మిజోరం గవర్నర్.

'ఎయిడ్-డి-క్యాంప్ అనేది సాయుధ దళాల్లో ఉన్నత స్థాయి అధికారిణి సహాయపడే అధికారి హోదాను సూచిస్తుంది. మన దేశంలో ఎయిడ్-డి-క్యాంప్ గౌరవప్రదమైన హోదా. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్.. మొదలైన వాటిలో సర్వీస్ చీఫ్‌లకు సాధారణంగా ముగ్గురు ఎయిడ్-డి-క్యాంప్‌లు ఉంటాయి. రాష్ట్రపతి ఆర్మీ నుంచి ముగ్గురు, నేవీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం అయిదుగురు ఉంటారు. ఇక రాష్ట్ర గమర్నర్‌లకు ఇద్దరిని నియమిస్తారు.

**.. మా కూతురు మా శక్తి...**

మనిషా పధి తల్లిదండ్రులు ఒడిషాలోని భువనేశ్వర్‌లో నివాసం ఉంటున్నారు. తమ కుమార్తె మిజోరం గవర్నర్ ఎడిసిగా నియామకం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2015లో ఫస్ట్ పోస్టింగ్ నుంచి ఇప్పటి వరకు విధి నిర్వహణకు సంబంధించి ఎంతో అనుభవాన్ని సొంతం చేసుకుంది. ఆ అనుభవమే మనీషాను ఎడిసిగా నియామకం అయ్యేలా చేసింది. మనిషా తల్లిదండ్రులుగా ఈ నియామకం విషయంలో సంతోషిస్తున్నాం. గర్విస్తున్నాం అంటున్నాడు మనీషా తండ్రి మనోరంజన్ పధి.

చదువు విషయంలో, వృత్తి విషయంలో మనీషా మమ్మల్ని సంతోషానికి గురి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఇప్పుడు మాత్రం నా సంతోషాన్ని వ్యక్తీకరించడానికి మాటు రావడం లేదు. మా అమ్మాయి చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో పెరిగింది అంటుంది మనీషా తల్లి. తన కలను నిజం చేసుకోవడానికి సొంత ఊరు దాటి బయటి ప్రపంచంలోకి అడుగు పెట్టినప్పుడు మాతో పాటు మనీషాకు ఎంతో మంది నిరుత్సాహపరిచే మాటలెన్నో చెప్పారు. మనీషా ఒక్క నిమిషం కూడా అధైర్యపడింది లేదు. అలాంటి మాటలను పట్టించుకోవద్దని మేము గట్టిగా చెప్పే వాళ్లం, అమ్మాయిల కెరీర్ డ్రీమ్స్‌కు తల్లిదండ్రులు అండగా నిలబడితే వారు అద్భుత విజయాలు సాధిస్తారు. తల్లిదండ్రులు గర్వపడేలా చేస్తారు అంటున్నాడు మనోరంజన్ పధి. మనీషా పధి తల్లి దండ్రులకు ఎన్నో ఫోన్ కాల్స్ వసేనతన్నాయి వాటి సారాంశం మీ అమ్మాయి బంగారం. ▫

# మెరుపునిచ్చే సహజ స్క్రబ్



**పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. కాబోయే వధువులు షాపింగ్‌లూ, స్నేహితులతో పార్టీలూ అంటూ తరచూ బయటే తిరగాల్సి వస్తుంది. దీంతో తీరా వివాహ సమయానికి ముఖం కళావిహీనంగా మారుతుంది.** ఇలాంటప్పుడు చర్మం పునరుత్తేజం పొందడానికి ఈ సహజ స్క్రబ్‌లు మేలు చేస్తాయి.

- ఎండ ప్రభావానికి చర్మం నిర్జీవంగా మారిందా? కప్పు అరటిపండు గుజ్జుకి చెంచా చక్కెర కలిపి ముఖానికి రాసి రుద్దండి. ఇలా పది నిమిషాలు చేసి శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,ఇ పొటాషియం వంటి పోషకాలు చర్మంపై మృతకణాలను తొలగించి మృదువుగా మారుస్తుంది.
- రెండు చెంచాల కాఫీ పొడిలో కాస్త తేనె కలిపి ఓ పదినిమిషాల పాటు ముఖాన్ని రుద్దండి. కాఫీ స్కబ్ ముఖంపై ఉన్న దుమ్మై ధైళీ మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేసి, ప్రకాశవంతంగా మారుస్తుంది.
- రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌లో కాసిని పాలు, తేనె, గులాబీనీళ్లు కలిపి ముఖానికి రాయాలి. మునివేళ్లతో కనీసం పది నిమిషాలైనా రుద్దిచల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడంవల్ల మొటిమలు, మచ్చలు తగ్గ చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
- కప్పు కలబందలో రెండు చెంచాల చక్కెర, నిమ్మను కలిపి ముఖానికి స్క్రబ్ చేయాలి. ఇది కంటికింద నల్లటి వలయాలను దూరంచేసి, చర్మాన్ని తేమగా ఉంచుతాయి. ▫

# గిన్నె మాడిందా..



వంటచేసేటప్పుడు కొన్నిసార్లు పాత్రలు మాడిపోవడం సహజం. ఇవి ఓ పట్టాన వదలవు కూడా. ఈ చిట్కాలతో వాటిని మెరిసేలా చేసేయొచ్చిలా..

- నిమ్మలోని ఆమ్లాలకు మరకల్ని తొలగించే గుణం ఉంది. నిమ్మచెక్కను ఉప్పులో అది.. నానబెట్టిన పాత్రలను రుద్దాలి. మూడు నిమిషాల తరవాత శుభ్రం చేస్తే మరకలు వదులుతాయి.
- మాడిన గిన్నెను స్టౌవ్ మీద పెట్టి అందులో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి అది కరిగే వరకూ మరిగించాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్దితే మాడిన మరకలు కనిపించవు. ▫
- బేకింగ్ సోడాను నీటిలో కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని మాడిన గిన్నెలకు పట్టించి పది మరకలు సులభంగా వదిలిపోతాయి.

# డ్యాన్స్ నగల సింగారాలు






ఈ కాలపు అమ్మాయిల అభిరుచుల్ని ఆకళింపు చేసుకొని విభిన్న రకాలైన నగలు రూపొందిస్తున్నారు డిజైనర్లు. ఇలా ప్రత్యేకమైన థీమ్స్‌తో రూపొందించిన ఆయా నగలు కూడా అతివల మనసు దోచుకుంటున్నాయి. ఈ క్రమంలోనే డ్యాన్సింగ్ థీమ్‌తో రూపొందించిన ఆభరణాలూ మగువల్ని నలుగురిలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించేలా చేస్తున్నాయి. బుట్టబొమ్మలా డ్యాన్స్ చేస్తున్నట్లుగా రూపొందించిన చెవిదిద్దులు, పెండెంట్స్, బ్రూచ్ పిన్స్, ఉంగరాలు, బ్రేస్‌లెట్ బ్యాంగిల్స్. వంటివెనోనన ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు డిజైనర్లు. వీటిలోనూ రోజ్‌గోల్డ్‌తో పూత పూసినవి, రంగురంగుల రాళ్లు/ముత్యాలు/నవరత్నాలు.. వంటివి పొదిగినవి, క్లాత్ జ్యువలరీ తరహావి.ఇలా విభినన డిజైన్లలో రూపొందించిన ఈ నగలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అటు సంప్రదాయ దుస్తుల పైనే కాదు..ఇటు ట్రెండీ అవుట్‌ఫిట్స్ పైనా ఇట్టే నప్పుతోన్న ఈ నగల్ని ఇష్టపడని అమ్మాయి ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి కొనినన స్టైలిష్ డ్యాన్సింగ్ జ్యువలరీ పీసెస్‌పై మీరూ ఓ లుక్కేసేయండి.









**చెలి చిట్కా**

అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు. ▫

# వెంటనే చికిత్స చేయించండి..


**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**



ప్రశ్న : మా అమ్మాయి వింతగా ప్రవర్తిస్తోంది. ఎవరో తనను గూర్చి మాట్లాకుంటున్నారు అంటుంది. చుట్టూ ఎవరూ కనిపించకపోయినా వారి మాటలు వినిపిస్తున్నాయని చెపుతున్నది. ఎక్కడో దాక్కుని ఉన్నారు అని వాదిస్తుంది. అలాగే తనను ఎవరో రహస్యంగా ఫోటోలు, వీడియోలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని భయపడుతున్నది. తన సెల్ ఫోన్‌లోనే మైక్రో కెమెరాలు అమర్చి ఉంటారని అపోహపడుతున్నది. తన సెల్ ఫోన్ కెమెరాకు స్టిక్కర్ అంటించింది. వంటగది, స్నానాల గదిలో కిటికీలు, వెంటిలేటర్లను మూసివేస్తుంది. స్నానం గదిలో లైట్లు ఆర్పేసి చీకటిలో స్నానం చేస్తుంది. ఇవన్నీ అర్థం లేని మాటలు అంటే నమ్మడం లేదు. తనకు వినిపిస్తున్నాయని అంటోంది. ఆమెను ఎలా మార్చాలో అర్థంకావడం లేదు. ఆమె వయస్సు 18 యేళ్లు, ఇంటర్ మీడియట్‌లో చాలాబాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నది. ఐఐటిలో సీటు తెచ్చుకోవాలన్న లక్ష్యంతో చాల కష్టపడింది. అయితే అక్కడ సీటు రాకపోవడంతో పేరున్న ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్‌లో తన సామర్థ్యం నిరూపించుకుని ఎంటెక్ అయినా ఐఐటిలో చదవాలన్న పట్టుదలతో చదువుతున్నది. అయితే గత ఆరునెలల నుంచి ఈ సమస్యతో బాధపడుతున్నది. ఈ ఆరునెలల్లో ఆమె పదికిలోల బరువు తగ్గింది. దిగులుగా ఉంటోంది అందరితో కలవడానికి సంకోచిస్తోంది. ఈ పరిస్థితులో ఆమెను మార్చడం ఎలాగో తెలపండి.

**- ఒక సోదరి, విశాఖ పట్నం**

జవాబు : అమ్మా మీ అమ్మాయి భ్రమలు, భ్రాంతులకు గురవుతున్నది ప్రధానంగా శ్రవణ భ్రాంతి సమస్యతో బాధపడుతున్నది ఇది ఒక మానసిక రుగ్మతగా గుర్తించాలి. అలాగే ఇతర మానసిక రుగ్మతల్లో ఒక లక్షణంగా భావించాలి. క్లినికల్ సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టు పూర్తి పరీక్షలు చేస్తే తప్ప ఖచ్చితమైన రుగ్మత ఏది అన్నది చెప్పడం కష్టం. అయితే అవగాహన కోసం ఈ రుగ్మతలను గూర్చి వివరించే ప్రయత్నం చేస్తాను. వాస్తవంగా లేనివి వినిపించడం అనిపించడం, కనిపించడం లాంటి సమస్యలను భ్రమలు, భ్రాంతులు అంటారు. కొందరిలో ఈ సమస్యలు మాత్రమే ఉంటాయి. ఇతర రుగ్మతలు ఉండక పోవచ్చు. మరి కొందరిలో స్కిజోఫ్రెనియా, బైపోలార్ డిజార్డర్ లాంటి సమస్యలు ఉండే అవకాశం ఉంది. కొందరిలో వినికిడి సమస్య వల్ల కూడా ఇలాంటి శబ్దాలు వినిపించవచ్చు. అమెరికలో ఐదు శాతం మందికి పైగా శ్రవణ భ్రాంతులతో బాధపడుతున్నట్టు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో కూడ ఒక శాతం మంది ఉండవచ్చని భావిస్తున్నారు. అతి కొద్ది మంది డిప్రెషన్ బాధితుల్లో కూడ భ్రమలు, భ్రాంతులు తలెత్తే అవకాశం ఉంది. విపరీతంగా తాగే వారిలోను భ్రమలు, భ్రాతులు కలుగుతుంటాయి. సహజంగా దీర్ఘకాలిక నిద్రలేమి మానసిక ఒత్తిడి, డిప్రెషన్ లాంటి సమస్యలు భ్రాంతులకు మూలంగా ఉంటాయి. అలాగే హార్మోన్లు లోపం వల్ల సంభవించవచ్చు. బాగా వృద్ధులు అయిన వారిలోను భ్రవాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్‌గా ఇవి సంభవించవచ్చు. అయితే మీ అమ్మాయి కేవలం శ్రవణ భ్రాంతులకు గురవుతున్నదని భావించవలసి ఉంది. ఆమె ఐఐటిలో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో రాత్రి పగలు విరామం విశ్రాంతి లేకుండా చదివి ఉంటుంది. రాత్రుల్లో కూడ ఎక్కువ సమయం మేల్కొని చదివి ఉంటుంది. ఆఖరికి ఆమె అనుకున్న లక్ష్యం సాధించలేక పోయింది. నిద్రలేమి వల్ల ఒత్తిడి పెరిగి నాడీవ్యవస్థ దెబ్బతిన్నదని భావించాలి. చాలా రుగ్మతలకు నిద్రలేమి కారణం అవుతుంది. ▫

**వ్యథ**

# 'రసబలీ' మిఠాయి



ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాలు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. ▫

# వైద్యులకే వైద్యుడు..



మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును.

ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్ని తెలుసుకోలేకపోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రులందు సుఖంగా నిద్రించసాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్ గోండ్కరుకు చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్టరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారామాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డనుంచి, ధునికి ఎదురుగా గల సాయి ఫొటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ. ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతా పూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

**- యం.పి.సాయినాథ్**

**ఆధ్యాత్మికం**

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గిజబలో శివాలయ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు



గరుగుబిల్లి, మార్చి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని గిజబ గ్రామంలో శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గిజబ గ్రామం ముంపునకు గురికావడంతో గ్రామం సమీపంలో పునరావసం కల్పించారు. ఈ మేరకు గ్రామం సమీపంలో నూతనంగా శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మాణం పనులు పూర్తి కావస్తుండటంతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించనున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల బాగ్యలక్ష్మీ, ఎంపిటిసి సభ్యుడు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణమూర్తి నాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యుడు మండల శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి దాతలు తమవంతు సహయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులు కోరారు.

## జగనన్న మా నమ్మకం

### వైసీపీ గెలుపే ప్రజల లక్ష్యం : ఎంపి బెల్లాన

రామభద్రపురం, మార్చి 27 ప్రభాతవార్త



మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు, ఇచ్చిన హామీలను శత శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక మండల పరిధిలోని బూసాయివలస గ్రామంలోని ప్రైవేటు పంక్షన్ హాల్‌లో జరిగిన మండల స్థాయి వైకాపా యువజన విభాగం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేసార్వత్రిక ఎన్నికల్లో నమ్మకమే ప్రధాన అజెండా అని, ఆ దిశగా ప్రజలందరూ సిద్ధమై జగనన్నని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాలని, ఆ దిశగా యువత ఐక్యంగా పని చేస్తూ ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. వలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి జగనేనన్నారు. ఈ నియోజకవర్గంలో రాజులకు, రైతు బిడ్డలకు జరుగుతున్న ఈ పోటీలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న వారికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి చిన అప్పలనాయుడు, వైకాపా కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం : వైస్ ఎంపిపి

శృంగవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలోని రేవళ్లపాలెం గ్రామానికి చెందిన చిటికిరెడ్డి అర్జున కుటుంబానికి వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. బుఏధవారం ఉదయం గ్రామంలో అనుకోకుండా అగ్ని ప్రమాదం చోటు చేసుకుండటంతో అర్జున ఇల్లు మంటల్లో పూర్తిగా దహనమైంది. ఇంట్లో ఉన్న సామాగ్రి అంతా అగ్నికి ఆహుతైంది. దీంతో అర్జున కుటుంబం వీధిన పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి సుధారాణి వెంటనే సంఘటన స్థలానికి చేరుని అర్జున కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా ఆర్థిక సహయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ సంతోష్‌కుమారి, ఎంపిటిసి వాకాడ సింహచలం, స్థానిక నాయకులు రామకృష్ణ, సతీష్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

గరివిడి, మార్చి 27 ప్రభాతవార్త



సినీ కథానాయకుడు రామ్‌చరణ్‌తేజ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త విసినిగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేసి ఆనందం పంచుకున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు, చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక బాపూజీ వృద్ధాశ్రమంలో గల వృద్దులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించి అభిమానులు పెద్ద పెట్టున జై రామ్‌చరణ్ అంటూ నినదించారు. స్థానిక జనసేన నాయకులు సిడగల రామచంద్రరావు, శంకర్, జడ్డు ఆదినారాయణ, డబ్బాక అచ్చంనాయుడు, తెలుగుదేశం నాయకులు వెంకట్రరావు, రామారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ సహయకులకు ఘన సత్కారం

బాడంగి, మార్చి 27 ప్రభాతవార్త



బుధవారం స్థానిక బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించబడుతున్న సహిత క్లబ్ ద్వారా దివ్యాంగ విద్యార్థుల అవసరాలను తీర్చడంలో ప్రధానంగా మధ్యాహ్న భోజనం, ఆటలు, సాంస్కృతిక కార్యక్ర మాలలో పాల్గొనేటట్లు ప్రోత్స హించడం ఇంటి నుంచి పాఠశాలకు, పాఠశాల నుంచి ఇంటికి తీసుకురావడంలో చదువులో సందేహాలను నివృత్తిలో, ఎఫ్ఎ, ఎస్ఎ పరీక్షలు రాయటంలో సహయకులుగా, ఇటీవల పనిచేసిన సాధారణ విద్యార్థులు హరిప్రియ, గీతక, కుసుమ ప్రియ, దామని, తులసి, సురేష్, ప్రేమ్‌కుమార్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి గెలిపించాలి : ఎంపీ, ఎమ్మెల్యే

దత్తిరాజేరు, మార్చి 27 ప్రభాతవార్త



అభివృద్ధిని చూసి వైసీపీని మళ్ళీ గెలిపించాలని ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పిలు పునిచ్చారు. బుధవారం విజయ రాంపురం, షికారుగంజి, రామ చంద్రపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి గుడిలో కొబ్బరికాయ కొట్టి స్వామి ఆశీస్సులు పొంది ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ నాయకులూ ఇంటింటికి వెళ్ళి సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, అలాగే ఎంపిగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సభలో ఎంపి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇటువంటి పరిపాలన ఏ ముఖ్యమంత్రి చేయలేదని, ఎంతో మంది సీఎంలు మీరే చూశారని అంటూ రాష్ట్ర శ్రేయస్సు ను కాంక్షించే సీఎం జగన్‌ని చూసి వైసీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆయన్ను మళ్ళీ సీఎంగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే వాలంటీర్‌లను ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజలను మోసం చేసే పార్టీ టీడీపీయేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపిపి బండి అప్పలనాయుడు, ప్రభూజీ, నారాయణమూర్తిరాజు, మండల పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున, పిఎసిఎస్ చైర్మన్ సుమల శ్రీనివాసరావు, ఎ.ఎం.సి వైస్ చైర్మన్ మండల శ్రీను, సర్పంచ్ సింహచలం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ సీఎం జగనే : డిప్యూటీ సీఎం

సాలూరు, మార్చి 27 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని, అలాగే ప్రజలకు ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీని వీడి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వంద కుటుంబాలను డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర సాధరంగా వైసీపీలోకి ఆహ్వానించారు. బుధవారం ఉదయం వైసిపి పట్టణ అద్యక్షుడు వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో 13 వార్డు బోను వీధికి చెందిన టీడీపీ సీనియర్ లీడర్ గొర్లె మధుతో పాటుగా పలువురు రాజన్నదొర సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పార్టీలో చేరిన లీడర్ గొర్లె మధుకి అలాగే వంద కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు. పలు రకాలుగా నిర్వహిస్తున్న సర్వేల్లో వైసిపి చాలా పటిష్టంగా ఉందని, భారీ మెజారిటీతో గెలిచి మళ్ళీ జగన్ సీఎం అవడం ఖాయమని ఘంటా పథంగా చెబుతున్నాయని స్పష్టం చేశారు. చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, గిరి రఘు, గొర్లె జగన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం : ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ, మార్చి 27 ప్రభాతవార్త



విద్య, వైద్య రంగాలలో సీఎం జగన్మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం వేపాడ మండలం వల్లంపూడి గ్రామంలో నిర్వహించిన మండల బూత్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడు ఏ ప్రభుత్వం చేయని కార్యక్రమాలు సీఎం జగన్ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా మౌళిక సదుపాయాలు, మానవవనరుల అభివృద్ధి మీద పెట్టుబడి పెట్టారని తెలిపారు. రెండేళ్ళుగా కరోనా ఉన్నా అనీన రంగాలలో ఆద్భుతమైన ప్రగతి సాదించిన జగనన్నను సీఎం చేసుకోవడానికి మనం అందరం కృషి చేయాలని కోరారు. అలాగే ఎన్నికల కమిషన్ ఇచ్చిన రూల్స్ పాటిస్తూ మీ గ్రామాలు, మీ బూత్‌లలో జగనన్న పెట్టిన పథకాలు అమలు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేయాలని కోరారు. అలాగే జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేయడానికి కడుబండి శ్రీనివాసరావుని ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపి చేయడానికి మేము సిద్ధం మా బూత్ సిద్ధం అంటూ నినాదంతో సమావేశం ముగించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ శానపతి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్మూలూరి జగన్నాథం, మండల జేసీఎస్ ఇనచార్జి భోజంకి శ్రీను, మండల యువజన అధ్యఒఉడు ఉగ్గిన శ్రీను, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యుడు, సచివాలయం కన్వీనర్లు, సోషల్ మీడియా కో కన్వీనర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## జీడి రైతులకు మద్దతు ధర ఇచ్చి రైతులకు ఆదుకోండి

కురుపాం, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలో జీడి పంటలకు మద్దతు ధర ఇచ్చి గిరిజన రైతులను ఆదుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోరాడ ఈశ్వరరావు కోరారు. బుధవారం మండలంలో జీడి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షభావం వల్ల పంట పూర్తిగా పాడైపోయిందని దీనిపైన గిరిజనులు జీవనం సాగిస్తున్నారని కాబట్టి క్వింటాలకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఎం పార్టీ సభ్యుడు కోరారు.

## రానున్నది కూటమి ప్రభుత్వమే : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో మరో యాభై రోజుల్లో రానున్నది టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వమేనని ఎస్.కోట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలితకుమారి తెలిపారు. బుధవారం ఎస్.కోట నియోజకవర్గంలోని జామి నుంచి కోళ్ళ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఆమె జామిలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఎల్లారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోళ్ళ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల అవినీతి, ఆరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో విధాలుగా హింసలు, ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. జామి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అదితి విజయలక్ష్మిని గెలిపించండి

విజయనగరం అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి గజపతిరాజు సూచనల మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 26వ డివిజన్‌లో డ్వాక్రా సంఘాల మహిళలతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్న ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాత మహిళలకు గుర్తింపు వచ్చిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబునాయుడు ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నారన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారని తెలిపారు. చంద్రబాబునాయుడు గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చి మహిళలను మరింత ప్రోత్స హించారన్నారు. మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఉమ్మడిగా ప్రకటించిన కళలకు రెక్కలు అనే సరికొత్త పథకం గుర్తించి ఇంటర్ పాసైన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు అందించడం ఈ పథకం ప్రదాన లక్ష్యమన్నారు. మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపించే విజనరీ లీడర్ చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి అదితిగజపతిరాజుకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ సభ్యులు పత్తిగిళ్ల సూర్యకుమారి, చెన్నా రూపవాణి, విజ్జపు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన కళాసీ సంఘాలు

బొబ్బిలి, మార్చి 27 ప్రభాతవార్త



బొబ్బిలి కళాసీ సంఘాలు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన సమక్షంలో టీడీపీలో చేరాయి. బుధవారం స్థానిక కోటలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బొబ్బిలి కళాసీ యూనియన్ అద్యక్షుడు, 13 కళాసీ సంఘాల నాయకుడు పైల రామకృష్ణ ,పిరిడి అప్పారావు, ఎరబాల అప్పారావు, ఆద్వర్యంలో 250మంది కళాసీలు బేబినాయన సమక్షంలో పార్టీ కండువా కప్పుకొన్నారు. వచ్చే ఎన్నికల్లో బొబ్బిలి కళాసీలు టీడీపీ గెలుపునకు కృషిచేస్తామని సంఘాల నాయకులు ఈ సందర్భంగా బేబీనాయనకు తెలిపారు. వీరికి బేబినాయన కృతజ్ఞతలు తెలియజేసారు.

## రామ్‌చరణ్ పుట్టిన రోజుకు రక్తదాన శిబిరం

బొబ్బిలి, మార్చి 27 ప్రభాతవార్త



బొబ్బిలి మెగా ప్యాన్స్ ప్రెసిడెంట్ లంక రమేష్ అద్వర్యంలో 72మంది యువకులు రక్తధానం చేశారు. స్థానిక విజేత స్కూల్‌లో ఆవేర్ ఫౌండేషన్ అద్యక్షుడు పెద్దింటి మనోజ్ తోపాటు మెగా స్టార్ కుమారుడు రామ్‌చరణ పుట్టిన రోజు పురస్కరించుకుని పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్టచేసి పుట్టిన రోజు ఘనంగా నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## జనసేన ఆధ్వర్యంలో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

విజయనగరం అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త



సినీ హీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను బుధవారం విజయ నగరంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో కేక్‌కటింగ్, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అలాగే విజనయగరం పట్టణ నిరాశ్రయులై వితరణ చేశారు. వసతి గృహంలో అల్పాహారాన్ని వితరణ చేశారు. అనంతరం రామ్ చరణ్ భర్తడే వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో రామ్‌చరణ్ అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా మెగా సోల్జర్స్, జిల్లా చిరంజీవి యువత, అంజనిపుత్ర చిరంజీవి, బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు జనసేన నేత గురాన అయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన రామ్‌చరణ్ గేమ్‌చెంజర్‌గా తయారయ్యారన్నారు. తన నటనతో ఇండియన్ బాక్స్‌ఫీసు వద్ద తుఫాన్ క్రియేట్ చేస్తున్నారన్నారు. చిరంజీవి చారిటబుల్‌ట్రస్టు బాధ్యతలను రామ్‌చరణ్ తీసుకున్నారన్నారు. చిరంజీవి నటించిన సినిమాలకు సంబంధించి విశేషాలు, ఆయన చేసిన సేవా కార్యక్రమాలు తెలియజేసేలా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత పిళ్ళా విజయ్‌కుమార్, జనసేన నేత ఆదాడ మోహనరావు, డి.రామచంద్రరావు, టి.రామకృష్ణ, దుప్పాడ జ్యోతి, పితాన లక్ష్మి, పలువురు రామ్‌చరణ్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగ క్రీడాకారులకు సాయం చేసిన సిరిసహస్ర

విజయనగరం అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త



ఈ నెల 29,30 తేదీల్లో జైపూర్ (రాజస్థాన్)లో జరగబోవు విభిన్న ప్రతిభావంతుల 12వ పారా వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పారా వాలీబాల్ పోటీల్లో పాల్గొనడం కోసం విజయనగరం జిల్లా నుంచి విభిన్న ప్రతిభావంతులైన యనమల రామయ్యమ్మ, మీసాల ఆదిలక్ష్మి, చుక్క కన్నతల్లి, పట్నాల రాధ, మురళి, శ్రీను వంటి క్రీడాకారులు బయలుదేరే నేపథ్యంలో జిల్లాపరిషత్ చైర్మన్ కుమార్తె చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్రను కలిసి తమ విషయాన్ని తమ ప్రతిభావంతులు తెలియజేయడంతో తక్షణమే ఆమె రవాణా ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆమె క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విజయనగరం జిల్లా నుంచి ఈ పోటీల్లో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పాల్గొంటున్న క్రీడాకారులంతా గెలుపుతో తిరుగు ప్రయాణం చేపట్టాలని దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు దవడ కొండబాబు, పలువురు విభిన్న ప్రతిభావంతులు కూడా పాల్గొన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన రెహెనె బేగంను అభినందించిన

## చైల్డ్‌కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేసలి అప్పారావు

విజయనగరం అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త



నూతనంగా పదవీ బాధ్యతలను చేపట్టిన ఆర్‌టిఐ కమిషనర్ సోదరీ రెహెనే బేగంను బుధవారం విజయవాడ ఆమె కార్యాలయంలో కలిసిన చైల్డ్ కమిషనర్ రాష్ట్ర అధ్యక్షుడు కేసలి అప్పారావు పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంలో పదవిలో లోటు పాట్లను అధ్యయనం చేసుకుని ముందుకు సాగాలని ఆమెను అభిమాన పూర్వకంగా కోరారు. అలాగే బాధ్యత అంటే కష్ట నష్టాల సమాహారమని వివేకవంతులైన మీలాంటి వారు ఇలాంటి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు చాలా సంతోషమని అన్నారు. పనిలో నిబద్ధత చూపి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించినప్పుడు తల్లిదండ్రులకు ఎంతో ఆనందం కలుగుతుందని చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి అభినాన్ని చాటుకున్నారు.

## ముగిసిన టెన్త్ పరీక్షలు

గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 ప్రభాతవార్త



ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదోతరగతి పబ్లిక పరీక్షలు బుధవారంతో ముగిశాయి. మండలంలోని టెన్త్ విద్యార్థుల సౌకర్యం కోసం రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, టిక్కాబాయ్ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, భద్రగిరిలో గల పి.టి.జి గురుకుల బాలికల పాఠశాల, ఏపీ ఆర్ ఎస్ బాలుర గురుకుల పాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందుబాటుగా విద్యాశాఖాధికారులు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు బుధవారంతో ముగియడంతో విద్యార్థులు తమ స్వగ్రామాలకు పయనమయ్యారు.

## గజపతినగరంలో ఘనంగా కార్పెంటర్స్ డే

గజపతినగరం, మార్చి 27 ప్రభాతవార్త



గజపతినగరంలో బుధవారం కారె ్పంటర్ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా కార్పెంటర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్ (వడ్రంగి) అసోసియేషన్ అనుబంధం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే పురిటిపెంట గ్రామ సచివాలయంలో మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం జిలా్ల కన్వీనర్ అందలూరి గణేష్, ఉపాధ్యక్షుడు ఆరికతోట జగదీష్, మండల కమిటి అధ్యక్షుడు కొమ్మూజు అప్పలాచారి, సింహాద్రి సన్యాసిరావు, పారాది సూరిబాబు,పారాది శ్రీను,వేమలి సన్యాసిరావు,పొందూరు సన్యాసిరావు,దివిలి గౌరీశంకర్ పాల్గొన్నారు.

emptyy file:Layout 1 1/1/02 7:19 AM Page 1



# గోపీచంద్ క్రేజీ ప్రాజెక్టు విశేషాలు

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గోపీచంద్ 32. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి తొలి ప్రొడక్షన్ వెంచర్... చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ , సాంకేతిక ప్రమాణాలతో భారీస్థాయిలో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు., టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈసినిమా కోసం చిత్రాలయం స్టూడియోస్‌తో కలిసి పనిచేస్తుంది.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రానికి



నిర్మాణ భాగస్వామిగా చేరారు.. ఈసినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది... ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంతో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. దీంతో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుంది.. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. విశ్వప్రసాద్ గారికి ధన్యవాదాలు అన్నారు.. సినిమా చలా అద్భుతంగా వస్తోంది... 27 నుంచికొత్త షెడ్యూల్ ప్రారంభమైందని తెలిపారు.. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైనర్‌తోపాటు ఈసినిమాకు ఒకయూనిక్ పాయింట్ ఉందన్నారు.. ఈసినిమాతో శ్రీను వైట్ల స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. గోపీచంద్ , శ్రీను వైట్ల కాంబోలో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోందని అన్నారు.. ఈసినిమాలో గోపీచంద్‌ను కొత్త అవతార్‌లో శ్రీను వైట్ల ప్రెజెంట్ చేస్తున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ఇన్‌స్పెక్టర్ రిషి' స్పెషల్ వెబ్‌సిరీస్ అవుతుంది...

నవీన్ చంద్ర లీడ్‌రోల్‌లో నటిస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి... సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ యాదవ్ ,మాలినీ జీవరత్నం..కుమార్ వేల్ నటిస్తున్నారు. హారర్ క్రైమ్ కథతో ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందిస్తున్నారు దర్శకుడు నందిని జెఎస్... మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్‌పై సుఖ్‌దేవ్ లాహిరి నిర్మించారు.. అమెజాన్ ఒరిజినల్‌గా ఇన్‌స్పెక్టర్ రిషి ఈనెల 29 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో స్ట్రీమింగ్ కానుంది.. బుధవారం హైదరాబాద్‌లో వెబ్‌సిరీస్ టీం మీడియాతోమాట్లాడింది. నటుడు శ్రీకృష్ణయాదవ్ మాట్లాడుతూ, ఈ వెబ్‌సిరీస్‌లోన తాను తస్య



అనే ఫారెస్ట్ రేంజర్ క్యారెక్టర్ చేశానని తెలిపారు. తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. నటుడు కన్నా రవి మాట్లాడుతూ, ఈసిరీస్‌లో తాను అయ్యనార్ అనే ఇన్‌స్పెక్టర్ రోల్‌లో నటించినట్టు తెలిపారు. డైరెక్టర్ నందిని జెఎస్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు భాషలకు అతీతంగా వైవిధ్యమైన కంటెంట్‌ను ఆదరిస్తారని తెలిపారు.. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి చిత్రాల తర్వాత తెలుగు సినిమా వరల్డ్ సినిమా అయ్యిందన్నారు.. మొత్తం అయిదు భాషల్లో రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. నవీన్ చంద్ర , సునైన తెలుగులో చాలా పాపులర్ అని, నవీన్‌చంద్ర టైటిల్ రోల్ చేస్తున్నారని తెలిపారు.. తెలుగులో మంచి రీచింగ్ ఉంటుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు... కార్యక్రమంలో హీరోయిన్ సునైన మాట్లాడుతూ,పాండమిక్ తరుణంలోన రాజ రాజ చోర సినిమా చేస్తున్నపుడు ఈ వెబ్‌సిరీస్ స్క్రిప్ట్ విన్నానని, ఈసిరీస్ తప్పకుండా చేయాలని ఫిక్స్ అయినట్టు తెలిపారు. హీరో నవీన్ చంద్రమాట్లాడుతూ, ఇంతపెద్ద ప్రాజెక్టును మా డైరెక్టర్ నందినిగారిపై నమ్మకంతో ఇచ్చిన ప్రొడక్షన్ హౌస్ మేక్ బిలీవ్‌కు థాంక్స్ అని తెలిపారు. మా సిరీస్ ట్రైలర్‌ను కాజల్ చూశారని, చాలా బాగుంది నేను షేర్ చేస్తా అని సోషల్‌మీడియా ద్వారా షేర్ చేశారని గుర్తుచేశారు.. ఈనెల 29న ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్ ప్రైమ్ వీడియోలో చూస్తారని కోరుకుంటున్నానని తెలిపారు.

# యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్ హ్యాపీడేస్.. రీరిలీజ్ విశేషాలు

జాతీయ అవార్డు విన్నింగ్ డైరెక్టర్... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 2007లో విడుదలైన హ్యాపీ డేస్. యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్‌గా ప్రేక్షకులను అందించింది.. ప్రేక్షకులు., విమర్శకుల ప్రశంసలతో పాటు అద్భుతమైన కలెక్షన్స్‌తో బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించింది.. యూత్‌ఫుల్ చిత్రాల్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన హ్యాపీడేస్... మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. గ్లోబల్ సినిమాస్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో చాలా గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు.. వరుణ్ సందేశ్, తమన్నా భాటియా, నిఖిల్ సిద్ధార్థ్ లాంటి న్యూ కమ్మర్స్‌తో దర్శకుడు శేఖర్ కమ్ముల వెండితెరపై మ్యాజిక్ చేశారు.. శేఖర్ కమ్ముల తన అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్‌పై చిత్రాన్ని చాలా రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు.. యూత్‌ఫుల్ కల్ట్ క్లాసిక్‌గా అలరించిన ఈ చిత్రం మరోసారి థియేటర్లలోన మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించనుంది.



న్యూ ఫొటో లుక్: రాశీఖన్నా

# 'కలియుగం పట్టణంలో' పెద్ద విజయం సాధించాలి: హీరో సుమన్

నాని మూవీ వర్క్స్న, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, అయూషి పటేల్ జంటగా నటించిన చిత్రం కలియుగం.. పట్టణంలో.. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి వహించారు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి..మహేశ్వర్‌రెడ్డి , కాటం రమేష్ నిర్మించారు. ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. హీరో సుమన్, నిర్మాత ఏఎం రత్నం వంటివారు హాజరయ్యారు.. నిర్మాత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ, నేను



విద్యావేత్తగా, ఇంజనీరింగ్ కాలేజీనలు స్థాపించానని తెలిపారు.. పిల్లల్లో ఉన్న ప్యాషన్‌కు ఓ ఫ్లాట్‌ఫామ్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే నాని మూవీ వర్క్స్‌ను స్థాపించానని తెలిపారు. నేను ఉన్న, పెరిగిన ఊరుని తెరపై చూపించాలనే కోరిక ఉండేదని తెలిపారు.. రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ నాకు చాలా నచ్చిందని అనాననరు. అయితే బడ్జెట్ మాత్రం ఎక్కువ అవుతుందని డైరెక్టర్ గారు చెప్పారన్నారు.. అయినా పర్లేదని ముందుకు వచ్చామని అనాననరు. సినిమాలు వద్దు అన్నవాళ్లు కూడా మా టీజర్, ట్రైలర్ చూసి ఆశ్చర్యపోయారని అన్నారు. ఈమూవీ తర్వాత రమాకాంత్‌రెడ్డికి, అలాంటి కొత్తవాళ్లకి చాలా మంది నిర్మాతలు అవకాశం ఇస్తారని తెలిపారు.. విశ్వకార్తికేయ ఎపుడూ సినిమా గురించి ఆలోచిస్తుంటాడని, ఆయుషి పటేల్‌కు ఇది మొదటి సినిమా అని అన్నారు. చూడానే ఈ పాత్రకు సెట్ అవుతుందని చెప్పానని, కలియుగం పట్టణంలో ..సినిమా టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్, నిర్మాత ఏఎం రత్నం, సుమన్, దర్శకుడు రవికాంత్‌రెడ్డి, విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్, సంగీత దరర్శకుడు అజయ్ అరసాధ, రైటర్, డైరెక్టర్ రాజా, ఆదిత్య మ్యూజిక్ మాధవ్, ప్రముఖ దర్శకుడు నీలకంఠ తదితరులు మాట్లాడారు.

# అందాల సొగసు



వరుణ్ తేజ్‌తో కలిసి లోఫర్ మూవీలో నటించిన అందాల భామ దిశా పటానీ... ఈ భామ తెలుగులో మొదటి సినిమాతో తనేంటే నిరూపించుకుంది.. బాలీవుడ్‌లోనూ ఈ భామ ప్రయత్నాలు చేసి విజయం అందుకుంది. అంతేకాదు ఇపుడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరొందింది.. వరుస సినిమాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా తెలుగులో కూడా ఈ భామ ప్రభాస్‌కు జోడీగా కల్కి సినిమాలో నటించింది... సౌత్‌లో చాలా కాలం తర్వాత నటిస్తున్న ఈ అందాల భామ మున్ముందు మరిన్ని దక్షిణాది భాషాచిత్రాల్లో నటించేందుకు ఓకే చెప్పినట్టు తెలిసింది. ఒకవైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్‌మీడియాలో అందాల ఆరబోత ఫొటోలు షేర్ చేస్తూనే ఉంటుందనే సంగతి తెలిసిందే.. తాజాగా మరోసారి తెల్లటి డ్రెస్‌లో అందాల పాలరాతి శిల్పం మాదిరిగా కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి..

# గేమ్ ఛేంజర్.. సాంగ్ రిలీజ్

'జరగండి.. జరగండి.. జాబిలమ్మ తాకట్టును కొచ్చేనంది.. జరగండి.. జరగండి.. పారడైసు పాపడేసు కొచ్చేయండి.. అంటూ మనసుకు నచ్చిన హీరోయిన్ కియారా అద్వానీని చూసి హీరో రామ్‌చరణ్ , పాట పాడితే.. వినటానికి మనసుకి ఉత్సాహకరంగా ఉంటుందన్నారు.. మరి దాన్ని వెండి తెరపై శంకర్ లాంటి స్టార్ డైరెరక్టర్ తెరకెక్కిస్తే చూడటానికి రెండు కళ్లు చాలవనేంత గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.. రామ్ చరణ్, కియారా ఆటా పాట తమన్ సంగీతం ఆకట్టుకోనున్నాయి.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్‌డైరెక్టర్ శంకర్ దర్శత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం గేమ్ ఛేంజర్.. శ్రీమతి అనిత సమర్పిస్తున్నారు.. శ్రీ వెంకటేశ్వర



క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియాఎస్ అసోసియేషన్‌లో ఈసినిమాను దిల్ రాజు, శిరీష్ లాంటి బడ్జెట్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా, గేమ్ ఛేంజర్ సినిమా నుంచి జరగండి.. అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. 150కి పైగా థియేటర్లల ప్రదర్శించటం విశేషమన్నారు.. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టిన రోజు సందరర్భంగా ఈసినిమాను విడుదల చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రామ్‌చరణ్ హీరోగా వస్తున్న ఈచిత్రంలో హీరో శ్రీకాంత్‌న, ఎస్‌జె సూర్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ విలువలను తెలియజేసేలా 'ఫ్యామిలీ స్టార్' గుర్తుచేస్తుంది:

**ఇండియన్ టాప్ సినిమాటోగ్రాఫర్స్‌లో ఒకరిగా గుర్తింపు పొందారు కేయూ మోహనన్.. డాన్, తలాష్,, అందధూన్ వంటి బాలీవుడ్ సూపర్‌హిట్స్‌తోపాటు తెలుగులో మహేష్ బాబు 'మహర్షి' సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు.. కేయూ మోహనన్ తెలుగులో వర్క్ చేసిన తాజా మూవీ హీరో విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈచిత్రానికి పరశురామ్ పెట్ల దర్శకత్వం వహించారు.. ఈసినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది.ఫ్యామిలీ స్టార్ ఏప్రిల్ 5న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సినిమా అనుభవాలను సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్ పంచుకున్నారు..**

సినిమాటోగ్రఫీ నుంచి నేను ఫిలిం స్కూల్‌లో నేర్చుకున్నాను.,. కెమెరా విషయంలో నాదంతా ఫార్మల్ అభ్యాసమే.. వరల్డ్ సినిమా చూడటం ద్వారా మరికొన్ని విషయాలు తెలుసుకున్నాను. ఎన్నో ఏళ్లుగా తెలుగు సినిమాలుచూస్తున్నాను.. అప్పట్లో కృష్ణగారి సినిమాలు ,పౌరాణిక చిత్రాలు చూసేవాడిని.. మనవన్నీ బేసిక్‌గా కమర్షియల్.. సినిమాటోగ్రఫీ విషయంలోనూ న్యాచురాలిటీకి కొంత ఎక్కువగానే విజువల్స్ ఉండాలని కోరుకుంటాం.. సినిమాటోగ్రఫీ ఒక స్కిల్ కాబట్టి అందులోని ఒక ఈస్తటిక్ సెన్స్ ఉంటుంది.. విజవల్ సెన్స్ ఉంటుంది.. ఆది ప్రాజెక్టు ను బట్టి సినిమాను బట్టి అప్లై చేస్తూ ఉం టాం... సినిమాలకు కొత్త ఎక్విప్‌మెంట్ వాడటం అనేది అవసరం ఉంటేనే చేస్తాను..ఈ కొత్త లెన్స్ వాడాను.. ఈ కొత్త కెమెరా తెచ్చాం అని చెప్పుకు నేందుకు ఎపుడూ ప్రయత్నించను. ఫ్యామిలీ స్టార్ అనే సినిమా ఒక బ్యూటిఫుల్ మూవీ.. ఒక మిడిల్ క్లాస్ మ్యాన్ కథ... అతను ఫ్యామిలీ కోసం ఏం చేశాడు? అనేది గుడ్ మెసేజ్‌తో ఉంటుంది.. కాలనీ సెట్‌లో షూటింగ్ చేశాం.. కథ, క్యారెక్టర్లు ఎంత నాచురల్‌గా ఉన్నాయో దాన్నే రిఫ్లెక్ట్ చేసేలా విజువల్స్ తెరకెక్కించాను.. డ్రోన్ షాట్స్ ఉండవు..అవసరం లేని విజువల్ షాట్స్ ఏవీ ఇందులో తీయలేదు.. లైటింగ్ కూడాసహజంగానే ఉంటుంది. కానీ సినిమా చూస్తున్న పుడు విజువల్స్ ఎంత అందంగా ఉండాలో అంతే బ్యూటిఫుల్‌గా కన్పిస్తాయి... ఒక మిడిల్ క్లాస్ ఇల్లు తెరపై చూస్తుంటే... ఇది మన ఇంటిలా ఉంది.. అన్పిస్తుంది.. దర్శకుడు ఈసినిమా నేపథ్యాన్ని సింపుల్ సెటప్‌లో క్రియేట్ చేశారు.. విజయ్, మృణాల్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు.. సినిమా అనేది ఒక టీం వర్క్..



కాబట్టి ఆర్టిస్టులు, ఇతర క్రూ అంతా ఒకరినొకారు సపోర్ట్ చేసుకుంటాం.. మనం నిర్లక్ష్యం చేస్తున్న ఫ్యామిలీ వాల్యూస్ గురించి చెప్పే సినిమా ఇది.. ఫ్యామిలీస్టార్ ఇండియా మొత్తం న్యూక్లియర్ ఫ్యామలీస్‌గా మారిపోతాయి. కుటుంబ సభ్యులంతా కలిసి ఉండటం అనేది జరగటం లేదు.. ఇలాంటి టైమ్‌లో మన ఓల్డ్ ఫ్యామిలీ వాల్యూస్ గురించి డిస్కస్ చేసే సినిమా ఇది.. ఇండియన్ ఫ్యామిలీ స్టోరీ అనుకోవచ్చు. దాంతోపాటు మంచి ప్రేమ కథ కూడాఉంటుంది.దర్శకుడు పరశురామ్ స్పష్టమైన ఆలోచనలతో ఈసినిమాను రూపొందించారు.. కొత్తగా ప్రయత్నించారు.. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా చూపించారు.. నా వర్కింగ్ స్టైల్‌తో పరశురామ్ హ్యాపీగా ఫీలయ్యారు.. ఈసినిమా పెద్ద సక్సెస్ అవుతుంది. ఎస్వీసీ సంస్థలోన గతంలో పనిచేశాను.. దిల్‌రాజుగారి ప్రొడక్షన్ మంచి ప్రొడక్షన్ హౌస్‌అని తెలుసు.. ఈ సంస్థలో పనిచేయటం హ్యాపీగా ఉంది.. విజయ్ దేవరకొండ నాచరల్ యాక్టర్... ఆయన నటనలో పెద్ద డ్రామా ఉండదు. నాకు విజయ్ నటన అంటే అంత ఇష్టం... నా కూతురు మాళవిక మోహనన్ తనకు తాను గుర్తింపు తెచ్చుకుంది.. ఆమెపేరు నేను ఏ సినిమాకూ రికమెండ్ చేయలేదు.. అలా చేయటం కరెక్ట్ కాదని భావిస్తా... నటిగా ఆమె తన టాలెంట్ ప్రూవ్ చేసుకోవాలి.. విక్రమ్‌తో పా రంజిత్ రూపొందింఇచన తంగలాన్ మూవీ మాళవికకు మంచి పేరు తీసుకొస్తుంది.. ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాకు నేను పనిచేశాను.. అయితే ఆసినిమా షూటింగ్ ఎక్కువకాలం సాగటం వల్ల ఆ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చాను.

# మామ అల్లుళ్లు వద్దు... సువ్వారి నాయకత్వం ముద్దు

ఆముదాలవలస, మార్చి 27 ప్రభాతవార్త



మామ అల్లుళ్ల అవినీతి అక్రమాలను తొందరలోనే బహిర్గతం చేస్తానని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. బుధవారం పొందూరు మండలంలోని బురిడి, కంచరాం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న ఇరువు నాయకులకు రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. గత కొన్నేళ్లుగా వారిరువురు పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి పారిశ్రామిక ప్రగతి కుంటుపడిందని దీనిని ప్రజలందరు గమనించాలని కోరారు. ఎన్నికల వరకు ప్రత్యర్థులుగా కనిపించి ఆ తర్వాత శ్యాండ్, ల్యాండ్ మైన్ వంటి వాటిలో ఎవరి వాటాలు వారు పంచుకుని లావాదేవీలు సరి చూసుకోవడం వారి నిజ జీవితంలో ఒక భాగమని విమర్శించారు. అలాగే గడచిన కొన్నేళ్లుగా రాజకీయ రంగంలో ఉన్న సంగతి తానేంటో మండల ప్రజలకు తెలుసునని అన్నారు. ఈ ఎన్నికల్లో మండల ప్రజలు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని ప్రజలను కోరారు. మాజీ సర్పంచ్ వందాన తవిటినాయుడు, పిన్నింటి అప్పలనాయుడు, వందాన సాయిరాం, వాళ్ల రమణ, వాళ్ల అప్పలనాయుడు, రాజారావు, శివ బాబూరావు, రమణ, గణేష్ మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధం

## ఏపీఎం పైడి కూర్మారావు

ఆముదాలవలస, మార్చి 27 ప్రభాతవార్త



మన భారత రాజ్యాంగం ప్రకారం, స్వచ్ఛమైన ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటే వజ్రాయుధమని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. అందుకు వయోజనులంతా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. బుధవారం స్థానిక కొర్లకోట, హనుమంతుపురం గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు శతశాతం తమ కుటుంబ సభ్యులతో పాటు, స్వయంశక్తి సంఘాలు, గ్రామ సంఘాలలో అర్హత గల వారందరినీ ఓటర్లుగా చేర్పించుకుని పోలింగ్ నాడు క్రమశిక్షణగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామ సంఘాలలో కూడా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుల వారి సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్, సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ రంగ కార్యాలయాలు, కళాశాలలు, బ్యాంకులు, పోస్టాఫీసులు, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ తదితర ప్రజలు ఎక్కువగా సంచరిస్తున్న ప్రాంతాలలో పోస్టర్లును అంటించి స్వయంశక్తి సంఘ మహిళలతో ర్యాలీలు నిర్వహించి ఓటర్లుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, వీఓఏలు వనజాక్షి, రాజులమ్మతో పాటు కొర్లకోట మరియు కట్యాచార్యులపేట గ్రామ సంఘం లీడర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల దాతృత్వం

కంచిలి, మార్చి 27 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో నిర్మితమవుతున్న దివ్యాంగుల చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణానికి 1993-94 విద్యాసంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం 12,500 రూపాయలను సహాయంగా అందజేశారు. వికలాంగుల చిన్నారుల సేవకై నిర్మిస్తున్న సేవా కేంద్రం నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకున్న పూర్వవిద్యార్థుల దాతృత్వానికి సీతయ్య ఫౌండేషన్ తరుపున నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావు సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి సాయమందించిన హరిజన కుటుంబాలు

కొత్తూరు, మార్చి 28 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన నిమ్మక రామారావు అనే నిరుపేద యువకుడు ప్రైవేటు వాహనాలకు డ్రైవర్‌గా వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అకస్మాత్తుగా బ్రెయిన్ డెడ్ సమస్య రాగా కొత్తూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం కోసం తీసుకెళ్లగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబం జీవనోపాధి గడవడమే కష్టం అటువంటి సమయంలో బ్రెయిన్‌డెడ్ సమస్య రావడంతో గ్రామంలోని హరిజన వీధిలోని అన్ని కుటుంబాలు మానవత్వంతో స్పందించి చందాల రూపంలో ఆ నిరుపేద కుటుంబానికి రూ.28వేలు పోగు చేసి జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతున్న నిమ్మక రామారావు భార్య నిమ్మక భాగ్యలక్ష్మికి బుధవారం నగదు అందించడంతో గ్రామంలోని పలువురు నిరుపేద కుటుంబానికి చేసిన సాయం పట్ల సర్వత్రా ప్రశంసించారు. ఆపదలో ఉన్న తన భర్తకు మెరుగైన చికిత్సకోసం సహకరించినందుకు ఆమె సంతోషంతో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నగదును అందించిన వారిలో పారాపురం మాజీ సర్పంచ్ గర్భాన రామారావు, సాయి, కింజరాపు సింహాచలం, యండవ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుల సంఘం నుంచి జన్నెల ప్రసాద్ బహిష్కరణ

కంచిలి, మార్చి 27 ప్రభాతవార్త



రైతు కులం సంఘం కమిటీ నుంచి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న జన్నెల ప్రసాద్‌ను బహిష్కరిస్తున్నట్లు రైతు కూలీ సంఘం అలాగే వంశధార జలసాధన సమితి కార్యదర్శి దాలిబందు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పిలి కృష్ణారావు, మండల కమిటీ సభ్యులు ఆర్.జగన్నాధంలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఇప్పిలి కృష్ణారావు స్వగృహం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు కూలీ సంఘంలో జన్నెల ప్రసాద్‌తో కలిపి పార్టీలకతీతంగా 80శాతం జీడి మామిడి కొబ్బరి రైతుల కోసం పోరాడుతామని కమిటీ ఏర్పాటు చేస్తే ఆయన స్వలాభాల కోసం సొంత ప్రయోజనాల కోసం వేరే పార్టీతో కుమ్మక్కవ్వడం వలన ఆయనను రైతు కుల సంఘం నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. రైతు కులం సంఘం ఏర్పాటు సమయంలో ఎవరు పార్టీలకు దాసోహం కాకూడదని ఇదంతా రైతుల కోసమని సంఘం ఏర్పాటు చేస్తే ఆయన సొంత రాజకీయం కోసం ఒకపార్టీతో కుమ్మక్కు కావడం వల్ల రైతులంతా ముక్తకంఠంగా ఆయన్ని తొలగించమనడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో వంశధార జలసాధన సమితి ఏర్పాటు చేసి ఈ ఇచ్ఛాపురం నియోజకవర్గం నీటి కోసం ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పథకాలు నేరుగా ఇళ్లకే అందాలంటే మళ్లీ జగనే రావాలి

## సంతబొమ్మాళి ప్రచారంలో దువ్వాడ

సంతబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల ఇళ్లకే అందాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని, అందుకు మీరందరూ సిద్ధం కావాలని టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం సంతబొమ్మాళిలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సంతబొమ్మాళి గ్రామంలో ఉన్న ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక కార్యక్రమాలు, అఖిలాంధ్ర తెలుగు



ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. సంక్షేమ రాజ్యం ఇదే విధంగా కొనసాగాలంటే అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిదల్లాలి అంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు దూబ లక్ష్మి వేణుగోపాల్‌రాజ్, శిమ్మ రమణమ్మ సోమేశ్వరరావు, ఎంపీపీ మేరుగు లక్ష్మి అప్పారావు, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, మండల పిఏసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షులు కోత సతీష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, జెసిఎస్ కన్వీనర్లు, వార్డు సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలనను అంతం చేయాలి

## టీడీపీ బీసీ సాధికారిక రాష్ట్రష అధ్యక్షుడు ఎం.తిరుమలేష్

బూర్జ, మార్చి 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షస పాలనను అంతం చేసి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పాలన వచ్చేంత వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక నగరాల కార్పోరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మరుపిల్ల తిరుమలేష్ అన్నారు. బుధవారం బూర్జలో ఆయన శ్రీకాకుళం జిల్లా నగరాల కులస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా టీడీపీ బీసీ సాధికారిక నగరాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా ఎంపికైన వారిని సభకు పరిచయం చేశారు. అనంతరం తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నగరాల కులస్తులందరూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల విజయానికి నిరంతరం సైనికుల్లా పని చేయాలన్నారు. దారిద్ర రేఖకు దిగువనున్న నగరాల కులస్తులందరూ భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా ఇంటింటికి వెళ్లి వైకాపా చేస్తున్న ఆరాచక పాలనను వివరించి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత శ్రీకాకుళం జిల్లా టీడీపీ నగరాల కార్పోరేషన్ అధ్యక్షుడు నల్లాన వెంకునాయుడు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల డైరెక్టర్లు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రోత్సహిస్తే నాటక రంగం అభివృద్ధి

## ఆడిటోరియం నిర్మాణానికి కృషి-రాష్ట్రష సాంస్కృతిక మండలి డైరెక్టర్ జేజేఎం

ఆముదాలవలస, మార్చి 27 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రోత్సహిస్తే నాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర సాంస్కృతిక మండలి డైరెక్టర్ జలుమూరు జగన్మోహనరావు అన్నారు. బుధవారం ప్రపంచ రంగస్థలం కళాకారుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆముదాలవలసలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆడిటోరియ ం నిర్మాణానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఆడిటోరియం నిర్మాణం ద్వారా కళాకారులకు న్యాయం చేకూరుతుందని అన్నారు. రాష్ట్రంలో 64 నాటక పరిషత్తులు ద్వారా రోజు రోజుకు వినూత్న రీతిలో నాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఏటా 300కు పైగా కొత్త నాటకాలు వస్తున్నాయన్నారు. ఇటీవల 15 రోజుల్లో 18 చోట్ల నాటక పోటీలు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే నాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఇటీవల జానపద కళారూపం తప్పేటకులను విద్యార్థులకు పాఠ్యాంశంలో చేర్చడం అభినందనీయమని జిల్లా కళాకారులు అన్నారు.



# క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య

సంతబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త



మండలం మలగాం పంచాయతీ మలగాం గ్రామంలో నివశిస్తున్న బుచ్చ గాయత్రి (22) అనే వివాహిత మంగళవారం ఆత్మహత్యకు పాల్పడింది. భర్త (రామన్న) రామారావు, ఒక పాప ఉన్నారు. భార్యాభర్తలు మధ్య స్వల్ప తగాదాకు క్షణికావేశంలో ఉరి వేసుకుని చనిపోయింది. ఈ విషయంపై సంతబొమ్మాళి పోలీసులకు సమాచారం అందడంతో బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సిద్దార్ధ కుమార్ తెలిపారు.

# కౌసల్యాపురం వద్ద మద్యం పట్టివేత

కొత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలోని కౌసల్యపురం వద్ద ఒడిశా రాష్ట్రం కాశీనగర్‌కు చెందిన ఎం.శ్రీకాంత్ అనే వ్యక్తి బుధవారం అక్రమంగా పది మద్యం బాటిళ్లు రవాణా చేస్తుండగా తనిఖీలు జరిపి పట్టుకున్నట్లు కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు నిషేదిత మద్యం బాటిళ్ల స్వాధీనపర్చుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన కర్లెమ్మ చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టి వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికల వేళ మండలంలో సిబ్బందితో రాత్రి సమయాల్లో ముమ్మరంగా గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో తనిఖీలు చేపడుతూ శాంతిభద్రతలు కాపాడడంతో పాటు అక్రమ రవాణాదారులను హడలెత్తిస్తున్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాసులు

కోటబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త



స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది లఖినేని శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024-25 సంవత్సరంకు గాను బుధవారం ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షునిగా బమ్మిడి నారాయణరావు, కార్యదర్శిగా ఉప్పాడ తిరుమలరావు, జాయింట్ కార్యదర్శిగా వెంకటరావు, ట్రెజరర్‌గా బమ్మిడి ధర్మారావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది వెలమల అప్పలనాయుడు వ్యవహరించారు.

# రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే

కోటబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించనున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. బుధవారం సాయంకాలం మండలం శ్రీజగన్నాధపురం పంచాయతీ పొడుగుపాడు కాలనీ, కుజ్జుపేట, కుంబాలపేట గ్రామాల్లో సూపర్‌సిక్స్‌లోని పథకాలు గురించి ఇంటింటా వివరించారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛను, చంద్రన్న బీమా 10లక్షలు, చంద్రన్న పెళ్లి కానుక ఒక లక్ష, యువతకు 20లక్షల మందికి ఉపాధి అవకాశం, నిరుద్యోగులకు 3వేల రూపాయలు నిరుద్యోగభృతి, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15వేల రూపాయలు, స్త్రీలకు నెలకు 1500 రూపాయలు, రైతుకు ప్రతిఏటా 20వేల రూపాయల ఆర్థిక సహాయం, ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు గురించి వివరించారు. అలాగే టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థిగా రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, గొండు లక్ష్మణరావు, సాసుమంతు ఆనందరావు, హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యనారాయణ, చల్ల సింహాచలం (సివిల్ కాంట్రాక్టర్), పట్ట సింహాచలం, పల్లి రాంబాబు, పాగోటి ముత్తురాజు, బొడ్డు రమణయ్య తదితరులు ఉన్నారు.

# తెదేపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

సంతబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్‌పార్టీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెరడ్డి అప్పన్న అన్నారు. బుధవారం ఆకాశలకవరం పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హయాంలో మారుమూల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి విష్ణుమూర్తి, సూరాడ ధనరాజు, పంగ అసిరినాయుడు, శవ్వాన ప్రసాదరావు, చల్ల జగ్గారావు, గూట్ల మల్లేశ్వరరావు, భీమారావు, కొర్రయ్య, అప్పన్న, బాలరాజుతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# గుడ్ మార్నింగ్..! అమ్మను గెలిపించండి!!

## వైఎస్సార్ సీపీ యువ నాయకులు రెడ్డి శ్రావణ్‌కుమార్

హిరమండలం, మార్చి 27 ప్రభాతవార్త



గుడ్ మార్నింగ్ హిరమండలం అనే కార్యక్రమం బుధవారం ఉదయం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు రెడ్డి శ్రావణ్‌బాబు గుడ్‌మార్నింగ్ హిరమండలం అంటూ శుభలయ బ్యారేజ్ సెంటర్ నుంచి పాత హిరమండలం నాయుడు మెకానిక్ షెడ్ వరకు రోడ్డుపై వాకింగ్ చేసుకుంటూ ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ గుడ్‌మార్నింగ్ అంటూ పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్‌లు వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సందర్భంగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హిరమండలం వైసీపీ ఎంపీటీసీ తట్ల శంకరరావును కలిసి అమ్మను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన బాధ్యత మీపై కూడా ఉందని శ్రావణ్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ అందవరం వెంకట్ సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపల్లి చిన్నారావు, అంబావల్లి ఎంపీటీసీ ప్రతినిధి లుకలాపు వరప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల రామారావు, రెడ్డి జగదీశ్వరరావు, మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షుడు జోగి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కరకవలసలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

జలుమూరు, మార్చి 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి పార్టీల అభ్యర్థి బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని కరకవలస పంచాయతీలో బుధవారం ఆయన పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి అభిమానించి మంచి మెజార్టీ తెచ్చి పెడతారని విన్నవించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థిగా బగ్గు రమణమూర్తికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రం నుంచి సైకో పాలనను తరిమి కొట్టాలని ప్రజలకు చెబుతూ వివరించారు. కరకవలస సర్పంచ్ ప్రతినిధి గురుబిల్లి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్‌నాయుడు, బగ్గు గోవిందరావు, సర్పంచ్‌లు మంచిరెడ్డి రామచంద్రరావు, దుంగ స్వామిబాబు, తమన్నాగారి సతీష్, నాయకులు తర్ర బలరాం, కింజరాపు సత్యం, దాలయ్య, బాలకుమార్, ఉత్తర, గురువిల్లి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

లక్కవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలోని పి.కె.ఆర్.పురం గ్రామం మాజీ సర్పంచ్ ముమ్ములూరి రామచంద్రుడు, మంగయ్యమ్మ సారధ్యంలో ఎల్.కోటలో ఎస్.కోట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కోళ్ళ లలితకుమారి నివాసం వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ సమక్షంలో వేపాడ మండలం, పెద్ద కృష్ణరాజపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సిపి మాజీ సర్పంచ్‌లు ముమ్మలూరి రామచంద్రుడు, ముమ్మూలూరి మంగయ్యమ్మ వారి అనుచరవర్గం నుంచి వంద కుటుంబాలు టీడీలో చేరాయి. వీరికి రాంప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల పార్టీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, మాజీ ఎంపిపి, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, వీరనారాయణం మాజీ ఎంపిటిసి బోజంకి గోవింద, నీలకంఠరాజపురం మాజీ ఎంపిటిసి వేచలపు జగ్గుబాబు, అరిగిపాలెం మాజీ సర్పంచ్ ద్డ్లు వెంకటరమణ, వావిలపాడు మాజీ సర్పంచ్ గుంటపల్లి దేముడునాయుడు, నల్లబిల్లి మాజీ సర్పంచ్ బోజంకి మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సుంకి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర ప్రొగ్రాం

గరుగుబిల్లి, మార్చి 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని సుంకి గ్రామంలో రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రొగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఎండల తీవ్రంగా పెరిగినందువల్ల ప్రజలు వడబెద్దకు గురికాకుండా ఉండేలా వైద్యాధికారులు సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రండేడ్డి సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పక్కా ఏర్పాట్లు ఉండాలి

గరుగుబిల్లి, మార్చి 27 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కల్పించాల్సిన వసతులు పక్కాగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గరుగుబిల్లి మండలం ఉల్లిభద్రలోని ఉద్యాన కళాశాలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ పివోలతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా ఉద్యాన కళాశాల మొదటి, రెండు అంతస్తు భవనాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ, అసెంబ్లీ నియోజకవర్గ ఎనినకలతో పాటు అరుకు పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు చేపట్టనున్నందున అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రశాంత జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి విష్ణు చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి ఎంఎల్ఎస్ గోదాం తనిఖీ చేసిన డిఎస్ఒ

గుమ్మలక్ష్మీపురం, మార్చి 27 ప్రభాతవార్త



గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార సంస్థకు చెందిన ఎంఎల్ఎస్ గోదామును మన్యం జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి వరప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయన గోదుమ పండి, బెల్లం, మూడు కిలోల బియ్యం ప్యాకెట్లుకు లోగోలతో స్టిక్కర్లు ఉన్నది లేనిది పరిశీలించారు. అలాగే డిఎస్ఒ గోదాంలో గల బియ్యం నాణ్యతలను పరిశీలించారు. అంతా సరిపోవడంతో డిఎస్ఒ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో డిఎస్ఒ వెంట గోదాం సూపరింటెండెంట్ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

MARUTI SUZUKI ARENA

ARENA MARCH BONANZA

ACT FAST!
BEST DEALS WON'T LAST.
SAVE UP TO ₹64,000*




BIG SAVINGS

ALTO K10 ₹59 000*

S-PRESSO ₹59 000*

WAGONR ₹64 000*

CELERIO ₹59 000*

PRE APPROVED LOANS available at Minimal Documentation

LOW DOWN PAYMENT starting at ₹11,000*

ALTO K10 S-PRESSO WAGONR CELERIO

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect.

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms & Conditions apply. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st March 2024 or till stocks last. Offer valid for limited models and in select states only. Offers may vary subject to the model and variant purchased. Creative visualization. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Above mentioned Finance offering is an indicative offering. Offer may vary based on customer profile, geography etc. All Loans approval will be subject to complete documentation and at the sole discretion of the Financier.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.